


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ : fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-1-2024 శనివారం సంపుటి : 29 సంచిక : 344, పేజీలు : 10+4 వెల : 6.50






జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



శుక్రవారం ఒడిశాలోని చాందీపూర్‌నుంచి ఆకాశ్ క్షిపణిని పరీక్షిస్తున్న దృశ్యం

## ఆరోగ్యశ్రీ పై విస్తృత ప్రచారం జరగాలి : సీఎం జగన్

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** ఆరోగ్య శ్రీ పై విస్తృత ప్రచారం జరగాలి ఏపీ సీఎం జగన్ అన్నారు. వైద్య, ఆరోగ్యశాఖపై క్యాంప్ కార్యాలయంలో సీఎం శ్రీ వైఎస్ జగన్ సమీక్ష జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ 2పై సమావేశంలో చర్చ ఆరోగ్యశ్రీని ఎలా వినియోగించుకోవాలనే దానిపై ముమ్మరంగా ప్రచారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు వైద్యచికిత్సలపై ప్రత్యేక దృష్టి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సకాలంలో మందులు ప్రతి ఇంటినీ జల్లెడపట్టి అవసరమైన వారికి క్యాంప్‌ల ద్వారా వైద్యసేవలు అందించాలి. ప్రివెంటిప్ కేర్ అనేది చాలా ముఖ్యం, గ్రామంలో ప్రతి ఇల్లూ మ్యాపింగ్ జరగాలి,ప్రతి ఆరు నెలలకోసారి డేటా అప్డేట్ చేయాలి ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై అధికారులను ఆరా తీసిని సీఎం ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా రూ.25 లక్షల వరకూ వైద్యసేవలు, ఈ సేవలు ఎలా పొందాలన్న విషయంలో ఎవ్వరికీ సందేహాలు ఉండకూడదు. వైద్య, ఆరోగ్య శాఖ సమీక్షలో మరోసారి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ వినియోగంపై ముమ్మరంగా ప్రచారం చేయాలన్నారు. ఆరోగ్య శ్రీ కార్డుల పంపిణీ ప్రగతిని అధికారులను అడిగా తెలుసుకున్న సీఎం. మెగా ఆరోగ్య శ్రీ అవేర్‌నెస్ క్యాంపెయిన్ స్టేటస్ వివరించిన అధికారులు నిర్ణీత టార్గెట్‌లోగా ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పూర్తి చేయాలి ఆరోగ్యశ్రీ యాప్ డౌన్‌లోడ్ స్టేటస్ వివరించిన అధికారులు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా రూ.25లక్షల వరకూ వైద్యసేవలు ఈ సేవలు ఎలా పొందాలన్న విషయంలో ఎవ్వరికీ సందేహాలు ఉండకూడదు. ఈ సమాచారం తెలియని వారు ఉండకూడదు నెట్ వర్క్ ఆస్పత్రులకు ఎలా వెళ్లాలన్న విషయం ప్రతి ఒక్కరికీ తెలియాలి అవేర్‌నెస్ అనేది పెంచాలి, ఆరోగ్యశ్రీ సేవలు ఎలా పోందాలి అనేది బాగా అవేర్‌నెస్ పెరగాలి. జగనన్న ఆరోగ్య సురక్ష అమలు, పురోగతిని సీఎంకు వివరించిన అధికారులు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు చేయూతనిచ్చే కార్యక్రమం ఎలా జరుగుతుందన్న దానిపై నిరంతరం సమీక్ష చేయాలన్నారు. ఏ గ్రామంలో ఎంతమందికి బీపీ, షుగర్ ఉన్నాయి, ఎంతమంది అనారోగ్యంతో బాధపడుతున్నారు, వారికి అందే వైద్య సేవలు తదితర డేటా మ్యాపింగ్ అనేది జరగాలి. ప్రతి 6 నెలలకోసారి మీ రికార్డులు అప్డేట్ చేయాలి. శాచురేషన్ కాన్సెప్ట్ ఉండాలి, గ్రామంలో 100 శాతం జరగాలి, ఎక్కడైనా ఆరోగ్య శ్రీ కార్డు మిస్ అయినా వారికి కూడా వైద్యం అందాలి. ప్రైమరీ ఇన్వెస్టిగేషన్‌లో ఐడెంటిపై చేసిన వారికి రీకన్ఫర్మేషన్ టెస్టులు చేయండి. సెకండ్ క్యాంప్ తర్వాత ప్రతి కేసుకు సంబంధించి టెస్టులు పూర్తి కావాలి, టెస్టులు అవసరముంటే మళ్ళీ తప్పకుండా చేయాలి క్యాంప్‌లపై సీరియస్‌గా దృషిపెట్టాలి. ప్రతి సచివాలయాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని డ్రైవ్ చేయాలి స్టెమీ కార్యక్రమం విలేజ్ క్లీనిక్ దగ్గర నుంచి మొదలవ్వాలన్నారు. జిల్లాల వారీగా జగనన్న ఆరోగ్య సురక్ష 2 స్టేటస్ వివరించిన అధికారులు, మొత్తం 1338 క్యాంప్‌లు నిర్వహించగా, క్యాంప్‌లలో స్పాట్ టెస్టింగ్ 98,210 మందికి నిర్వహించినట్లు 4,27,910 మంది ఓపీ ద్వారా వైద్యసేవలు పొందారన్న అధికారులు జేఏఎస్ 1 కంటివెలుగు కళ్ళద్దాల పంపిణీ స్టేటస్ రిపోర్ట్ వివరించిన అధికారులు. మొత్తం 5,76,493 మందికి కళ్ళద్దాలు అవసరం కాగా, 67 శాతం పంపిణీ జరిగిందని, మిగిలిన కళ్ళద్దాల పంపిణీ కూడా త్వరితగతిని పూర్తిచేయనున్నామన్న అధికారులు, వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల్లో 12 ఎస్ఎన్‌సీయూలు,5 ఎన్ఐసీయూల ప్రారంభానికి సిద్దంగా ఉన్నాయిన అధికారుల వెల్లడి, అతి త్వరలో ప్రారంభించనున్న సీఎం. విశాఖలో మెంటల్ కేర్ ఆసుపత్రి, విజయవాడ, తిరుపతిలో సిటీ డయాగ్నోస్టిక్ సెంటర్స్, రీజనల్ డ్రగ్ స్టోర్స్, తిరుపతి ఎస్వి మెడికల్ కాలేజ్‌లో పీజీ మెన్స్ హాస్టల్, అనంతరపురం జీజీహెచ్‌లో బర్న్స్ వార్డ్, కర్నూలులో స్టేట్ క్యాన్సర్ ఇన్నిట్యూట్, జీఎంసీ ఉన్నాయన్న అధికారులు. కాలుష్య రహిత వ్యవస్థగా రైల్వేను మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# ఇక రోడ్లకు మహర్దశ

≫ గా చర్యలు చేపట్టింది. రోడ్లు భవనాల శాఖ, సమాచార,పౌరసంబంధాల శాఖల ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ రహదారుల నిర్మాణ ప్రగతిపై అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు.అందులో భాగంగా అధికారులకు పలు సూచనలు అందిస్తున్నారు. గతంలో ఎన్నడులేని విధంగా రూ.2205 కోట్లు రోడ్ల నిర్మాణం,మరమ్మత్తులకు ఇచ్చిన సందర్భంలేదన్నారు.గత ప్రభుత్వం ఉద్దేశ పూర్వకంగా రహదారుల నిర్మాణాన్ని,మరమ్మత్తులను విస్మరించిందన్నారు.రాష్ట్ర అభ్యుదయానికి అడుగడుగున అడ్డంకులు సృష్టిస్తున్న విపక్షం అసమర్దతే రాష్ట్రానికి శాపంగా మారిందన్నారు. వాటినన్నింటి అధిగమించి రహదారుల నిర్మాణాన్ని నిర్దిష్ట కాల వ్యవధిలో పూర్తి చేస్తామని స్పష్టం చేసారు.రోడ్లు,భవనాల శాఖ,రోడ్డు భద్రత,108 సర్వీసులపై ప్రత్యేకంగా ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. తమ ప్రభుత్వం గ్రామీణ రహదారులకు,ఆర్అండ్‌బి దారులకు మహర్దశను తీసుకుని రానున్నదన్నారు.నూతన రోడ్లు నిర్మాణం,పాడైన వాటికి మరమ్మత్తులు, నిర్వహాణాంశాల్లో అత్యంత బాధ్యతగా ప్రభుత్వం వ్యవహరించాలన్నారు. రాష్ట్ర చరిత్రలో రోడ్లు నిర్మాణ,నిర్వాహణ,మరమ్మత్తులకు రూ.2205కోట్లు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు.గత ప్రభుత్వ హయాంలో 33 ఆర్వోబీలు చాలా కాలం పాటు పెండింగ్‌లో ఉంచిందన్నారు.వాటిని తమ ప్రభుత్వ హయంలో పూర్తి కాలేదనే అపవాదు వేయాలని ప్రయత్నించి భంగపడిందన్నారు.వీటిని పూర్తి చేయడానికి తమ ప్రభుత్వం రూ.571.3కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు.విశాఖ పట్టణంపోర్టు నుంచి భీమిలి-భోగాపురం తిరిగి ఎన్‌హెచ్-16 అనుసంధానం అయ్యే బీచ్ కారిడార్ నిర్మాణం కోసం తీసుకుంటున్న చర్యలను సీఎం జగన్‌కు సమావేశంలో అధికారులు వివరించారు. రోడ్డు నిర్మాణ రీతులు(డిజైన్)పై ప్రత్యేక శ్రద్దను పెట్టాలన్నారు. విశాఖ నగరం నుంచి బోగాపురం ఎయిర్‌పోర్టుకు వీలైనంత త్వరగా చేరుకోవాలన్నారు. అదేవిధంగా ఎయిర్‌పోర్టు నుంచి కూడా నగరానికి వీలైనంత త్వరగా రావాలన్నారు. దీంతో పాటుగా రహదారిని అనుకుని పర్యాటక ప్రాజెక్టులు అందుబాటులోకి వస్తాయన్నారు.దీని వలన రోడ్డుకు అత్యంత ప్రాధాన్యత పెరుగుతుందన్నారు.ఇప్పుడున్న విమానాశ్రయంలో పౌర విమానాల రాకపోకలపై నిరంతరం ఆంక్షలు ఉంటున్నాయన్నారు.రాత్రి పూట ల్యాండింగ్ కూడా నేవి ఆంక్షలు కారణంగా కష్టం అవుతోందన్నారు.ఇటువంటి నేపథ్యంలో బీచ్ కారిడార్‌కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.108 సర్వీసులు మరింత సమర్దవంతంగా పని చేయాలన్నారు.

# కాంగ్రెస్‌లో అద్భుతాలు

≫ టచ్‌లో ఉన్నారన్నారు. ఈ నెల 17న స్క్రినింగ్ కమిటీ చైర్మన్ మధు సూదన్ మిస్త్రీ రాష్ట్రానికి వస్తున్నారన్నారు. ఎన్నికల ప్రక్రియను,అభ్యర్దుల కసరత్తు ప్రారంభి స్తారన్నారు.సీఎం జగన్ ప్రభుత్వ విధానాలను తమ పార్టీ తీ వ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎమ్మెల్యేలు, ఎంపీల రాజకీయ బదిలీలు కేవలం ఏపీలోనే ఉన్నాయన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తమ పార్టీ నాయకుడున్నారు.ఈ ఎన్నికల్లోను ఆయన అమలులోకి తీసుకుని వచ్చిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్తామన్నారు.పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ, కార్యనిర్వాహక అధ్యక్షులు మస్తాన్ వలీ, జంగా గౌతమ్, ఉపాధ్యక్షులు కొలనుకొండ శివాజీ, ఎస్సీ సెల్ చైర్మన్ సాకే శంకర్, ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షుడు నాగమధుయాదవ్, విజ యవాడ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహరావు పలువురు కాంగ్రెస్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం 5జి టెక్నాలజీ కోర్సు

**విజయవాడ(గన్నవరం), జనవరి 10, ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్దుల కోసం 5జి టెక్నాలజీ పై మార్గదర్శక కోర్సును ఏపిఎస్ఎస్‌డిసి ప్రారంభించింది. ఈమేరకు తాడేపల్లిలోని సంస్థ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు చల్లా మధుసూదన్‌రెడ్డి, ఎపిఎస్ఎస్‌డిసి చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, మేనిజింగ్ డైరెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌లు శుక్రవారం ఉదయం ఈకోర్సును ప్రారంభించారు. ఈసందర్బంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ 5జి కమ్యూనికేషన్ కోర్సు వల్ల ఇంజనీరింగ్ విద్యార్దులకు ఆత్యాధునిక విద్యను అందించటంతోపాటు విద్యార్దుల ఉపాధిని పెంపొందించేందుకు అవకాశాం ఉందన్నారు. రోజు రోజుకీ వస్తున్న ఆత్యాధునిక టెక్నాలజీలో ప్రస్తుతం 5జి టెక్నాలజీ ఒకటిగా పేర్కొన్నారు. మన రాష్ట్రంలోని ఇంజనీరింగ్ విద్యార్దులకు ప్రపంచస్థాయి టెక్నాలజీని అందించేందుకు ఈకోర్సును ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. టెలికాం సెక్టార్ స్కిల్ కౌన్సిల్, జర్మన్ అకాడమీ ఆఫ్ డిజిటల ఎడ్యుకేషన్ సహాకారంతో ఏపిఎస్ఎస్‌డిసి హైక్లాస్ ఆన్‌లైన్‌కోర్సులు అందిస్తున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో ఏడిజి ఎన్‌ఏసి కె.దినేష్‌కుమార్, జర్మన్ అకాడమీ తరుపున శరణ్య తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం నవీ ముంబయిలో దేశంలోనే అత్యంత పొడవైన సముద్రపు వంతెన అటల్ సేతును ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ

## దేశంలో అతి పొడవైన సముద్రపు వంతెన ప్రారంభించిన ప్రధాని మోడీ

**ముంబయి, జనవరి 12:** దేశంలో అత్యంత పొడవైన సముద్రపు వంతెన 'ముంబయి ట్రాన్స్ హార్బర్ లింక్ (ఎంటీహెచ్ఎల్)ను ప్రధాని మోడీ ప్రారంభించారు.ముంబయి ట్రాన్స్‌హార్బర్ లింక్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శుక్రవారం ప్రారంభించారు. ముంబయిలోని సేవ్రీ నుంచి రాయ్ నుంచి రాయ్‌గఢ్ జిల్లాలోని నవా శేవాను కలుపుతూ దీనిని సిద్ధం చేశారు. మాజీ ప్రధాన మంత్రి ఆటల్ బీహార్ వాజ్‌పేయి గౌరవార్థ ఎంటీహెచ్ఎల్‌కు 'అటల్ సేతు'గా నామకరణం చేశారు. రూ.21,200కోట్ల వ్యయంతో ఆరు లేన్లుగా ఈ వంతెనను నిర్మించారు. ముంబయి, నవీ ముంబయిల మధ్య ప్రయాణీనికి ప్రస్తుతం రెండు గంటల సమయం పడుతుండగా, కొత్తగా నిర్మించిన వంతెనతో 15-20నిమిషాల్లో చేరుకోవచ్చు. మొత్తం పొడవు 21.8కి.మీలు కాగా.. 16కి.మీలకు పైగా అరేబియా సముద్రంపై ఉంటుంది. భూకంపాలను సైతం తట్టుకొనేలా దీని నిర్మాణంలో అధునాతన సాంకేతికతను ఉపయోగించారు. దీనికి ముందు మోడీ నాసిక్‌లో మెగా రోడ్‌షోలో పాల్గొన్నారు.

## పార్దసారధి టిడిపిలోకి

≫ మాట్లాడుతూ ప్రతిపక్షాలపై దౌర్జన్యాలు చేయకపోవడం, అసభ్యపదజాలం వాడకపోవడమే తన అసమర్దతా? అని ప్రశ్నించారు. గన్నవరంలో పార్టీ గత ఎన్నికల్లో గెలవలేదు, ఇప్పుడు అక్కడ పోటీ తీవ్రంగానే ఉంటుందన్నారు.అక్కడ నుంచి తనను పోటీ చేయమన్నారన్నారు.అంటే అక్కడ తాను బీసీని కాబట్టి ఓడినా పర్లేదని భావించారా? అని ప్రశ్నించారు,బీసీ,ఎస్సీలు ఎవ్వరి కాళ్ళపై వారు నిలబడాలనుకుంటారు,మరొకరి పెత్తనంపై ఆధారపడాల్సి వస్తే ఆత్మాభిమానం చంపుకోరు అన్నారు.ఇక పార్దసారధి అడుగులు టీడీపీ వైపుకు పడుతున్నాయి,ఆ పార్టీ నాయకులు ఆయనతో పూర్తి టచ్‌లో ఉన్నారు.ఈ నెల 18న కృష్ణా జిల్లా గుడివాడలో టీడీపీ నేత చంద్రబాబు రా..కదిలిరా " బహిరంగ సభలో పార్దసారధి టీడీపీలో చేరేందుకు ముహార్తం ఖరారైనట్లు సమాచారం!

# దస్తగిరి రిమాండ్ పొడిగింపు

**రాజంపేట అర్బన్, జనవరి 12 ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు డ్రైవర్ దస్తగిరికి రిమాండ్ పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా ఇన్‌ఛార్జి న్యాయమూర్తిగా, రాజంపేట న్యాయమూర్తి దీనాబాబు వ్యవహరిస్తుండడంతో దస్తగిరిని పోలీసులు రాజంపేట కోర్టుకు తీసుకువచ్చారు. 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి దీనాబాబు ఎదుట దస్తగిరిని హాజరు పరచడంతో ఈనెల 25 వరకు రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు పోఈసులు తిరిగి దస్తగిరిని జిల్లా జైలుకు తరలించారు. వివేకా హత్య కేసులో నిందితుడు కాగా అలాగే వేముల మండలంతో ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటి కేసు కిడ్నాప్ కేసులో కూడా దస్తగిరి నిందితుడిగా ఉన్నారు. ఈ మేరకు వేముల పోలీసులు కోర్టులో హాజరు పరిచారు.

## ఆలయంలో మోడీ శ్రమదానం

≫ కొన్ని రోజుల్లో విగ్రహప్రాణ ప్రతిష్టచేయనున్న నేపథ్యంలో ప్రత్యేక అనుష్ఠానం అనుసరిస్తానని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఇప్పటికే వెల్లడించారు. మహారాష్ట్రలోని నాసిక్ పర్యటలో ఉన్న ప్రధాని.. అక్కడి ప్రసిద్ధ కాలారామ్ ఆలయాన్ని సందర్శించారు. 'స్వచ్ఛ భారత్'లో భాగంగా ఆలయ పరిసరాలను స్వయంగా శుభ్రం చేశారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన రామాయణ పారాయణంలో పాల్గొన్నారు. 'సంత్ ఏక్‌నాథ్ మరాఠీలో రచించిన 'భావార్థ రామయణం'లో శ్రీరాముడు అయోధ్యకు తిరిగి వచ్చే ఘట్టాన్ని వివరిస్తూ సాగే శ్లోకాలను విన్నాను. ఈ పారాయణం చాలా ప్రత్యేకమైన అనుభవం' అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు.

### SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:12/01/24

DAY - SINGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 628920
2nd Prize Rs.7000/- 25145
3rd Prize Rs.3500/-
00753 05554 10556 18200 32691
36384 49299 63904 71899 84881
4th Prize Rs.200/-
0874 1924 2747 3470 3519 5056 5209
8067 8294 9650
5th Prize Rs.100/-
1065 4106 4252 4510 5972 6335 6819
8528 9860 9917
6th Prize Rs.50/-
0140 1551 3225 5197 6709 7850 9209
0185 1571 3399 5460 6769 7914 9357
0283 1651 3453 5558 6903 8022 9434
0396 1663 3561 5592 6960 8128 9457
0526 1774 3678 5685 6978 8155 9471
0713 1810 3735 5751 7083 8167 9618
0740 2075 4157 5795 7107 8251 9621
0832 2166 4205 5845 7192 8315 9848
0923 2170 4315 5862 7408 8359 9991
0927 2298 4378 5888 7416 8394 9998
0983 2487 4641 6080 7436 8597
0986 2758 4701 6166 7562 8787
1107 3019 4817 6399 7628 8794
1368 3088 4911 6526 7740 8994
1543 3151 5025 6687 7773 9144

DAY - KUIL SERIES Dr No:221
1st Prize Rs.100000/- 831894
2nd Prize Rs.7000/- 32326
3rd Prize Rs.3500/-
01610 05668 05845 13781 19514
56896 76381 78025 96309 96968
4th Prize Rs.200/-
0976 3194 3338 5152 5467 5690 6156
7579 8466 9306
5th Prize Rs.100/-
2817 5743 5789 5864 5935 7099 7678
7874 8530 9045
6th Prize Rs.50/-
0043 1895 3878 5313 6250 7596 9310
0088 1969 3884 5320 6271 7605 9325
0141 2209 4026 5330 6360 7631 9419
0263 2272 4110 5470 6420 7677 9451
0426 2307 4296 5493 6503 7724 9499
0632 2309 4312 5602 6688 7727 9626
0654 2436 4357 5653 6770 7903 9820
0681 2586 4475 5723 6793 8091 9909
0786 2851 4574 5792 6886 8363 9910
0814 2937 4736 5810 7063 8672 9980
1106 3158 4739 5962 7198 8757
1128 3457 4948 6029 7299 8792
1269 3573 5027 6065 7468 8850
1330 3625 5032 6169 7576 8918
1689 3772 5035 6205 7589 9225

### ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:12/01/24

DAY - ROSA SERIES Dr No:221
1st Prize Rs.100000/- 169428
2nd Prize Rs.7000/- 50380
3rd Prize Rs.3500/-
12169 13911 19518 24130 50898
64756 65244 72564 90679 95296
4th Prize Rs.200/-
1531 1671 1860 2729 3700 5524 7580
8124 8717 9432
5th Prize Rs.100/-
0005 1156 3113 4048 4303 5623 9181
9398 9671 9708
6th Prize Rs.50/-
0132 1337 2681 4994 5929 7072 8626
0138 1504 2835 5082 6051 7127 8711
0222 1528 3232 5187 6108 7134 8938
0344 1606 3266 5209 6153 7135 9018
0435 1804 3297 5273 6340 7216 9087
0451 1876 3657 5327 6383 7285 9094
0477 2055 3762 5417 6398 7290 9098
0677 2100 4229 5442 6403 7499 9322
0703 2239 4391 5489 6413 7503 9373
0878 2298 4396 5561 6444 7593 9804
0974 2361 4397 5593 6503 7899
1024 2433 4409 5620 6521 8068
1040 2442 4455 5638 6651 8245
1148 2631 4550 5641 6724 8428
1255 2668 4664 5864 6907 8460

DAY - DEAR SERIES Dr No:221
1st Prize Rs.100000/- 345813
2nd Prize Rs.7000/- 56706
3rd Prize Rs.3500/-
05477 29593 29911 52625 63084
64728 73690 84989 89346 94785
4th Prize Rs.200/-
2689 4985 4988 5594 7070 7336 8625
8791 9158 9276
5th Prize Rs.100/-
2182 2917 3247 4144 5754 6856 7446
9439 9456 9887
6th Prize Rs.50/-
0017 1409 2506 3836 6344 7978 9203
0306 1481 2562 3913 6477 8010 9469
0644 1628 2617 4041 6762 8048 9502
0723 1816 2720 4444 6902 8156 9715
0939 1860 2721 4507 7106 8288 9717
1019 1958 2755 4557 7107 8477 9841
1042 1999 2762 4873 7155 8603 9846
1081 2056 2766 4900 7156 8671 9876
1186 2089 2795 5034 7343 8707 9884
1192 2105 3000 5297 7428 8756 9972
1237 2106 3159 5514 7470 8770
1242 2213 3273 5946 7471 8772
1245 2311 3397 5957 7577 8821
1274 2451 3509 6008 7800 8974
1314 2498 3674 6315 7819 9025

### THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:12/01/24

DAY - THANGAM SERIES Dr No:221
1st Prize Rs.100000/- 291329
2nd Prize Rs.7000/- 42485
3rd Prize Rs.3500/-
06138 16785 22830 27927 35459
37775 50750 54418 63084 71351
4th Prize Rs.200/-
0470 0967 1328 1575 2097 3915 4919
5240 7423 9748
5th Prize Rs.100/-
1832 2524 3595 4340 5674 6009 6220
6287 6336 7063
6th Prize Rs.50/-
0006 1678 3976 4981 6104 7579 8764
0019 1773 4144 5024 6161 7706 9294
0113 1941 4173 5172 6170 7956 9303
0207 2254 4281 5294 6322 8035 9377
0309 2544 4342 5300 6586 8051 9457
0370 2624 4376 5340 6636 8070 9489
0473 2651 4380 5410 6670 8081 9624
0881 2807 4438 5438 6705 8154 9841
1164 2966 4467 5523 6743 8249 9915
1254 3006 4483 5785 6786 8299 9932
1272 3039 4501 5870 6947 8327
1392 3140 4638 5946 7131 8346
1471 3170 4676 5992 7395 8646
1599 3547 4825 6003 7427 8699
1625 3672 4956 6047 7439 8729

DAY - VAIRAM SERIES Dr No:80
1st Prize Rs.50000/- 513321
2nd Prize Rs.7000/- 03227
3rd Prize Rs.3500/-
00309 04554 05253 07857 17797
42387 61755 67967 90311 93658
4th Prize Rs.200/-
1260 1338 5634 5766 5853 6325 7332
8965 9093 9563
5th Prize Rs.100/-
1320 3170 5087 5286 6659 7363 8552
8595 9499 9867
6th Prize Rs.50/-
0052 1958 3200 4588 6684 7974 9471
0075 2180 3255 4607 6735 8200 9614
0335 2204 3284 4614 6782 8340 9754
0350 2215 3288 4806 6826 8389 9773
0711 2220 3301 4818 6929 8451 9840
0815 2421 3421 4857 6968 8506 9937
0924 2445 3531 4874 7029 8742 9967
1341 2492 3622 4884 7106 8826 9987
1429 2496 3797 5218 7381 8970 9995
1582 2562 3832 5377 7556 9043 9997
1654 2665 3847 5450 7706 9077
1671 2732 4057 5792 7787 9151
1728 2871 4155 5829 7828 9232
1778 2970 4300 6132 7918 9251
1791 3107 4523 6569 7963 9385

### NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:12/01/24

DAY - NALLANERAM SERIES Dr No:221
1st Prize Rs.50000/- 431242
2nd Prize Rs.7000/- 84382
3rd Prize Rs.3500/-
17103 38470 52314 52548 54079
58054 61805 71677 72308 80792
4th Prize Rs.200/-
0363 0786 2241 3385 4498 4670 4792
7829 8152 8613
5th Prize Rs.100/-
2430 3394 4094 4829 5619 6633 6807
8243 8498 8683
6th Prize Rs.50/-
0271 1732 2951 4531 6035 7782 9199
0437 1774 3041 4545 6523 7908 9222
0465 1879 3104 4546 6548 8029 9253
0550 1961 3147 4619 6763 8049 9418
0607 2110 3163 4698 6875 8128 9525
0614 2331 3228 4717 6992 8203 9538
0679 2536 3418 4772 7210 8391 9606
0820 2543 3529 4783 7253 8670 9683
1100 2732 3734 4835 7296 8684 9891
1217 2752 3872 5008 7427 8716 9893
1457 2782 3896 5016 7556 8736
1525 2793 4130 5538 7561 8901
1654 2840 4318 5806 7647 8975
1684 2882 4345 5825 7690 9038
1711 2938 4376 5979 7742 9194

DAY - MANI SERIES Dr No:80
1st Prize Rs.50000/- 719227
2nd Prize Rs.7000/- 35720
3rd Prize Rs.3500/-
01695 06107 10874 16788 24169
35787 38013 50456 69674 81140
4th Prize Rs.200/-
1447 3219 6924 6954 7141 7143 7274
7754 8746 9640
5th Prize Rs.100/-
0252 0700 2730 5103 5559 8211 8886
9464 9595 9622
6th Prize Rs.50/-
0029 1031 2941 4191 5563 6910 8830
0331 1297 2944 4202 5571 7124 8896
0394 1471 2963 4216 5600 7199 9173
0415 1544 2991 4342 5683 7206 9180
0428 1769 3051 4548 5751 7267 9192
0546 2156 3060 4677 5900 7461 9199
0649 2172 3072 4991 6038 7768 9494
0668 2377 3200 5047 6073 7905 9647
0755 2509 3274 5110 6088 8058 9718
0871 2510 3359 5123 6151 8324 9787
0872 2553 3360 5300 6303 8407
0919 2629 3644 5309 6340 8541
0959 2838 3892 5518 6496 8551
0961 2866 4064 5521 6552 8633
0978 2911 4148 5544 6590 8716

### KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:12/01/24

DAY - KUMARAN SERIES Dr No:221
1st Prize Rs.50000/- 226371
2nd Prize Rs.7000/- 77592
3rd Prize Rs.3500/-
06804 10577 33650 46426 66405
71692 77181 91171 98642 99565
4th Prize Rs.200/-
0746 1328 1507 3643 5798 6757 6844
8371 8636 9067
5th Prize Rs.100/-
3414 4600 5350 5536 5611 6508 7059
8688 8788 8985
6th Prize Rs.50/-
0011 1718 3149 4763 5990 7967 9415
0154 1732 3173 4929 6150 8095 9522
0193 1877 3299 4968 6315 8141 9560
0202 1987 3388 4999 6622 8272 9594
0235 2030 3551 5158 6752 8354 9646
0268 2061 3658 5387 6845 8399 9662
0774 2134 3727 5432 7070 8412 9696
1078 2255 3744 5452 7131 8557 9712
1115 2339 3898 5560 7190 8680 9716
1133 2552 3901 5579 7269 8750 9961
1230 2645 3934 5623 7334 8807
1325 2833 3959 5838 7571 8842
1531 2834 4521 5847 7576 8899
1621 2847 4731 5901 7651 9217
1698 2886 4758 5984 7777 9346

DAY - VISHNU SERIES Dr No:221
1st Prize Rs.50000/- 935824
2nd Prize Rs.7000/- 73841
3rd Prize Rs.3500/-
05441 13396 34404 43606 47236
60808 67329 82722 84074 98278
4th Prize Rs.200/-
0598 2367 2633 4521 4537 4748 5028
5220 5668 8307
5th Prize Rs.100/-
0021 2432 2711 4737 5459 5636 6474
7437 7439 9526
6th Prize Rs.50/-
0116 1399 2931 4158 5270 7318 9087
0134 1471 3034 4230 5283 7589 9249
0372 1506 3052 4289 5417 7660 9414
0380 1518 3162 4487 5493 7671 9527
0439 1542 3242 4507 5856 7875 9558
0463 1580 3252 4556 5901 8133 9602
0589 1865 3341 4612 5961 8264 9631
0634 1963 3519 4618 6170 8280 9693
0651 2168 3615 4780 6202 8338 9894
0661 2184 3757 4858 6762 8387 9974
0667 2508 3776 4860 6892 8417
1029 2600 3905 4884 6942 8542
1097 2635 4001 4907 7100 8772
1141 2669 4009 4954 7303 8805
1378 2882 4056 5209 7305 8946

### SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:12/01/24

SWARNALAXMI SERIES Dr No:221
1st Prize Rs.50000/- 258595
2nd Prize Rs.7000/- 69638
3rd Prize Rs.3500/-
14407 25230 36648 47220 58131
69174 71272 71940 82588 93747
4th Prize Rs.200/-
0036 0996 1546 5312 5958 6109 6408
7218 8404 9223
5th Prize Rs.100/-
1307 1913 3824 5504 5568 6393 6531
8539 9478 9989
6th Prize Rs.50/-
0030 1297 3213 4470 6181 7661 9606
0051 1514 3241 4555 6198 7667 9612
0073 1604 3272 4585 6364 7718 9642
0231 1627 3275 5003 6383 7729 9688
0338 1693 3325 5175 6394 7836 9690
0342 1707 3515 5278 6660 7879 9711
0441 1752 3553 5304 6986 7954 9751
0523 1968 3703 5404 7055 8121 9782
0706 2048 3875 5467 7100 8164 9819
0762 2429 3918 5525 7176 8650 9999
0965 2532 4006 5666 7246 8677
1131 2539 4040 5768 7303 9242
1162 2585 4139 6043 7381 9349
1265 2892 4260 6046 7458 9407
1292 3111 4441 6145 7568 9505

DAY - LION SERIES Dr No:80
1st Prize Rs.50000/- 824731
2nd Prize Rs.7000/- 57965
3rd Prize Rs.3500/-
13566 24275 24969 35517 35717
46249 57772 68579 79232 81691
4th Prize Rs.200/-
0219 1917 1968 2391 4199 5608 5837
6327 7722 8503
5th Prize Rs.100/-
0073 0133 0225 0479 0938 1938 2276
3345 3606 8608
6th Prize Rs.50/-
0096 2080 3278 4990 6782 7686 9006
0103 2087 3478 5012 6785 7816 9104
0239 2103 3546 5045 6831 7908 9141
0526 2138 3623 5078 6857 7930 9196
0539 2286 3684 5099 6917 7956 9201
0786 2419 3771 5135 7068 8014 9206
0990 2442 3823 5197 7128 8390 9671
1222 2637 3871 5203 7180 8468 9758
1594 2647 4105 5282 7214 8593 9849
1596 2882 4186 5286 7217 8595 9949
1624 2940 4240 5318 7230 8714
1635 2951 4272 5677 7259 8785
1732 3022 4358 5983 7391 8887
1965 3149 4440 6284 7392 8971
2060 3258 4593 6762 7414 8997

## రైల్వే వ్యవస్థ ఎంతో అభివృద్ధి

≫ అద్దం పడుతుందని, అన్ని రైల్వే స్టేషన్లను ఆధునీకరించి కొత్త హంగులతో తీర్చిదిద్దున్నామన్నారు. 508 రైల్వే స్టేషన్లను అమృత్ పథకంలో భాగంగా అభివృద్ధి చేసేందుకు మోడీ భూమి పూజ చేశారు, ప్రధాన మంత్రి ఒకే రోజు ఇన్ని పనులు ప్రారంభించడం గిన్నీస్ రికార్డు ఈ పనుల కోసం 25వేల కోట్లు కేంద్రం ఖర్చు చేస్తుంది, దేశంలో 41 వందే భారత్ రైళ్ల ఇప్పటి వరకు మొదలయ్యాయన్నారు.

# బిజెపికి జయసుధ రాజీనామా

≫ విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. బిజెపిపై విమర్శలు సంధించిన 24గంటల లోపే బిజెపికి రాజీనామా చేశారని సమాచారం. తన రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జి కిషన్‌రెడ్డికి పంపించారు. దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కుటుంబానికి సన్నిహితురాలైన జయసుధ కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిలతో సంప్రదింపులు జరిపినట్లు తెలిసింది.

# పందెం కోళ్లు రెడీ!

≫ ఖరీదు రూ. 3లక్షల పైనే పలుకుతుంది. ఈ రకం పుంజుల ద్వారా ఉత్పత్తి చేసే గుడ్డు ఖరీదు కూడా మూడు వేలు పైనే వుందట. పందెం కోళ్ళను పెంచటంతో కూడా చాలా అనుభవం వుండాలి. గోదావరి జిల్లాలలో అత్యధికంగా మెరక ప్రాంతం కొబ్బరి తోటలను ఎంచుకుని పుంజులను పెంచుతారు. ఈ యూనిట్ల ఖరీదు యాబై లక్షలు పైబడే వుంటుంది. విచిత్రమైన విషయం ఏమిటంటే ఇందులో పట్టుమని వంద పుంజులు కూడా వుండవు. ప్రతి 25 పుంజులకు ఒక ఎంప్లాయిని నియమిస్తారు. ఈ పుంజులను పొద్దుట్టే స్విమ్మింగ్ చేయించడం,వాటికి ఆవిరిపట్టడం, వివిధ ఔషదాల తైలాలతో మర్ధనా చేయించడం జరుగుతుంది.పుంజులకు పెట్టే ఆహారం కూడా గోదావరి జిల్లాల్లో కొత్త అల్లుడికి కూడా అంతట మర్యాద ఉండదు. జీడిపప్పు, బాదంపప్పు, కిస్మిస్‌తో పాటు వివిధ డ్రైఫ్రూట్ కలిపిన ఖర్జూరం ఉండలు, వేయించిన నూపప్పు వుండలు, కాల్షియంకోసం విభిన్న పప్పులతో తయారీ చేసిన పదార్థాలను ఆహారంగా ఇస్తారు.పుంజులకు ప్రత్యేకంగా మినరల్ వాటర్ ఇవ్వడం, సిరంజ్ ద్వారా కొన్ని ఔషధాలు కలిపిన పాలను వేయడం జరుగుతుంది.పుంజుల పెంపకం ప్రతి గ్రామంలోను నాలుగైదు ప్రత్యేక శ్రద్ధతో చేస్తారు. పుంజుల పెంపకమే జీవనాధారంగా గోదావరి జిల్లాల్లో అనేక కుటుంబాలు వున్నాయి. ఇందుకోసం బరులను 15 రోజుల ముందునుండే సిద్ధం చేస్తారు. కోడి పందాలు ఆడితే తాటతీస్తామని పండుగా ముందు వరకు పోలీసులు హెచ్చరించడం పరిపాటే తీరా పండుగా రోజు మొదలయ్యాక జెండా లేపేది పందెం రాయుళ్ళే. ఒక్కో బరికి యాబై లక్షల నుండి రెండు కోట్లు వరకు ధర పలుకుతుంది. గోదావరి జిల్లాల్లో కొన్ని సామాజిక వర్గాల అధిపత్యం వున్న గ్రామాల్లో ఈ బరుల డిమాండ్ అక్కడ జరిగే కార్యకలాపాలు ప్రత్యేకంగా వుంటాయి. పేరుకు కోడి పందాలే అయినా మద్యం,జూదం ప్రధాన మార్కెట్‌గా నడుస్తాయి. గత సంవత్సరం మద్యం వ్యాపారం గోదావరి జిల్లాల్లో అల్‌టైం రికార్డు సృష్టించింది.పేకాట, గుండాట, కోడి పందాలు బరులు సాధించటంలో అధికార పార్టీ వ్యక్తులే పైచేయిగా నిలిచారు. వచ్చేవి ఎన్నికలు కావడం వల్ల ఈ ఆధిపత్యానికి తొలి తాంబూలంగా ఇచ్చారు.గతంలో కోడి పందాలంటే కొంతమందికి బడాబాబులకే పరిమితంగా వుండేది. అయితే ఇప్పుడు సీన్ మారింది. మహిళలు, సినీనటులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, అక్వా రైతులు,నేతలు బరిలోకి దిగుతున్నారు. అంతే కాదండోయ్! పుంజులను చేతపట్టి మీడియాకు ఫోజులు కూడా ఇస్తున్నారు. ఎంతైనా గోదారి జిల్లాల ప్రభావం పోదుమరీ. యుద్ధంలో అసువులుబాసేది పుంజులే అయినా పందెం పేరుచెప్పి ఫకీర్లయ్యే పెద్దమనుషులు లేకపోలేదు.పెద్దపండగ పందెం పేరుతో కొందరికి హ్యాపీ, మరి కొందరికి పాపర్‌లాను మిగల్చకతప్పదు. అయినాసరే పండగా పండగే పందెం పందెమే.

# మణిపూర్ నుంచే రాహుల్ యాత్ర

≫ వాస్తవానికి జనవరి రెండోతేదీనుంచేప్రారంభించాలని నిర్ణయించామని, అయితే ప్రభుత్వం అనుమతులు ఇవ్వకపోవడంతో ప్రైవేటు గ్రౌండ్‌కు మార్చామన్నారు. యాత్రను ఇంపాల్‌నుంచి ప్రారంభించి ముంబయిని కూడా కలుపుకుంటూ సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఎన్ బీరేన్‌సింగ్‌తో ఈనెల పదవ తేదీ సమావేశం జరిగిందని, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు అనుమతులు ఇవ్వడం సాధ్యంకాదని చెప్పారని పిసిసి అధ్యక్షుడు తెలిపారు. ఇంపాల్‌గ్రౌండ్‌లో అతితక్కువ మందికి మాత్రమే అనుమతిస్తామని చెప్పడంతో ప్రైవేటు గ్రౌండ్‌కు బదలీచేసినట్లు పిసిసి అధ్యక్షుడు చెప్పారు.మణిపూర్‌ప్రధాన కారదయదర్శి వినీత్‌జోషి, డిజిపి రాజీవ్‌సింగ్, డిసిపి, ఎస్‌పిలతో కూడా చర్చలు.జరిపామని, కేవలం వెయ్యిమందికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారన్నారు. దీనితో తౌబాల్ జిల్లా కలతెక్టర్ మాత్రం ప్రైవేటు గ్రౌండ్‌నుంచి నిర్వహించుకునేందుకు అనుమతినిచ్చారు. ఈ గ్రౌండ్ ఖోంగ్‌జామ్ ప్రాంతంలో ఉంది. మల్లిఖార్జున్‌ఖర్గే ఈ యాత్రను ఈ కొత్త గ్రౌండ్‌నుంచి ప్రారంభిస్తారు. ఇకపై యాత్రలో ఎలాంటి మార్పులుండవని పిసిసి అధ్యక్షుడు మేఘచంద్ర తెలిపారు. 14వ తేదీ ప్రారంభించే యాత్ర ముంబయిలో మార్చి 20వ తేదీ ముగుస్తుంది. మొత్తం 6713 కిలోమీటర్లు 67 రోజులపాటు 15 రాష్ట్రాల్లోని 110 జిల్లాలమీదుగా కొనసాగుతుందని ఎఐసిసి ప్రకటించింది.

## వారం - వర్జ్యం

తేది : 13-01-2024, శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
విదియ ఉ.11.11, శ్రవణం మ.12.49
వ.సా.4.24-5.50
దు.ఉ.6.48-8.21, శ్రావణ కార్తె
శుభసమయం-ఉ.7.40-8.15
రాహుకాలం-ఉ.9.00-10.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** చిన్ననాటి స్నేహితుల వల్లముఖ్యమైన విషయాలు తెలుసుకుని లాభపడతారు.

**వృషభం :** ఉద్యోగులకు ప్రమోషన్ లభించే సూచనలు. కొనుగోలు అమ్మకాల వల్ల లాభపడతారు.

**మిథునం:** స్త్రీల సహాయ సహకారాలు లభిస్తాయి. సేవాసంస్థలకు హితోదిక సహాయం అందిస్తారు.

**కర్కాటకం :** గతంలో పొదుపు చేసిన ధనం ఇప్పుడు ఉపయోగపడుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగ సూచన.

**సింహం :** ఉద్యోగంలో ఉన్న చికాకులు సమసిపోతాయి. విదేశీయాన వ్యవహారాలు అనుకూలిస్తాయి.

**కన్య :** మీ సన్నిహిత వర్గం మీద నమ్మకాన్ని గుడ్‌విల్‌ను మరింత బలపరచుకుంటారు. ధనలాభం.

**తుల :** సంతానం కొరకు అధికంగా ఖర్చు చేస్తారు. కోర్టు వివాదాలు మీకు అనుకూలంగా ఉంటాయి.

**వృశ్చికం :** ఆర్థిక ప్రయోజనాలు కలిగిన బాటలో మీ ప్రమేయం లేకుండానే పయనిస్తారు.

**ధనుస్సు :** ప్రతి విషయంలోనూ ఎంతో కొంత స్వంత లాభం పొందుతారు. అనారోగ్య సూచన.

**మకరం :** అనేకాంశాలలో అనుభవం మిమ్మలను ముందుకు నడుపుతుంది. దైవదర్శనం.

**కుంభం :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. తనఖా వస్తువులను విడిపిస్తారు.

**మీనం :** ఉన్నతాధికారులతో సంబంధాలను బలపరచుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఆదివారం
గత వారంలోజరిగిన విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
13-1-2024 శనివారం సంపుటి : 29 సంచిక : 344, పేజీలు : 10+4 వెల : 6.50

మాజీ ప్రేయసిని పెళ్లాడిన బ్రూనే యువరాజు

సిఇసి నియామకాల చట్టంపై సుప్రీం నోటీసులు
5లో




## తేలని తరలింపు

### రాజధాని కార్యాలయాలపై సింగిల్ జడ్జి ఆదేశాలు కొనసాగించాలన్న ధర్మాసనం

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** రాజధాని కార్యాలయాల తరలింపుపై సింగిల్ జడ్జ్ ఇచ్చిన ఆదేశాలు కొనసాగుతాయని ధర్మాసనం పేర్కొంది. సింగిల్ జడ్జి ఆదేశాలను తాము లిఫ్ట్ చేయలేమన్న బెంచ్ మీరే త్రిసభ్య ధర్మాసనానికి పంపాలని కోరుతున్నట్లు వెల్లడించింది. ఈ అప్పీల్‌ను ఎవరు వినాలి అనేది త్వరలో ప్రకటిస్తామని చెప్పింది. క్యాంప్ ఆఫీస్ పేరుతో రాజధాని కార్యాలయాల తరలింపు పై హైకోర్ట్ లో విచారణ జరిగింది. దీనికి ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ వాదనలు వినిపించారు. ఎన్ని కార్యాలయాలు ఎంతమంది అధికారులు విశాఖకు తరలిస్తారు. ఎంత విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్నారు. ఎంత మంది అధికారులు వెళ్తున్నారు అనే అంశంపై వివరాలు ఇవ్వాలని ప్రభుత్వానికి కోర్టు ఆదేశాలు జారీ చేసింది.


శుక్రవారం నాసిక్‌లోని కాలారాం ఆలయాన్ని సందర్శించి శ్రమదానం చేస్తున్న ప్రధాని మోడీ

## ఆలయంలో మోడీ శ్రమదానం

**ముంబయి, జనవరి 12:** నాసిక్‌లో ప్రసిద్ధ కాలారామ్ ఆలయ పరిసరాల్లో నిర్వహించిన 'స్వచ్ఛభారత్'లో ప్రధాని మోడీ పాల్గొన్నారు. దేశంలో అయోధ్య రామమందిర ప్రారంభోత్సవ సందడి మొదలైంది. మరి ≫2

# ఇక రోడ్లకు మహర్దశ

### మండల, జిల్లా కేంద్రాలను అనుసంధానించే రహదారులు సత్వరం పూర్తి

### ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు

### ప్రతి జిల్లాలో ట్రామా కేర్‌సెంటర్: సీఎం జగన్



**విజయవాడ, జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రోడ్డు నిర్మాణం ఎక్కువగా జరగాలనే దిశలో ప్రభుత్వ అడుగడుగున చర్యలు చేపట్టినట్లు సీఎం వైఎస్‌జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఈ దిశలో ఒక కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వేగవంతంగా అడుగులు వేస్తున్నామన్నారు. నిర్దేశిత వ్యవధిలో ప్రతిపాదిత రోడ్ల నిర్మాణం పూర్తి కావాలన్నారు. ఈ విషయంలో పెండింగ్ సమస్య తలెత్తకూడదన్నారు. ఈ మాసాంతానికి దాదాపు అన్ని రోడ్ల నిర్మాణం పూర్తి కావాలన్నారు. మనం తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంత రహదారులు, కీలకంగా మండల, జిల్లా కేంద్రాలకు అనుసంధాన రోడ్ల నిర్మాణ పనులపై అధికారిక నివేదికలను సమీక్షించారు. అప్డేట్ సమాచారాన్ని అనుసరించి ఆయా అంశాలపై వారికి దిశా నిర్దేశం చేసారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు అభివృద్ధి చెందితే రవాణా వ్యవస్థకు మెరుగుపడుతుందన్నారు. పీపీపీ పద్ధతిలో రవాణాశాఖ ద్వారా ఆటోమెటెడ్ ఎఫ్‌సీ టెస్టింగ్ ఏర్పాటు చేయాలన్నారు. విశాఖనగరానికి ప్రపంచంలోనే అత్యంత బీచ్ కారిడర్ నిర్మాణంతో గుర్తింపును తీసుకుని వస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఒక నిర్దిష్ట వ్యవధిలో రహదారులన్నింటిని పూర్తి స్థాయిలో రవాణాకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు. ఏపీలో గ్రామీణ ప్రాంత ప్రజలకు రవాణా వ్యవస్థ సులభతరం కానున్నది. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో దశలవారిగా మొత్తంగా రూ. నాలుగువేల కోట్లకు పైగా నిధులను వ్యయం చేస్తూ గ్రామాలో రోడ్లకు మహర్దశను తీసుకుని వచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో గామీణ ప్రాంతాల్లో మరిన్ని రహదారులను పీఎంజీఎస్‌వై నిధులతో ఆధునీకరిస్తున్నారు. ఇప్పటికే 2,684 కిలో మీటర్లు రోడ్లను ఆధునీకరించిన నేపథ్యంలో మరో 916.22 కిలో మీటర్లు పొడువున రోడ్లును ఆధునీకరిస్తున్నారు. ఈ పనుల్లో కొన్ని వేగవంతంగా జరుగుతున్నాయి, మిగిలినవి ఈ నెలాఖరుకు పూర్తి కావాల్సి ఉంది. కేంద్ర రాష్ట్రప్రభుత్వాల ఉమ్మడి నిధులతో 115 అధ్వాన్నంగా మారిన పాత తారురోడ్లను పునర్ నిర్మించేందుకు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆమోదం తెలిపింది. ఈ రోడ్లతో పాటుగా 74వంతెనలను కూడా నిర్మించేందుకు కార్యాచరణతో ముందుకు వెళ్లాలని అధికారులను సీఎం ఆదేశించారు. రోడ్ల నిర్మాణ, భద్రత, ప్రమాదాల నియంత్రణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని పెట్టింది. ఇందులో భాగంగా గ్రామాల్లో కొత్త రహదారుల నిర్మాణంతోపాటుగా కాలం చెల్లిన వంతెనలను గుర్తించి, వాటికి ప్రత్యామ్నాయ బ్రిడ్జిలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయంతీసుకుంది. సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అధికారయంత్రాంగం ప్రణాళికాయుతం ≫2

# 3 రైలు సర్వీసులు పొడిగింపు

### జెండా ఊపి ప్రారంభించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి


శుక్రవారం గుంటూరులో రైలు సర్వీసులను జెండా ఊపి ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**గుంటూరు, జనవరి 12,ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ, ఈశాన్య ప్రాంత అభివృద్ధి శాఖ మంత్రి కిషన్‌రెడ్డి గుంటూరు రైల్వే స్టేషన్‌లో ఏపిలో మూడు రైలు సర్వీసులు పొడిగింపును జెండా ఊపి ప్రారంభించారు. రైల్ నం.17225/17226 నర్సాపూర్-హుబ్లీ- నర్సాపూర్ అమరావతి ఎక్స్‌ప్రెస్, రైల్ నం.07284/07285 నంద్యాల-రేణిగుంట-నంద్యాల పాసింజర్ ప్రత్యేక రైలు. ఈ సందర్భంగా మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మూడు రైల్ సర్వీసులు పొడిగింపు ప్రజలకు మేలు చేస్తుందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా రైల్వే నెట్‌వర్క్ వేగంగా అభివృద్ధి చెందుతోందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో రైల్వే ప్రత్యేక సరుకు రవాణా కారిడార్లను ఏర్పాటుచేసి 100శాతం విద్యుద్దీకరణ సాధించడానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమానికి గుంటూరు నగర పాలక సంస్థ మేయర్ మనోహర్ నాయుడు, డివిజనల్ రైల్వే మేనేజర్ రామకృష్ణన్, ఇతర రైల్వే అధికారులు పాల్గొన్నారు.

### రైల్వేవ్యవస్థ ఎంతో అభివృద్ధి

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** మోడీ నేతృతంలో దేశ వ్యాప్తంగా రైల్వేవ్యవస్థ ఎంతో అభివృద్ధి చెందిందని విజయవాడలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అయన మీడియాతో మాట్లాడుతూ రైల్వేకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వేలకోట్లతో ప్రాజెక్టులు పూర్తి చేస్తున్నామన్నారు. జనరల్ బడ్జెట్‌లో రైల్వేను విలీనం చేసి ఆర్థికపరమైన సహకారం మోడీ అందిస్తున్నారన్నారు. డిజిటల్ అడ్వాన్స్ టెక్నాలజీ తో రైళ్లు నడుపుతున్నామని, ప్రపంచంలోనే రైల్వే నెట్ వర్కులో భారత్ నాలుగో స్థానంలో ఉందన్నారు. రైల్వే మనదేశ సమగ్రతకు ≫2

## పెనమలూరు ఎమ్మెల్యే పార్ధసారథి టిడిపిలోకి

### వైఎస్సార్సీకి మరోషాక్



**విజయవాడ, జనవరి12, ప్రభాత వార్తప్రతినిధి:** పార్టీ తన సమర్ధతను గుర్తించలేదని, పైగా ఉన్న సీటు నుంచి మార్చి గన్నవరం నుంచి పోటీ చేయమన్నారని మాజీ మంత్రి, పెనమలూరు వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఏ కొలసు పార్ధసారథి వ్యాఖ్యానించారు. బీసీ అంటే సీఎం జగన్ చూపే అభిమానమంతా నేతి బీరకాయం చందంగా ఉందన్నారు. పైకి ఒక అభిప్రాయం లోపల ఒక ఆలోచనతో వ్యవహరించడం పార్టీ అధిష్టానానికి రివాజుగా మారందన్నారు. తనకు ఏ అర్హత లేదని మంత్రి ఇవ్వలేదో తెలియదని, పోనీ వచ్చే పర్యాయమైన ఇస్తారంటే అది కనపడడం లేదన్నారు. పార్ధసారధి పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన స్థానంలో తాజా జాబితాలో పెడన శాసనసభ్యుడు, మంత్రి జోగి రమేష్‌కు అవకాశం కల్పించారు. ఈ అంశంపై ముందు నుంచే సమాచారం ఉండటంతో పార్ధసారథి అదిష్టానంపై కినుకు వహించారు .టీడీపీనేత చంద్రబాబును పలు పర్యా యాలు కలిసారు. తాజాగా తన పెనమలూరు టిక్కెట్టు దక్కలేదని తెలిసిన తరువాత ఆయన చంద్రబాబు టచ్‌లోకి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయన మీడియాతో ≫2

## సంక్రాంతి తరువాత కాంగ్రెస్‌లో అద్భుతాలు

### పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారు: గిడుగు


శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న గిడుగు రుద్రరాజు, ఇతర కాంగ్రెస్ నాయకులు

**విజయవాడ,జనవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ కాంగ్రెస్‌లో సంక్రాంతి తరువాత పెనుమార్పులు చోటుచేసుకుంటాయని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు తెలిపారు. విజయవాడలో శుక్రవారం ఆయన ఆంధ్రరత్న భవనంలో రుద్రరాజు ఆధ్వర్యంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రుద్రరాజు మీడియాతో మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తాము నిర్ణయాత్మక శక్తిగా ఉంటామన్నారు. సీపీఎం., సీపీఐ, ఆప్‌లతో పొత్తు పెట్టుకునే దిశలో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. ఆ దిశలో ఆయా పార్టీ నాయకులతో మాట్లాడతామన్నారు. తమభావజాలానికి దగ్గరగా ఉండి కలిసొచ్చే ఇతర పార్టీలతో కలిసి ఎన్నికలకు వెళ్తామన్నారు. సీపీఎం, సీపీఐ పార్టీలతో వారం రోజుల్లోనే బేటీ అవుతామన్నారు. పొత్తులపై చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారే. బీజేపీ, టీడీపీలను సమదూరం పెడుతున్నామన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా తాను వైఎస్ షర్మిల పార్టీలోకి రావడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్ర రాజకీయాల్లో ఆమె బాధ్యత ఏమిటన్నది ఏఐసీసీ నిర్ణయిస్తుందన్నారు. షర్మిల అవసరం ఎక్కడ ఉందో అక్కడ ఆమెకు బాధ్యతలు అప్పగిస్తారన్నారు. ఆమె విషయంలో మాజీ ఎంపీ హర్షకుమార్ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని చెప్పారు. సమాజంలో అందరికి న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. రాష్ట్రంలో సిట్టింగ్ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు మాతో ≫2

## బిజెపికి జయసుధ రాజీనామా

### కాంగ్రెస్‌లో చేరే అవకాశం?



**హైదరాబాద్, జనవరి 12, ప్రభాతవార్త :** భారతీయ జనతాపార్టీ (బిజెపి) రాష్ట్ర శాఖకు మరో షాక్ తగిలింది. ఇప్పటికే ఆ పార్టీ నేత విక్రమ్ గౌడ్ బిజెపికి రాజీనామా చేసి కంగుతినిపించారు. తాజాగా ప్రముఖ సినీనటి, మాజీ ఎమ్మెల్యే జయసుధ బిజెపికి షాకిచ్చారు. పార్టీ తనను పట్టించుకోవడం లేదని, ఈ నెలాఖరు వరకు చూస్తానని, తన పట్ల పార్టీ వైఖరి మారకపోతే భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తానని గురువారం ≫2

## పందెం కోళ్లు రెడీ!

### పండుగ సందడిలో పుంజుల పోరు షురూ!

### గోదావరి జిల్లాలలో మరింత జోరు

### నం-1 పుంజు ఖరీదు రూ.3లక్షలు పైనే



**ప్రభాతవార్త : ఏలూరు, పశ్చిమ:** గోదావరి జిల్లాల్లో సంక్రాంతి సందడి మొదలైంది. గత నాలుగు రోజుల నుండి హైదరాబాద్, బెంగళూరు, పూనా, గంగావతి, హుబ్లి ప్రాంతాలలో స్థిరపడిన తెలుగువారు పిల్లాజల్లాతో మూటాముల్లె సర్దుకుని బండెక్కారు. ఇందులో చాలామందికి ప్రధానమైన మోజు కోడిపందాలే. సంక్రాంతి సంస్కృతి మొదలై వందలు సంవత్సరాలు అయినట్లే కోడిపందెలాకు కూడా ఐదు వందలు పైగా సంవత్సరాలు చరిత్ర నెలకొంది. ఆధునిక రాజకీయవ్యవస్థలో పల్నాడు పోరాటాల నుంచి వర్తమానంలో పాకిస్తాన్ పుంజుల పేరుతో జరుగుతున్న పందాల యుద్ధంలో బ్రతికినా చచ్చినా కోడిపుంజే రారాజు పోటీలో గెలిస్తే ఆనందం, ఓడిపోతే భారీగా నష్టం పందాల రాయుళ్ళకే చెల్లింది. ఉభయ గోదావరి , కృష్ణా జిల్లాలలో అత్యధికంగా కోడిపందాలు ప్రసిద్ధి చెందాయి. అమలాపురం, రాజోలు, నరసాపురం, పాలకొల్లు, భీమవరం, ఉండి, ముదినేపల్లి, తాడేపల్లిగుడెం, ఏలూరు, నూజివీడు, అవనిగడ్డ, మచిలీపట్నం ప్రాంతాల్లో కోడి పందాలు ప్రసిద్ధి. ఇందుకోసం పందెం రాయుళ్ళు రసంగి, గాజుకుక్కురాయి, అబ్రాస్, ఎర్రడేగ, కాకిడేగ, తెల్లనెమలి, కోడి నెమలి, కక్కెర వంటి రకాలకు మంచి డిమాండ్ ఉంది. ఈ పుంజులను లక్షకు పైబడి కొంటారు. ఇవి సర్వసాధారణమని కొన్ని ప్రత్యేకమైన పుంజుల ఖరీదు రెండునుండి మూడు లక్షలు పలుకు తుందని చెబుతున్నారు. పెరువియన్ అనే జాతి పందెం కోడిపుంజు ≫2


కారుకు భారత్ జోడోయాత్ర స్టిక్కర్ అతికిస్తున్న ఖర్గే

## మణిపూర్ నుంచే రాహుల్ యాత్ర

### మారిన వేదిక.. రేపు మొదలు

**న్యూఢిల్లీ, జనవరి 12:** భారత్ జోడో న్యాయ్ యాత్రకు మణిపూర్ ప్రభుత్వం అనుమతి నిరాకరించడంతో యాత్రకు ఆదిలోనే ఆటంకాలు ఎదురయ్యాయని అందరూ భావించారు. పార్టీకేడర్‌కూడా అనిశ్చిత స్థితిని ఎదురొనకంది. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం మణిపూర్‌లోని తౌబాల్‌జిల్లాలోని ఒకప్రైవేటు గ్రౌండ్‌నునంచి ప్రారంభం అవుతుందని ఎఐసిసి ప్రకటించింది. రాష్ట్రరాజధాని ఇంఫాల్ నుంచి కాకుండా ఈనెల 14వ తేదీన ప్రైవేటు గ్రౌండ్‌నుంచి ప్రారంభిస్తామని ఎఐసిసి ప్రతినిధులు ప్రకటించారు. మణిపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేఘచంద్ర సింగ్ మాట్లాడుతూ తాము యాత్రకు అనుమతినివ్వాలని హప్తా కాంగేజీబంగ్ గ్రౌండ్‌నుంచి ప్రారంభించాలని నిర్ణయించినట్లు అనుమతులు కోరామని, అయితే రాష్ట్రప్రభుత్వం కొన్ని షరతులతోకూడిన అనుమతి ఇచ్చిందని, దీనితోపార్టీ వేదికను 34 కిలోమీటర్ల దూరంలోని ప్రైవేటు గ్రౌండ్‌కు మార్చినట్లు పిసిసి అధ్యక్షుడు తెలిపారు. ఇంపాల్‌లోనిపబ్లిక్‌గ్రౌండ్ నుంచి ≫2

వార్త

నిలబడి గడగడా మాట్లాడేందుకే కాదు
కూర్చొని వినేందుకూ ధైర్యం కావాలి.

-క్వింటన్

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు!

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఏ మాత్రం ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరిగిపో తున్నది. తాగే నీటిలోకల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ,చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. అదీ ఇదీ అని తేడాలేకుండా మొత్తం కల్తీమయంగా మారుతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా పొగమంచులా విస్తరిస్తున్నా అడిగేవారు,అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే అవినీతికి,కల్తీకి అవిభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలు ఉన్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ నిరోధించలేకపోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కల్తీ మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదనే సంకేతాలు వెలువడుతున్నాయి. ఏదో మూడో కంటికి తెలియకుండా జరగడంలేదు. బహిరంగ వ్యాపారమే.యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి తయారు చేసిన పాలను కూడా అమ్ముతున్నారు. స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. భారతదేశానికి సంబంధించి ఎన్నోసందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకున్న పరిస్థితులు వచ్చాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అధికశాతం కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రత ప్రమాణాలమండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధికశాతం సాంపుల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంత పెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారని నిలదీసింది. ఈ దురాగతాలను నివారించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలు ఉన్నాయి. యేడాదియేడాదికి పాల వినియో గం అంతకంతకు పెరుగుతుంటే ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుత లెక్కల ప్రకారం దేశ వ్యాప్తంగా దాదాపు ముప్పైశాతంలోటు ఉన్నట్లు అధికార గణాంకాలే చెబుతున్నాయి. రాబోయే వేసవిలో ఈలోటు మరింత పెరిగే అవకాశం ఉంది. హోటళ్లలో విక్రయించే పన్నీర్ బటర్ మసాల వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది.బీహార్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో తనిఖీలుచేస్తే భారీ ఎత్తున కల్తీ జరిగినట్లు వెలుగుచూసింది. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. గతవారంలో కూడా కల్తీపాలు పట్టుబడ్డాయి. గతంలో ఒక పాలవ్యాపారి ఇంటిపై దాడిచేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారుచేసిన పాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాలనుంచి వచ్చే పాల అమ్మకందారులు ఎక్కడపడితే అక్కడ ఏనీళ్ల అంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై ఎంతటి ప్రభావం పడుతున్నదో గుర్తించడం లేదు. పాలఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడంలేదు. భారీఎత్తున చిన్న, సన్నకారు రైతులకు సమృద్ధిగా పాలు ఇచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను కోట్లాది రూపాయల వ్యయంతో సరఫరాచేశారు. కానీ అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటుకాక దేశంలో 80 శాతం మంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు.గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు,నగరాల నుంచి గ్రామాలకు పాల పాకెట్లు సరఫరా అయ్యే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న డయిరీలు నష్టాలబాటలో మూసివేతకు దగ్గరకు చేరుకున్నాయి. ప్రభుత్వం వద్ద ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తున్నాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణుల పేదల పరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాలఉత్పత్తి అందుకు ఒక మార్గం. కానీ ఆ దారిలో పాలకులు అడుగులు వేయలేకపోతున్నారు. ఎన్నో పథకాలు చేపడుతున్నా మరెన్నో సబ్సిడీలు ఇస్తున్నా అవి ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. అన్నింటికంటే భూముల ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో పశువులను మేపు కునేందుకు బీడుభూములు కరవైపోయాయి. ఫలితంగా దాణానో, గడ్డో కొనివేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అది ఆ రైతులకు గిట్టుబాటు కావడం లేదు. ఫలితంగా సన్న,చిన్నకారు రైతుల్లో అధికశాతం పాడిపరిశ్రమకు మంగళం పాడుతున్నారు. ఇప్పటికైనా పాలకులు క్షేత్ర స్థాయిలో నెలకొన్నవాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని అందుకు అనుగుణంగా పాలఉత్పత్తిని పెంచేందుకు రైతులకు చేయూతనిస్తే తప్పసమస్య తీరే అవకాశాలు కన్పించడం లేదు. ఇందులో నిర్లక్ష్యం చేస్తే పాల ఉత్పత్తికి, వినియోగానికి వ్యత్యాసం పెరిగి అది పూడ్చేందుకు కల్తీపాలు విస్తరించి ప్రజారోగ్యాన్ని కాటువేయక తప్పదు.



పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.

శామ్యూల్ జాన్సన్



ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం.

బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# ప్రజావాక్కు



## భజనపరులు ఏనాటికి ఒకరికి బలగం కాలేరు!

తెలంగాణ రాష్ట్రంలో 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఎంతోమందికి ఎన్నోరకాలుగా ఒకగుణపాఠంగా నిలిచాయి. ఇంకాకొంతమందికి ఒకఉత్సాహాన్ని, నూతనోత్తేజాన్ని ఉరకలెక్కించే విధంగా మంచి ఫలితాలను అందించాయి. ఇక విషయానికొస్తే ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యమ కాలం నుంచి ప్రత్యేకరాష్ట్రంలో దాదాపు పదిసంవత్సరాలు పరిపాలన చేసినటువంటి అప్పటి టిఆర్‌ఎస్ ప్రస్తుత బిఆర్‌ఎస్ పార్టీ అధినేత కెసిఆర్‌వారి ముఖ్యనాయకులు ప్రస్తుతం ఏమాత్రం జీర్ణించుకోలేని ఫలితాలను చూపించాయి ఈ అసెంబ్లీ ఎన్నికలు. ఇప్పటికైనా వాస్తవాన్ని జీర్ణించుకొని జనం సంక్షేమంకోసం మాత్రమే ఆలోచించే ప్రజాప్రతినిధులను సమాజం కోరుకుంటుంది. జనానికి ముఖ్యనాయకులైన ప్రజాప్రతినిధులకు ప్రజలకు మధ్య ఉండే భజనపరులను కాదు.

-సింగోజు మురళీకృష్ణ, సిద్దిపేట

## ప్రతి పంచాయతీలో బడి

నిరుపేద విద్యార్థులకు విద్యదూరం కాకుండా ప్రతి పంచాయతీలో బడి ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడం అభినందనీయం. తగినంత మంది విద్యార్థులు లేకపోవడం, ఏకోపాధ్యాయ పాఠశాలలుండడం, ఉపాధ్యాయఖాళీలు, ప్రైవేట్ పాఠశాలలప్రభావంతో పలుపంచాయతీల్లో గత రెండేళ్లుగా అనేక ప్రాథమిక పాఠశాలలు మూతపడ్డాయి. ఇలా మూతపడిన పాఠశాలలు ప్రతి మండలంలోనూ ఉన్నాయి. ముఖ్యమంత్రి తాజా ఆదేశాలతో పేద విద్యార్థులకు సర్కారు చదువులు అందుబాటులోకి రానుండడం సంతోషకరం. డిఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తే తిరిగి తెరుచుకోనున్నపాఠశాలలువిద్యార్థులతో కళకళలాడుతాయి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## ఉచిత పథకాలను దుర్వినియోగపరుచొద్దు

ఉచిత పథకాలు అనేవిప్రజలను దృష్టిలోఉంచుకొని అందరికీ మంచి చేసేలాఉండాలి.కానీ ఉచిత టికెట్టు పథకంతో ఆర్టీసీకి ఎలాంటి లాభం లేకపోగా ప్రయాణికుల రద్దీ పెరగడం ప్రజల్లో కల్లోలాలకి కారణమై విద్యార్థులకి తీవ్ర సమస్యగా మారింది. ఉచిత టికెట్టు పథకాన్ని విద్యార్థులకు మాత్రమే అమలు చేయాలి.

-కాల్వ నిఖిత, సిద్దిపేట

## తప్పు సరిదిద్దిన సుప్రీం

గుజరాత్ అల్లర్లలో నిండు గర్భిణి బిల్కిస్ బానోని అత్యాచారం చేసి,వారి బంధువుల్ని హత్యచేసిన కేసులో యావజ్జీవ శిక్షపడిన 11 మంది నేరస్తులను జైలు నుండి ముందే విడుదల చేసిన గుజరాత్ ప్రభుత్వం నిర్ణయాన్ని కొట్టివేస్తూ వారిని మళ్లీ జైలుకి పంపమని సుప్రీం తీర్పు నివ్వడం మంచి పరిణామం. న్యాయస్థానం పట్ల, చట్టం పట్ల బాధితురాలిలోనే కాకుండా ప్రజల్లో విశ్వాసం నింపే మంచి తీర్పు. ప్రస్తుత నిబంధనల మేరకు అత్యాచారం, హత్య కేసుల్లో యావజ్జీవ శిక్ష పడే ఖైదీలకు ఇలా క్షమాభిక్ష శిక్ష తగ్గింపు కోసం అడిగే అవకాశం లేదు. అందుకనే వారు 1992 నుండి 2014 వరకు అమలవుతున్న నిబంధనల మేరకు శిక్షతగ్గించమని కోరడం,వెంటనే గంపగుత్తుగా గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం సరేననడం, కేంద్రం కూడా ఆమోదం తెలపడం జరిగిపోయింది.2022లో ఈఉదంతం అందరికీ తీవ్ర అన్యాయంఅనిపించింది.ఇప్పుడా నిర్ణయాన్ని సుప్రీం కొట్టివేయడం, జరిగిన తప్పును సరిదిద్దే చర్య.

-డా.డి.వి.జి.శంకరరావు, విజయనగరం

## స్థానిక సంస్థలను బలోపేతం చేయాలి!

భారతదేశంలో స్థానికసంస్థలకు ఒక ప్రత్యేకస్థానం ఉంది. దేశానికి వెన్నుముక గ్రామాలు అని మనకీ తెలుసు. మరీ అలాంటి గ్రామాలు అభివృద్ధిచెందితేనే దేశం అభివృద్ధి పథంలో ముందుకుపోతుంది. సరిగ్గా కనీస సరైనసౌకర్యాలు లేని గ్రామాలు, అభివృద్ధికి ఆమడ దూరంలో ఎన్నో ఉన్నాయి. మరీ అలాంటి వాటి కోసం మన ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలి. భారత రాజ్యాంగంలో స్థానిక సంస్థలను గురించి అధికరణ 73,74లు వివరిస్తాయి. స్థానిక సంస్థలను పాలన ఒక ప్రత్యేక కోణంలో ఉంటాయి. అర్హతలు జోడించాలి. స్థానిక సంస్థలలో సర్పంచ్ దగ్గర నుండి జిల్లాస్థాయి వరకు పోటీ చేసే ప్రతి ఒక్కరికీ కనీస అర్హత ఉండే విధంగా చూడాలి.

-కిరణ్ ఫిషర్, హైదరాబాద్

## రోడ్లు బాగు చేయండి

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. దీనికి ప్రధాన కారణం రాష్ట్రంలో ఎక్కడ చూసినా రోడ్లు గుంతలుపడి ఉండటమే. ద్విచక్ర వాహనదారులు, ఆటో ప్రయాణికులు ప్రమాదాలకు గురవుతున్నారు.ప్రజల ప్రాణాలు గాల్లోకలిసిపోతున్నా ఏమాత్రం స్పందించ డంలేదు. ప్రభుత్వం స్పందించి త్వరితగతిన రోడ్డు పునర్నిర్మాణ పనులు చేపట్టాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# 'మత్తు రాబడి' కోసం భద్రతకు నీళ్లు!

**మద్యం వాడకం ఈ ప్రమాదాలను బాగాపెంచుతున్నది.ఎలాగో మద్యనిషేధాన్ని అమలుచేయలేని పాలకులు మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచుకునేందుకు ఎక్కడపడితే అక్కడ షాపులకు అనుమతి ఇస్తున్నారు. రహదారులవెంట ఉన్న మద్యంషాపులు వాహన డ్రైవర్లను మత్తులో ముంచుతున్నాయి. మద్యంద్వారా జరుగుతున్న ఈ అనర్థాన్ని పాలకులు గుర్తించడంలేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలను లెక్కలోకి తీసుకోవడంలేదు.ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి.**

దామెర్ల సాయిబాబ


దేశంలో రహదారులు రక్తసిక్తం అవుతున్నాయి. ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి క్షేమంగా ఇంటికి వచ్చే ది గ్యారంటీ లేని అభద్రతాభావం రోజురోజుకు పెరిగిపోతు న్నది. ఏ నిమిషానికి ఏమి జరుగునో అన్నట్లు ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొచ్చి ప్రాణాలుపోతాయో నన్న భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.అన్నెం,పున్నెం ఎరుగనివేలాది మంది అమాయకులు రోడ్డు ప్రమాదాలకు బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తున్నారు. ఒకరు కాదు, ఇద్దరుకాదు ఒకరోజు కాదు, రెండు రోజులు కాదు యేటా వేలాదిమంది అసువులు బాస్తున్నారు. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే 2001 నుంచి 2020 వరకు 96 లక్షల 62 వేల రోడ్డుప్రమాదాలు చోటుచేసుకుంటే 23లక్షల 25వేల మందికిపైగా మృత్యువాతపడినట్లు అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రులైనవారి సంఖ్య కోట్లలో ఉండొచ్చు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో 29వేల ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. అంతేకాదు ప్రమాదాలకు గురై ప్రాణాపాయస్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదిలిన వారెందరో ఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైన ప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఆర్థికంగా భారీనష్టం జరుగుతున్నది. దేశంలో 2019లో జరిగిన రోడ్డు ప్రమాదాల కారణంగా దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు భాష్ ఇండియా అధ్యయనంలో వెల్లడైంది. ఇది దేశ జిడిపిలో 1.3శాతమని పేర్కొన్నారు.ఇక దేశంలోనే రెండు తెలుగు రాష్ట్రాలు ఈ ప్రమాదాల్లో అగ్రస్థానంలో ఉన్నాయని చెప్పొచ్చు. గతవారంలో మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ చౌరస్తాలో జరిగిన ప్రమాదంలో ఏకంగా ఆరుగురు అక్కడికక్కడే మరణించగా మరో నలుగురు తీవ్రంగా గాయపడిఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అంతకుముం దు నల్గొండ జిల్లాలో దట్టంగా కమ్ముకున్న పొగమంచు కారణంగా జరిగిన పలు ప్రమాదాల్లో ఒకేరోజు ఆరుగురుపైగా మరణించారు. వికారాబాద్ పరిసరప్రాంతాల్లో జరిగిన ప్రమాదంలో మంచు కారణంగా దారి కన్పించక ఏకంగా కారు చెరువులోకి దూసుకువెళ్లింది. అందులో ఉన్న ముగ్గురిలో ఒకరు మృతిచెందగా మరొకరు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. మితిమీరిన వేగంతోపాటు మద్యంమత్తులో కూడా ఈ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.గత నెలలోజరిగిన ప్రమాదాల్లో మొత్తం కుటుంబమే తుడుచుపెట్టుకుపోయింది. కొన్నిసార్లు కారు వేగం 120 కిలోమీటర్లకుపైగా ఉండడంతో బెలూన్‌లు తెరుచుకున్నా ఫలితం లేకుండాపోతున్నది. ఇలా నిత్యం రోడ్లురక్తసిక్తం అవుతున్నాయి.అసలు పోలీసు రికార్డుల్లోకి రాని మరణాలు ఎన్నిఉన్నాయో చెప్పలేం. ఈ చనిపోయిన వారిలో అధికశాతం 18ఏళ్ల నుంచి 30యేళ్ల వయసు ఉన్నవారే.సంపాదన చేస్తున్న భర్తో, కుమార్తో, చేతికి అంది వస్తున్న కుమారులను కోల్పోయిన ఆ కుటుంబాల పరిస్థితి ఒక్కసారి మనసుపెట్టి పెద్దలు ఆలోచించాలి. ఒకటి, రెండు కుటుంబాలుకాదు.దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు వీధిన పడుతున్నాయి. వారి పరిస్థితి ఎలాఉంటుందో ఒక్కసారి ఆ కుటుంబ సభ్యుల విషాదగాథలు వింటుంటే ద్రవించనిహృదయం ఉండదు. ప్రకృతి బీభత్సంతో వంద, రెండువందల మంది అసువులు బాస్తే భూమి ఆకాశం దద్దరిల్లేటట్లు కేకలు వేసే నాయకులు ఈప్రమాదాల్లో ఇంతపెద్ద ఎత్తున మరణించిన, మరణిస్తున్న వారి గురించి ఏమాత్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం.ప్రకృతి బీభత్సానికి గురవుతున్నవారిని ఆదుకోవద్దని చెప్పడంలేదు.ఆపన్నహస్తం అందివ్వొద్దని అనడం లేదు. యేటా వేలాది మంది రోడ్డు ప్రమాదంలో అసువులు బాస్తుంటే పట్టించుకోకపోవడం క్షంతవ్యం కాదు. ఈ ప్రమాదాల గురించి పాలకులకు తెలియందికాదు.ప్రముఖులు ఎవ రైనా చనిపోయినప్పుడు పెద్దఎత్తున ప్రాణనష్టం జరిగినప్పుడుప్రమాదాలను నివారిస్తామని బాధ్యులైనవారిపై చర్యలు తీసుకుంటామని భవిష్యత్తులో అవి జరగకుండా చూసుకుంటామని పెద్దపెద్ద ప్రకటనలు ఇవ్వడం, ఆతర్వాత మరిచిపోవడం సంప్రదాయంగా మారింది. విజయవాడలో రోడ్డు ప్రమాదంలో ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ముఖ్య కార్యదర్శి రాఘవేంద్రరావు మరణించినప్పుడు దాదాపురాష్ట్ర యంత్రాంగమంతా విజయవాడకు తరలివెళ్లింది. సమీక్షలు, సమావేశాలు చేశారు. అక్కడ నిర్ణయాలు తీసుకునేందుకు అంకురార్పణ జరిగింది. రోడ్డు భద్రతా సంస్థను ఏర్పాటు చేశారు. ఆ తర్వాత కొన్ని మార్పులు, చేర్పులతో మరింత పటిష్టంగా పర్యవేక్షించేందుకు పోలీసు డైరెక్టర్ జనరల్ హోదా కలిగిన అధికారిని ఆ విభాగానికి అధిపతిగా నియమించారు. రాష్ట్ర విభజన తర్వాత ఇద్దరు అధికారులను నియమిస్తున్నా పనిచేయకుండా కేవలం సంతకం పెట్టివెళ్లే పరిస్థితి కల్పించారు. కొన్నిసార్లు అయితే క్యాంప్‌క్లర్క్‌ను కూడా ఇవ్వకుండా మూలన కూర్చోబెట్టారు. వ్యక్తుల మీద కోపంతో వ్యవస్థను కూలదోశారనేందుకు ఇదొకప్రత్యక్ష ఉదాహరణ. తమకు నచ్చని, తమ మాటవినని అధికారులకు పనిష్మెంట్‌గా ఈ పోస్టుల్లో కూర్చోబెడుతున్నారు. సమర్థులుగా పేరుతెచ్చుకున్న ఎందరో అధికారులు రాష్ట్రాల్లో అధికారంలో పార్టీమార్పులు జరగగానే అలాంటి పోస్టులకు బదలీ చేస్తున్నారు.అధికారాలు ఉండవు. సిబ్బంది ఉండదు. అవసరం మేరకు వాహనాలు లేవు. అసలు అలాంటి విభాగం ఉందని కూడా తెలియని పరిస్థితులు ఏర్పడ్డాయి. రోడ్ సేఫ్టీ ఆథారిటీ ప్రమాదాల నివారణకు ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క చర్య తీసుకున్న దాఖలాలు లేవు. ముఖ్యమంత్రిగా రోశయ్య పదవీబాధ్యతలు సేకరించిన తర్వాత ఈ విషయంపై కొంత దృష్టి సారించారు.సచివాలయం ఇందుకు సంబంధించిన అన్ని శాఖలతో సమావేశం ఏర్పాటు చేశారు. కొన్ని ప్రతిపాదనలు కూడా వచ్చాయి. కానీ ఎవరికి వారు తమ అధికారాలకు ప్రధానంగా ఆదాయాలకు గండిపడుతుందేమోనన్నట్లుగా వ్యవహరించి ఎలాంటినిర్ణయాలు తీసుకోకుండా సమావేశాలను వాయిదా వేయించగలిగారు.కేంద్ర ప్రభుత్వం కూడా ఎన్నోసార్లు ప్రయత్నాలు చేసింది. 2005లో కేంద్ర కేబినెట్ కమిటీ సూచన మేరకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిర్వహణ అంశంపై ఎస్.సుందరం నేతృత్వంలో కమిటీని నియమించింది.దేశవ్యాప్తంగా ప్రమాదాలను సమగ్ర అధ్యయనం చేసిన కమిటీ 2007లో ఒక నివేదికను సమర్పించింది.ఆనాడే ఎనభైశాతం ప్రమాదాలు డ్రైవర్ల నిర్లక్ష్యం, మద్యం సేవించడంద్వారా జరుగుతున్నాయని ఆ నివేదికలో పేర్కొంది. చాలామంది డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు తెలియడం లేదని, కొన్ని రాష్ట్రాల్లో డ్రైవింగ్ లైసెన్సు జారీ ఒక పెద్ద ప్రహసనంగా మారిందని కనీసం సంతకం చేయలేనివారు లైసెన్సులు పొందుతున్నారని ఆ నివేదికలో వెల్లడించింది.ఆ తర్వాత కూడా ఎన్నోకమిటీలు వచ్చాయి. చట్టాల్లో కూడా కొన్నిమార్పులు చేశారు. నిబంధనలను రూపొందించారు. భారీగా జరిమానాలు వేస్తున్నారు. అయినా అవేమీ ఈ ప్రమాదాలను ఆపలేకపోతున్నాయి.చట్టాల్లో ఉన్న లొసుగులను ఉపయోగించుకుంటున్నారు. వీటన్నింటి కంటే మించి మద్యం వాడకం ఈ ప్రమాదాలను బాగా పెంచుతున్నది. ఎలాగో మద్యనిషేధాన్ని అమలుచేయలేని పాలకులు మద్యం ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచుకునేందుకు ఎక్కడపడితే అక్కడ షాపులకు అనుమతి ఇస్తున్నారు. రహదారుల వెంట ఉన్న మద్యంషాపులు వాహనడ్రైవర్లను మత్తులో ముంచుతున్నాయి. మద్యంద్వారా జరుగుతున్న ఈ అనర్థాన్ని పాల కులు గుర్తించడంలేదు. గుర్తించినా మహాప్రసాదంగా మారిన మద్యాదాయం ముందు ఈ ప్రాణాలను లెక్కలోకి తీసుకోవ డం లేదు. ఫలితంగా లక్షలాది కుటుంబాలు ఆత్మీయులను కోల్పోయి తల్లడిల్లిపోతున్నాయి. లక్షల సంఖ్యలో అంగవైకల్యంతో జీవనాధారం కోల్పోయి జీవచ్ఛవాలుగా బతుకులు ఈడుస్తున్నారు. ప్రమాదాల్లో మృతిచెందిన వారి శవాలను తీసుకువెళ్లి కుటుంబ సభ్యులు కడసారి చూసుకునే అవకాశం కల్పించడానికి ఆర్థికస్తోమత లేక సంఘటనా స్థలంలోనే ఖననం చేసి వెళ్తున్న ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కళ్లు తెరవాలి. ఈ మారణహోమాన్ని ఆపాలి. ప్రధానంగా మద్యం సేవించో, లేక అలక్ష్యంతోనో వాహనాలు నడిపి ఎంత మందిని చంపినా జరిమానా చెల్లిస్తే సరిపోతుందనే భావన పోగొట్టాలి. కొన్ని పాశ్చాత్య దేశాల్లాగా మరణాలకు కారణమైన వాహనచోదకులు జీవితంలో స్టీరింగ్ పట్టకుండా పటిష్టమైన చట్టానికి రూపకల్పన చేయాలి. ●

## ఒక్క మాట

# పరిశోధన పత్రాలలో నైతికత తగ్గుతున్నదా!

డా.యం.సురేష్

దేశంలో తొంభైశాతం పైగా అకడమిక్ ప్రచురణలు తస్కరించబడినవి, నాసిరకంగా ఉండడం, వీటిపైనయూజిసి, ఎఐసిటిఇ, ఎన్ఎంసి సంస్థల నియంత్రణ లేకపోవడం వల్ల బ్రోకర్లకు, నకిలీ ప్రచురణ సంస్థలు దొంగ ప్రచురణలు అంతులేకుండాపోయింది. స్కోపస్ ఇండెక్స్ చేసిన జర్నల్స్‌లో నాసిరకం కల్పిత పరిశోధనా పత్రాలను అనైతికంగా ప్రచురించడం తీవ్రమైన ఆందోళన కలిగిస్తుంది. ఇటువంటి పద్ధతులు అకడమిక్ పబ్లిషింగ్ సిస్టమ్ సమగ్రతను దెబ్బతీస్తాయి. శాస్త్రీయ పరిశోధన ప్రజల విశ్వాసాన్ని దెబ్బ తీస్తాయి. పరిశోధకులు సంస్థల విశ్వసనీయతకు దీర్ఘకాలిక పరిణామాలను కలిగిస్తాయి. ఈసమస్య భారతదేశంలో మాత్రమే కాదు. ప్రపంచవ్యాప్తంగా గమనించబడింది. ఎందుకంటే దోపిడీ ప్రచురణ పద్ధతులు సమాజంలో సవాల్‌గా మారాయి. నకిలీ వెబ్‌సైట్‌ల సృష్టి, రచయితల విక్రయం మధ్యవర్తుల ప్రమేయం, దోపిడీ ప్రచురణ పద్ధతులకు సంబంధించిన పెద్ద తలనొప్పిగా మారింది. ఇటువంటి పద్ధతులు అకడమిక్ పబ్లి షింగ్ నాణ్యత, విశ్వసనీయతను రాజీ చేయడమే కాకుండా డబ్బు కోసం పరిశోధకులను దోపిడీ చేస్తాయి. చట్టబద్ధమైన జర్నల్స్ అనుకరించే నకిలీ వెబ్‌సైట్‌లను సృష్టించడం మోస పూరిత పద్ధతి. పరిశోధకులు తమ పనిని తెలియకుండానే ఈ మోసపూరిత ప్లాట్‌ఫారమ్‌లకు సమర్పించవచ్చు. కంటెంట్ సరైన ఆపాదింపు లేకుండా ఉపయోగించబడవచ్చు. ఇది పరిశోధనను బలహీనపరచడమే కాకుండా నైతిక చట్టపరమైన సమస్యలకు కూడా దారితీస్తుంది. నిజమైన పరిశోధన విలువ తగ్గించబడవచ్చు. అకడమిక్ జర్నల్స్ విశ్వసనీయత తీవ్రంగా ప్రభావితమవుతుంది. క్లయింట్‌ల తరపున మొత్తం పరిశోధనా పత్రాలను రూపొందించడానికి ఘోస్ట్‌రైటర్‌లను ఉపయోగించడం ఒక రకమైన విద్యాపరమైన దుష్ప్రవర్తన. ఇది పరిశోధనలో రచయిత, పారదర్శకత జవాబుదారీ సూత్రాలను బలహీనపరుస్తుంది.వ్యక్తులు,రచయితలు జర్నల్స్ మధ్య మధ్యవర్తులుగా వ్యవహరిస్తారు. డబ్బుకోసం పేపర్ ప్రచురణను సులభతరం చేస్తారు.దోపిడీ ప్రచురణ పర్యావరణ వ్యవస్థకు దోహదం చేస్తారు. ఈ మధ్యవర్తిత్వం తరచుగా పరిశోధకు



లను దోపిడీ చేసే ప్రచురించిన కంటెంట్ నాణ్యతను దెబ్బతీసే ఆర్థిక లావాదేవీలను కలిగి ఉంటుంది. పిల్లలు కలగని వారికి అద్దె గర్భాలు ఉన్నట్లు అకడమిక్ స్కోర్ పెంచుకోవడానికి సరోగసి రీసెర్చ్ ఉంది. ప్రొఫెసర్లు, ప్రిన్సిపాల్, డైరెక్టర్‌గా నియామకానికి కొంత అకడమిక్ పర్ఫామెన్స్ ఇండికేటర్లు ఉంటాయి. ఈమార్కులు రావడానికి అధ్యాపక బృందం బ్రోకర్లను నమ్ముకొని నకిలీ పత్రాలకు వేలకువేలు సమర్పించుకొని విశ్వవిద్యాలయాల్లో రాటిఫికేషన్ పేరుతోసఫలీకృతులవుతారు. యూనిఅనైతిక ప్రచురణ పద్ధతులతో కలిగే నష్టాల గురించి పరిశోధకులకు అవగాహన కల్పించాలి. తెలియని జర్నల్స్‌లకు పనిని సమర్పించడం గురించి జాగ్రత్తగా ఉండటం, త్వరిత, హామీతో కూడిన ప్రచురణకు హామీ ఇచ్చే మధ్యవర్తులను నివారించడం వంటివి ఇందులో ఉన్నాయి.రచయితలు తమ పనిని పారదర్శకమైన, కఠినమైన పీర్, రివ్యూ ప్రక్రియతో ప్రసిద్ధ పత్రికలకు సమర్పించడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. అక్రిడిటేషన్ సంస్థలు, ఇండెక్సింగ్ సేవలు పత్రికల విశ్వసనీయ తను స్థాపించడంలో నిర్వహించడంలో పాత్ర పోషిస్తాయి. కఠినమైన నైతిక మార్గదర్శకాలు, పారదర్శక సంపాదకీయ ప్రక్రియలకు కట్టుబడి ఉండాలి. పీర్-రివ్యూ విధానాలు,సంపాదకీయ ప్రమాణాలగురించి స్పష్టమైన కమ్యూనికేషన్ రచయితలు,పాఠకుల మధ్య నమ్మకాన్ని పెంపొందించడంలో సహాయపడుతుంది. నకిలీ వెబసైట్‌లను సృష్టించడం, రచయితలను విక్రయించడం లేదా ఘోస్ట్ రైటింగ్‌ను సులభతరం చేయడం వంటి మోసపూరిత పద్ధతుల్లో నిమగ్నమై ఉన్న సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను మూసివేయడానికి, వ్యక్తులను జవాబుదారీగా ఉంచడానికి అధికారులు చర్యలు తీసుకోవచ్చు. నాణ్యత లేని లేదా కల్పిత పరిశోధనల వ్యాప్తిశాస్త్రీయ సమాజాన్ని ప్రజలను తప్పుదారి పట్టించగలదు. రాజీపడిన పీర్ రివ్యూబోర్డుల ప్రమేయం,నాసిరకం పేపర్ల ప్రచురణ ఈ జర్నల్స్‌తో అను బంధించబడిన చట్టబద్ధమైన పత్రికలు, పరిశోధకుల ప్రతిష్టను దెబ్బతీస్తుంది. ఇటువంటి పద్ధతులు భారతీయ పరిశోధకులు సంస్థల ప్రపంచ అవగాహనను ప్రభావితం చేస్తాయి. మోస పూరితమైన పరిశోధనలు ప్రచారం చేయబడినప్పుడు సైన్స్ సంస్థలపై ప్రజల విశ్వాసం క్షీణిస్తుంది. ఇది శాస్త్రీయ ప్రక్రియపై విశ్వాసం కోల్పోయేలా చేస్తుంది. విద్యాసంస్థలు అనైతిక ప్రచురణ పద్ధతులను గుర్తించడంలో, అరికట్టడంలో అప్రమత్తంగా ఉండాలి. ●

# రానున్న ఓట్ల పండుగలో రాజెవరో, బంటెవరో?

బుగ్గన మధుసూదన రెడ్డి

మరో మూడు నెలల్లో రానున్నది ఓట్ల పండుగ. ఈ పండుగకు దిశ, నిర్దేశం చేసేది మాత్రం ముమ్మాటికీ ఓటరు దేవుళ్లే. ఎందుకంటే వారు ఏ పార్టీ వారివైపు ఓట్ల వర్షం, సునామి సృష్టిస్తారో అంతిమంగా వారే విజేతలు. అయితే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానంగా వైఎస్సార్సీపీ పార్టీ, టిడిపి మధ్యనే ప్రధాన పోరు జరగబోతున్న విషయం మనందరికి బాగా విదితమే.ఒకవైపు వైఎస్సార్సీపీ పార్టీ ఒంటరిగా ఎలక్షన్ల రణరంగంలోకి దిగుతుండగా, మరో వైపు టిడిపి పార్టీ మాత్రం జనసేనతో పొత్తుపెట్టుకొని మరీ ఓటరు దేవుళ్ల పాల్గొనే ఈ యుద్ధక్షేత్రంలోకి అడుగిడబోతున్నది. మరీ ఈరెండు పార్టీలమధ్య జరిగే మహా సంగ్రామంలో రాజు ఎవరో బంటు ఎవరో నిర్ణయించేది మాత్రం కచ్చితంగా మన ఓటరు మహాశయులే. అయితే అతి త్వరలో రాబోయే ఈ2024అసెంబ్లీ ఎలక్షన్స్‌లో మాత్రం ఇరుపార్టీల వారు గెలుపు మాది అంటే మాది అని ఢంకా బజాయించి చెబుతున్నారు. అందులో భాగంగా ప్రస్తుత మనఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఎం వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలోని వైఎస్సార్సీపి పార్టీవారు తాము ఎలక్షన్ల ముందు ఇచ్చిన అన్నిహామీలను తు.చ తప్పకుండా అమలు చేశాము కాబట్టి నూటికి 90భాగాలు తమకే అశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలసంపూర్ణ మద్దతు, అన్ని కులాల, మతాల, వర్గాల వారి తోడ్పాటు తమకే ఉంది అని వైఎస్సార్సీపీ పార్టీ వారు ఎనలేని ధీమా వ్యక్తం చేస్తుండగా, మరోవైపు టిడిపి పార్టీవారు సైతం అధికార పార్టీ వారిపై ఉన్న కొద్దో గొప్పో వ్యతిరేకత, ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీ టిఆర్ఎస్ చావుదెబ్బ తిన్న విషయాన్ని దృష్టిలోపెట్టుకొని ఆరాష్ట్రంలో లాగే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ప్రజలు మార్పు కోరుతున్నారు. కాబట్టి మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని టిడిపిపార్టీ అధికారంలోకి రావడం అని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆశల, ఊహల పల్లకిలో సేద తీరుతున్నారు. పవలిస్తున్నారు. అదే విధంగా 'ఆలు లేదు చూలు లేదు అల్లుడేమో సోమలింగం' అన్న తరహాలో గత అసెంబ్లీ ఎలక్షన్స్‌లో ఎంతమాత్రం ప్రభావం చూపకపోయినా జనసేన పార్టీ సైతం ఈసారి టిడిపి పార్టీతో పొత్తు పెట్టుకొని ఏదో సాధించి తీరతాం అని అను



కుంటున్నారు. అయితే ప్రజానాడిని పసిగట్టడం అంత తేలికైనా విషయం కాదని ఇరు పార్టీల వారికిదాదాపు తెలిసిన జగమెరిగిన సత్యం కూడా. అయితే అన్నింటికి మించి ఇరు పార్టీల వారు అతి త్వరలో రాబోయే అసెంబ్లీ ఎలక్షన్‌సమయంలో ఓటరు దేవుళ్ల శరణువేడాలంటే మాత్రం డబ్బును, పైసలను, మంచినీళ్ల ప్రాయంగా ఖర్చుపెట్టి తీరాల్సిందే. అయితే ఇక్కడ అందరూ ఓటర్లు పైసలు తీసుకొని ఓట్లు వేస్తారు అనికాదు. గత 20 సంవత్సరాలుగా మనం చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ వారైనా ఎలక్షన్స్‌లో పెట్టేఖర్చు మాత్రం వందల కోట్ల మీదే ఉంటుంది అనేమాట జగమెరిగిన సత్యం.అంటే ఈ ఎలక్షన్ల యుద్ధక్షేత్రంలో అంతోఇంతో ప్రభావం చూపించేది కచ్చితంగా 'నోటు' అనే ఆయుధమే అనడంలో ఎలాంటి సందేహానికి తావులేదు. ఏదిఏమైనా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎలక్షన్ల పండుగ త్వరలో వస్తున్న నేపథ్యంలో యావత్తు రాష్ట్ర ప్రజలకు మాత్రం ఒక గొప్ప సందడే. ఎందుకంటే ఏ ఊర్లో చూసినా ముఖ్యంగా గ్రామాల్లో అయితే ఆయారచ్చబండల దగ్గర ఎలక్షన్ల గురించి ఇరు పార్టీల బలబాలాలు, విజయావకాశాల గురించి బత్కానీలు కొట్టడం, కాయ్ రాజా కాయ్ అంటూ పందెలకు సై అనడం ఇలా ఒక్కొక్కరు ఒక్కోతరహాలో కేవలం ఎలక్షన్ల ఫలితాల గురించే మాట,మంతి కలుపుతూ ఒక హంగామా సృష్టిస్తూ ఉంటారు. అయితే చూసేవారికి మాత్రం ఈ తంతు కార్యక్రమం తమాషాను, మజాను, ఎనలేని వినోదం ఇస్తూ ఉంటుంది అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. ఏమైనా ఈ మధ్యకాలంలో ఓటరు మహాశయులు బాగా పరిణతి చెంది, వివేకం కలిగిన వారై ఉండడంతో ఏ పార్టీ వారు కూడా ఓటరు దేవుళ్లను ఎలాంటి పరిస్థితుల్లో తక్కువ అంచనా వేయడానికి సంసిద్ధంగా లేరు. అయితే ఇరు పార్టీల వారు మాత్రం ఓటరు దేవుళ్లను ఆకర్షించడానికి ఎన్ని టక్కు టమార విద్యలు ఉపయోగిస్తారో లెక్కేలేదు. అదేమాదిరి ఈ ఎలక్షన్ల యుద్ధభూమిలో చావో, రేవో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.కాబట్టి ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలు మాత్రం తమ సర్వశక్తులు ఒడ్డి తమ తమ పార్టీలను విజయతీరాలకు చేర్చేందుకు మనసా, వాచ,కర్మణ ఒకగొప్ప భగీరథ ప్రయత్నం చేయడం మాత్రం తథ్యం. ఇందులో ఎలాంటి సందేహానికి తావులేదు.ఇరు పార్టీల భవిష్యత్ అంతా ఓటర్ల చేతుల్లోనే ఉంది. ఓటరు మహాశయులు ఏ పార్టీ వారిని నిలువునా ముంచుతారో ఏ పార్టీ వారిని ఒడ్డుకు చేర్చుతారో అంతా సస్పెన్స్. ఎవరు ఎన్ని చెప్పినా ఓటరు దేవుళ్ల తీర్పు మాత్రం ఎవ్వరికి ఊహకు కూడా అందని, కలలో, ఇలలో కూడా రాని విషయం అనే మాట పచ్చి యదార్థం. ●

# ఇస్రోకు ఇండియన్ ఆఫ్ ది ఇయర్ 2023 అవార్డు



ఇండియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకున్న ఇస్రో ప్రముఖులు

**శ్రీహరికోట (తడ), జనవరి 12 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ అసమానమైన పరాక్రమాన్ని దృఢత్వాన్ని ప్రదర్శించిన కారణంగా 2023కు ఇండియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డును అందుకుంది. 2023లో అత్యంత ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3 ప్రయోగం చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేయడంతో చరిత్ర సృష్టించడం, ఆదిత్య ఎల్1తో ఆశించిన లక్ష్యం సాధించడం కాకుండా కనీసం 190 ప్రైవేటు స్పేస్ స్టార్టప్‌లు అందుబాటులోకి రావడం వంటి గఘన విజయాలతో ఇస్రోకు ఈ అవార్డు దక్కింది. జాతీయ టివి ఛానల్ ఏర్పాటు చేసిన ఈ అవార్డును కేంద్ర శాస్త్ర సాంకేతికశాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అందజేశారు. 2023 సంవత్సరానికి గాను అత్యుత్తమ విజయం విభాగంలో ఇస్రోకు ఇండియన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు దక్కినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్, చంద్రయాన్-3 ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ పి.వీరముత్తువేల్‌లు న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఈ అవార్డును అందుకున్నట్లు శుక్రవారం ఇస్రో ప్రకటించింది. అంతరిక్ష పరిశోధనల సరిహద్దులను ముందుకు తీసుకురావడంలో ఇస్రో చేసిన విశేషమైన సహకారాన్ని ఈ అవార్డు గుర్తించింది. చంద్రయాన్-3 పూర్తిగా స్వదేశీ తయారీ మాత్రమే కాకుండా సుమారు రూ.600 పెట్టుబడితో ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో ప్రయోగించినట్లు జితేంద్రసింగ్ వెల్లడించారు. ఈ ప్రయోగాన్ని ఆదిత్య ఎల్1 ప్రయోగాలను దేశంలోని సామాన్య ప్రజలు కూడా ఆసక్తితో వీక్షించినట్లు పేర్కొన్నారు. పెద్దసంఖ్యలో మీడియా వారు సైతం ఈ ప్రయోగాల సమయంలో స్పందించారని, ఎన్నో కథనాలు ఇస్రోపై వచ్చాయన్నారు. వెయ్యి మందికి మీడియా వ్యక్తులు చంద్రయాన్-3 సాఫ్ట్ ల్యాండింగ్ సమయంలో వివిధ కేంద్రాలలో ఆ దృశ్యాలను వీక్షించినట్లు చెప్పారు. ఇటువంటి చారిత్రక అంతరిక్ష పరిశోధనలు విజయవంతం అవడం ఒక ఎత్తు అయితే, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చరిత్రలోనే ఏకంగా 190 ప్రైవేటు స్పేస్ స్టార్టప్‌కు మనకు అందుబాటులోకి వచ్చినట్లు చెప్పారు. నాలుగైదేళ్ల క్రితం ఇస్రోకు కేవలం ఒకే ఒక్క స్టార్టప్ ఉందని, అది ఇప్పుడు వెయ్యి కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు వచ్చే విధంగా 190 స్టార్టప్‌లకు పెరిగిందన్నారు. ముఖ్యంగా 2023 ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గణనీయంగా పెట్టుబడులు వచ్చినట్లు చెప్పారు. ఆర్థిక వనరులు, జ్ఞానవనరులు అన్నింటిలోను భారతదేశం అగ్రగామిగా నిలిచిందంటే అది శాస్త్రవేత్తల సమిష్టి కృషిగా అభివర్ణించారు. చంద్రయాన్-3, ఆదిత్య ఎల్1, స్టార్టప్‌ల రాకతో 2023 ఇస్రో విజయానికి సంబంధించిన త్రయంగా తాను చెప్పగలనని జితేంద్రసింగ్ ప్రశంసించారు.



## వాణిజ్య నౌకలకు రక్షణగా భారత్ యుద్ధ నౌకలు

**న్యూఢిల్లీ, జనవరి 12:** అరేబియా సముద్రంలో గత వారం హైజాక్‌కు గురైన నౌకలోని సిబ్బందిని భారత నావికా దళానికి చెందిన మెరైన్ కమాండోలు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి కాపాడారు. ఈ క్రమంలో ఆ ప్రాంతంలో సోమాలియా పైరెట్లను, డ్రోన్ దాడులను అడ్డుకునేందుకు భారత నావికాదళం ప్రత్యేక దృష్టిసారించింది. ఇందులో భాగంగా అరేబియా సముద్రం, ఏడెన్ గల్ఫ్ ప్రాంతంలో ఆరు నుంచి 10 ప్రధాన యుద్ధ నౌకలను మోహరించినట్లు సైనికాధికారులు శుక్రవారం వెల్లడించారు. సముద్రంలో ప్రతి కదలికను ఇవి నిశితంగా గమనిస్తున్నాయని, ఎలాంటి సమస్య ఉత్పన్నమైనా తక్షణం స్పందించే విధంగా సంసిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వాణిజ్య నౌకలను రక్షణగా ఇవి నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాయి. గత వారం 15 మంది భారతీయులు సహా 21 మంది సిబ్బంది ఉన్న ఎం.వి.లీలా నార్‌ఫోక్ నౌకను సోమాలియా పైరెట్లు హైజాక్ చేశారు. వెంటనే భారత నావికాదళం ఐఎన్ఎస్ చెన్నై డిస్ట్రాయర్ నౌకను, యుద్ధ విమానాన్ని రంగంలోకి దింపింది. నౌకలోకి మెరైన్ కమాండోలు ప్రవేశించి సిబ్బందిని కాపాడారు. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధానికి నిరసనగా ఎర్ర సముద్రంలో వాణిజ్య నౌకలే లక్ష్యంగా గత కొన్ని వారాలుగా హౌతీ రెబల్స్ దాడులు చేస్తున్నారు. వారికి మద్దతుగా కొందరు పైరెట్లు అరేబియా సముద్రంలో నౌకలను హైజాక్ చేస్తున్నారు. దీంతో వారిని కట్టడి చేసేందుకు అమెరికా, బ్రిటన్ సైన్యాలు శుక్రవారం హౌతీ రెబల్స్‌పై ప్రతీకార దాడులు నిర్వహించాయి. యెమెన్‌లో వారి అధీనంలో ఉన్న డజనుకుపైగా స్థావరాలపై బాంబుల వర్షం కురిపించాయి.



## మోడీ 11 రోజుల ప్రత్యేక అనుష్ఠానం

**న్యూఢిల్లీ,జనవరి 12:** అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో నేడు ప్రధాని మోడీ ప్రత్యేక సందేశం ఇచ్చారు. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవం సమీపిస్తోన్న తరుణంలో ఆ మహత్కార్యాన్ని వీక్షించేందుకు దేశమంతా ఎదురుచూస్తోంది. ఈ ప్రాణ ప్రతిష్టకు ఇంకా కొన్నిరోజులే మిగిలి ఉన్నందున శుక్రవారం ప్రధాని మోడీ ప్రత్యేక సందేశం ఇచ్చారు. ఈ రోజునుంచి తాను ప్రత్యేక అనుష్ఠానాన్ని అనుసరిస్తానని వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఆడియో సందేశం విడుదల చేశారు. దానిని తన అధికారిక యూట్యూబ్ ఛానల్‌లో పోస్టు చేశారు. ఈ మహోన్నత ఘట్టాన్ని కనులారా వీక్షించే అవకాశం కలగడం తన అదృష్టమని పేర్కొన్నారు. రామాలయ ప్రాణ ప్రతిష్ఠకు ఇంకా 11రోజులే మిగిలి ఉంది. ఈ ప్రారంభోత్సవానికి దేశప్రజల తరఫున ప్రతినిధిగా ఉండడం నాఅదృష్టం.దీనిని దృష్టిలో ఉంచుకొని 11రోజుల ప్రత్యేక ఆరాధన మొదలు పెడుతున్నాను.ప్రస్తుతం ఎంతో ఉద్వేగంతో ఉన్నారు.నా మనసులో తొలిసారి ఇలాంటి భావాలు మొదులుతున్నాయి. దేవుడి ఆశీస్సుల వల్లేకొన్ని వాస్తవ రూపం దాల్చుతాయి. ఈ ప్రారభోత్సవం ప్రపంచ వ్యాప్తంగా ఉన్న రామభక్తులందరికీ ఒక పవిత్ర సందర్భం అంటూ సందేశం ఇచ్చారు. జనవరి 12న ఛత్రపతి శివాజీ మాతృమూర్తి జయంతి. 'జిజియాబాయి గురించి తలచుకున్నప్పుడు నా తల్లి గుర్తుకువస్తుంది. ఆమె చరమాంకం వరకూ రాముడి సేవలోనే తరించింది 'అని మోడీ ఉద్వేగానికి గురయ్యారు. ప్రధాని తల్లి హీరబెన్ 99 ఏళ్ల వయసులో 2022లో కన్నుమూశారు.

## మాజీ ప్రేయసిని పెళ్లాడిన బ్రూనే యువరాజు

**బందర్‌సేరి బెగవాన్(బ్రూనై), జనవరి 12:** అత్యంత సంపన్నమైన రాజకుటుంబంనుంచి వచ్చిన యువరాజు ఆసియాలోనే మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్‌గా పేరున్న బ్రూనే యువరాజు తనప్రేయసిని వివాహమాడుతున్నాడు. ఒక సాధారణ యువతిని మెచ్చి పెళ్లికి సిద్ధం అయ్యాడు. యుద్ధవిమానాలు



నడపడం, స్పీడ్‌బోట్లలో ప్రయాణం, తరచూ అర్ధ నగ్నంగా ఛాతిప్రదర్శనతో ఇన్‌స్టారీల్ హీరోగా మారిన ఈ ఆసియా బ్యాచ్‌లర్ ఒకప్పటి తమ గర్ల్‌ఫ్రెండ్‌ను పెళ్లాడుతున్నాడు.

32 ఏళ్ల మాటీన్ 29 ఏళ్ల ప్రేయసిని పరిమిత ఆహూతులమధ్య రాజధాని బందర్‌సేరి బేగవాన్‌లోని ఒక మసీదులో వివాహం చేసుకున్నాడు. బ్రూనే సుల్తాన్ లలో పదో యువరాజుగాను, సుల్తాన్ హసనల్ బోల్కియా నాలుగో కుమారుడయిన మాటీన్ చమురు సంపన్న దేశం అయిన బ్రూనై సింహాసనంపైకి ఇంకా రాకపోయినా తరచూ వార్తల్లోకి వస్తూ ఒకవిధంగా బ్రూనై సామ్రాజ్యానికి బ్రాండ్ అంబాసిడర్‌గా మారాడు. రాజకుటుంబానికి ప్రజాసంబంధాలపరంగా ఒకస్థిరాస్థిగా మారిన మాటీన్ ఒకసామాన్య యువతి ఒకప్పటి గర్ల్‌ఫ్రెండ్‌ను వివాహమాడుతుండటం ఇపుడు మళ్లీ వార్తల్లోకి వచ్చింది.

బ్రూనై రాజకుటుంబం ఇప్పటికీ పలు కుంభకోణాలల్లో చిక్కుకుంది. అవి నీతి, పక్షపాతం అంటూ ఏళ్ల తరబడి ప్రపంచం నోట నానుతోంది.ఎటొచ్చీ ఇప్పటివరకూ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్‌గా కొనసాగిన మాటీన్ ఆకస్మికంగా వివాహం చేసుకోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. తన ప్రేయసి యాంగ్‌ములియా అనిషా రోష్నాను వివాహం చేసుకున్నట్లు తెలిపారు. బ్రూనై సమాజంలో ప్రిన్స్ మాటీన్ ఒక అంబాసిడర్‌గా మారాడని, నేటి యువతకు స్ఫూర్తిగా నిలిచినట్లు పలువురు ఇన్‌స్టా ఫాలోవర్లు వెల్లడించారు. ఐదు దశాబ్దాలపాటు సింహాసనంపై కొనసాగిన 77ఏళ్ల సుల్తాన్‌కూడా ఇపుడు సామాజికంగా సంబంధాలను పెంచుకుంటూ వస్తున్నారు. హాలీవుడ్ నటుడు టామ్ క్రూయిస్‌కంటే ఎక్కువమంది ఈ బ్రూనే యువరాజుఅంటే ఆసక్తి చూపిస్తారు. మొత్తం 2.50లక్షల లైకులు వచ్చాయి.



## ముంబై విమానాశ్రయంలో రూ.40కోట్ల కొకైన్ స్వాధీనం

**ముంబై, జనవరి 12:** ముంబై విమానాశ్రయంలో భారీగా కొకైన్ పట్టుబడింది. ఓ థాయ్ మహిళ నుంచి రూ. కోట్లు విలువ చేసే కొకైన్‌ను డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి.. కొకైన్ అక్రమ రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం మేరకు అడిస్ అబాబా నుంచి వచ్చిన 21 యేళ్ల థాయ్ మహిళను అధికారులు ముంబై విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. ఆమె సామాన్లను నిశితంగా పరిశీలించగా తెల్లటి పొడిలాంటి పదార్థాన్ని కలిగిన కొన్ని ప్యాకెట్లు ఆమె ట్రాలీబ్యాగ్‌లో బయటపడ్డాయి. వాటిని పరీక్షించగా కొకైన్ అని తేలింది. పట్టుబడిన కొకైన్ విలువ అంతర్జాతీయ మార్కెట్‌లో సుమారు రూ. 40 కోట్లుగా ఉంటుందని అంచనా. ఈమేరకు సదరు మహిళపై నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

## అయోధ్యకు ఉచిత రైలు ప్రయాణం: చత్తీస్‌గఢ్ ప్రభుత్వం కీలక నిర్ణయం

**రాయ్‌పూర్, జనవరి 12:** అయోధ్య ప్రారంభోత్సవం సందర్భంగా దేశంలోని వివిధ రాష్ట్రాలు వివిధ కార్యక్రమాలు చేపడుతున్నాయి. ఇప్పటికే అన్ని రాష్ట్రాల నుంచి అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి కానుకలు వెళ్లాయి. అయోధ్యలో రాముడు కొలువు దీరనున్న ఈ నెల 22వ తేదీన డ్రై డేగా పాటించాలని ఇప్పటికే కొన్ని రాష్ట్రాలు ఆదేశాలు జారీ చేశాయి. మరికొన్ని రాష్ట్రాల్లో విద్యాసంస్థలకు సెలవు కూడా ప్రకటించారు. ఇక దేశవ్యాప్తంగా ఆ రోజు ఇళ్లు, దేవాలయాల్లో దీపాలు వెలిగించాలని ప్రధాని నరేంద్రమోడీ, అయోధ్య ఆలయ అధికారులు సూచించారు. ఈ క్రమంలోనే తాజాగా చత్తీస్‌గఢ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చత్తీస్‌గఢ్ నుంచి అయోధ్యకు ఉచిత రైలు సదుపాయం కల్పించాలని నిర్ణయించింది. అయోధ్య శ్రీరాముడిని దర్శించుకోవాలనుకునే వారి కోసం వార్షిక ఉచిత రైలు ప్రయాణానికి సంబంధించిన పథకానికి చత్తీస్‌గఢ్ సర్కార్ ఆమోదం తెలిపింది. సిఎం విష్ణుదేవ్‌సాయి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఉచిత రైలు ప్రయాణ పథకం సాయంతో 20 వేల మందికిపైగా భక్తులు అయోధ్యలోని రామ మందిరాన్ని దర్శించుకోగలుతారని ముఖ్యమంత్రి వెల్లడించారు. అయితే ఈ పథకానికి అర్హులు కావాలంటే కొన్ని నిబంధనలు ఉన్నాయని పేర్కొన్నారు. 18 నుంచి 75 యేళ్ల వయసున్న వారు వైద్యపరంగా ఫిట్‌గా ఉన్నవారు ఈ పథకానికి అర్హులని సిఎం విష్ణుదేవ్‌సాయి తెలిపారు. అయితే మొదటి దశలో 55 యేళ్లు, ఆ పైబడిన వారిని ఎంపిక చేయనున్నారు. యాత్రికుల ఎంపిక కోసం ప్రతి జిల్లాలో కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీని



ఏర్పాటు చేస్తామని సిఎం చెప్పారు. ఈ ఉచిత అయోధ్య రైలు ప్రయాణ పథకాన్ని చత్తీస్‌గఢ్ టూరిజం బోర్డు నిర్వహిస్తుందని, అవసరమైన బడ్జెట్‌ను రాష్ట్ర పర్యాటక శాఖ అందిస్తుందని పేర్కొన్నారు.

## సిఇసి, ఇసి నియామకాల చట్టంపై కేంద్రానికి సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, జనవరి 12:** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సిఇసి), ఎన్నికల కమిషనర్ల నియామకం, వారి సర్వీసు నిబంధనలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన చట్టంపై స్టే విధించేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. ఈ చట్టాన్ని కొట్టేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను విచారించేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా నేతృత్వంలోని ధర్మాసనం అంగీకరించింది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఏప్రిల్‌లోగా సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది. పాత చట్టం ప్రకారం సిఇసి, ఇసిలను ప్రభుత్వ సిఫారసుల మేరకు రాష్ట్రపతి నియమించే వారు. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన చట్టం ప్రకారం ఇక నుంచి ఈ బాధ్యతలను సెర్చ్, ఎంపిక కమిటీలు నిర్వహించనున్నాయి.అయితే కొత్త చట్టం ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం నియంత్రించేలా ఉందనే విమర్శలు వ్యక్తమయ్యాయి. దీనిపై స్టే విధించాలని కాంగ్రెస్‌నేత జయ ఠాకూర్, కొత్త చట్టాన్ని రద్దు చేయాలని న్యాయవాది గోపాల్‌సింగ్ సహా పలువురు సుప్రీం కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. శుక్రవారం వీటిపై విచారణ జరిపిన న్యాయ స్థానం కేంద్ర ప్రభుత్వం వాదనలు వినకుండా స్టే విధించలేమని పిటిషనర్లకు స్పష్టం చేసింది.





## హిమాచల్ డిజిపి తొలగింపు ఉత్తర్వులను స్తంభింప చేసిన సుప్రీం

**న్యూఢిల్లీ, జనవరి 12:** హిమాచల్‌ప్రదేశ్ డిజిపి సంజయ్‌కుందును తొలగించాలంటూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు పక్కనపెట్టింది. ఒక వ్యాపారిపై అనుచిత ఒత్తిడి తెచ్చారని, తన భాగస్వాములనుంచి తనకు ప్రాణ హాని ఉందన్న ఫిర్యాదులపై డిజిపి ఏకపక్షంగా వ్యవహరించారని చెపుతూ ఆయన పదవిలో కొనసాగేందుకు నైతిక అర్హత లేదని వెంటనే ఆయన్ను తొలగించాలని హిమాచల్ హైకోర్టు తీర్పుచెప్పింది. దీనిపై డిజిపి సవాల్‌చేయడంతో సుప్రీం బెంచ్ చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ అధ్యక్షతన ఉత్తర్వులు జారీచేసింది. జనవరి తొమ్మిదవ తేదీ హిమాచల్ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను డిస్మిస్ చేయాలని, అంతకుముందు ఇచ్చిన మార్గదర్శకాలను కూడా రద్దుచేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేసారు. ఈదశలో హైకోర్టు ఉత్తర్వులు అమలుచేయడం సాంప్రదాయంకాదని, కుందును డిజిపి పోస్టునుంచి తప్పించాలని జారీచేసిన ఉత్తర్వులు పక్కన పెడుతున్నట్లు ప్రకటించారు. హైకోర్టు ఉత్తర్వులు ఈతరుణంలో అమలు చేయడం మంచి పద్ధతి కాదని, ఇప్పటికే కేసులో సిట్ ఏర్పాటు అయిందని, సిట్‌పైనా ఒత్తిడి తెచ్చే అవకాశం ఉన్నందున తొలగించాలని చేసిన డిమాండ్‌కు ఆధారాలు లేవని అభిప్రాయపడింది. రాష్ట్రప్రభుత్వం వెంటనే సిట్ ఏర్పాటు చేయాలని బెంచ్ ఆదేశించింది. అలాగే కాంగ్రా ఎస్‌పి శాలిని అగ్నిహోత్రిని కూడా ఇలాగే పదవినుంచి తప్పించాలని ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఆమె దాఖలు చేసిన అప్పీలును సుప్రీం తోసిపుచ్చింది. అయితే వారిని ఆస్థానాల నుంచి బదలి చేయాలని కోరింది. దీనివల్ల సిట్ దర్యాప్తునకు ఆటంకాలుండవని తేల్చారు.అలాగే సిబిఐ దర్యాప్తు చేయాలన్న వాదనను కూడా తోసిపుచ్చారు. ఇద్దరు అధికారుల నైతికతను ప్రశ్నించలేమన్నారు. అయితే హైకోర్టు మాత్రం డిజిపి తన అధికారంతో వివాదం పరిష్కరించుకోవాలని సూచించారని, ఆయన అధికారం దుర్వినియోగం చేసారని వాదించింది. కాంగ్రా ఎస్‌పి అగ్నిహోత్రి తన హోదాను దుర్వినియోగంచేసారని ప్రాథమిక ఆధారాలున్నట్లు తెలిపింది. ఈనెల 3వ తేదీ టాప్ కోర్టు రాష్ట్రప్రభుత్వం డిజిపి తొలగింపు ఉత్తర్వులపై స్టే విధించింది. డిజిపి వెంటనే రీకాల్ పిటిషన్‌ను హైకోర్టులోదాఖలుచేయాలని సూచించింది.



## సిక్కింలో పోటీ లేకుండానే రాజ్యసభకు బిజెపి అభ్యర్థి

**గ్యాంగ్‌టక్, జనవరి 12:** సిక్కింలో ఉన్న ఏకైక రాజ్యసభ స్థానంనుంచి ఎలాంటిపోటీలేకుండా బిజెపి అభ్యర్థి ఎంపికయానయరు. పాకానయంగ్ జిల్లాలోని గ్నాతాంగ్ మాచాంగ్ స్థానంనుంచి ఎరమ్మెల్యేగా ఉన్న లేప్చా రాజ్యసభ స్థానంలో పోటీలేకుండా ఎన్నికయ్యారు. ఆయన అభ్యర్థిత్వాన్ని అధికారంలోని ఎస్కెఎం బలపరిచింది. నామినేషన్ వేయడం కూడా లేప్చా ఒక్కరే దాఖలుచేసారు. రిటర్నింగ్ అధికారి లలిత్‌కుమార్ గురుంగ్ చేతులమీదుగా దోర్జీ త్సెరింగ్ లేప్చా ఎన్నికైనట్లు ధృవపత్రం కూడా తీసుకున్నారు. సిక్కిం రాజ్యసభ సభ్యుడిగా లేప్చా ఎస్‌డిఎఫ్‌కు చెందిన హీసే లాచుంగ్‌పా స్థానంలో



వస్తున్నారు. హీసే పదవీకాలం వచ్చేనెల 23వ తేదీతో ముగుస్తోంది. 32 మంది సభ్యులున్న సిక్కిం అసెంబ్లీలో ఎస్కెఎంకు 19 మంది, బిజెపికి 12 మంది ఎస్డీఎఫ్‌కు కేవలం ఒకే ఒక్కరున్నారు. గత అసెంబ్లీఎన్నికల్లో బిజెపి ఒక్క సీటును కూడా గెలవలేదు. ఎస్కెఎం అధికారం చేపట్టింది. లేప్చా మొత్తం తొమ్మినమది మంది ఎమ్మెల్యేలతో కలిసి ఎస్‌డిఎఫ్‌నుంచి బిజెపికి మారారు. దీనితోసిక్కింలో రెండో అతిపెద్దపార్టీగా బిజెపి అవతరించింది. బిజెపి ఎన్నికల్లో రెండుస్థానాలు గెలవడంతో మొత్తం సంఖ్య 12కి పెరిగింది. హిమాలయ రాష్ట్రంలో బిజెపికి బూస్ట్ ఇచ్చిన లేప్చాను ప్రోత్సహించే లక్ష్యంతోనే ఆయనకు రాజ్యసభ టికెట్‌ఇచ్చింది. ఒక జాతీయ పార్టీనుంచి రెండో ఎంపిగా లేప్చా రికార్డుల కెక్కారు. కాంగ్రెస్ నేత కర్మా తోప్డెన్ రాష్ట్రం తరఫున 1988నుంచి 1994వరకూ రాజ్యసభలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారు.

## 'బిల్కిస్ బానో కేసులో అప్పుడే న్యాయం'



**అహ్మదాబాద్, జనవరి 12:** బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం. ఆమె కుటుంబసభ్యుల హత్య కేసులో 11మంది దోషుల శిక్షా కాలం తగ్గింపుని రద్దు చేస్తూ ఇటీవల సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించిన విషయం విదితమే. దీనిపై ఈ కేసులో ఏకైక ప్రత్యక్ష సాక్షి స్పందించారు. 2002లో గోద్రా రైలు దహనకాండ అనంతరం గుజరాత్‌లో అల్లర్లు జరిగినప్పుడు ఈ ఘటన చోటుచేసుకుంది. బిల్కిస్ బానో కుటుంబానాకి చెందిన ఏడుగురిని దుండగులు హత్య చేశారు. ఐదు నెలల గర్భిణిగా ఉన్న బానోపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. అప్పుడు ఈ ప్రత్యక్ష సాక్షి వయసు ఏడేళ్లు. ఇప్పుడు 28 సంవత్సరాలు. 'నా వాళ్లను కళ్ల ముందే చంపడం చూసి, ఎంతో వేదనకు గురయ్యాను. ఆ రోజు మృతి చెందిన 14 మందిలో నా తల్లి, సోదరి ఉన్నారు. ఇన్నేళ్లు గడిచినా, ఆ ఘోరు ఘటన నన్ను వెంటాడుతూనే ఉంది. అది గుర్తొస్తే ఇప్పటికీ ఉలిక్కిపడి లేస్తుంటాను. ఆ దోషుల్ని విడుదల చేసిన రోజున చాలా బాధేసింది. కానీ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కాస్త ఊరటనిచ్చింది. వారిని ఉరితీయాలి లేకపోతే జీవితాంతం జైల్లో ఉంచాలి. అప్పుడే న్యాయం జరిగినట్లు'అని ఆ సాక్షి అన్నారు. ఆ ఘటనలో 17మందిపై దాడి చేయగా, 14 మంది మృతి చెందారు. బిల్కిస్ బానో, ఈ సాక్షి, మరో నాలు గేళ్ల చిన్నారి ప్రాణాలతో బయటపడ్డారు. అలాగే విచారణ సందర్భంగా అతడు 11మంది దోషుల్లో నలుగురిని గుర్తించాడు. ఈ కేసులో దోషులకు 2022లో గుజరాత్ ప్రభుత్వం రెమిషన్ మంజూరు చేసింది.ఈ యేడాది ఆగస్టు 15న వీరంతా జైలు నుంచి విడుదలయ్యారు. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంలో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన కోర్టు, గుజరాత్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబట్టింది. వారి విడుదల చెల్లదని జనవరి ఎనిమిదిన తీర్పు వెలువరించిన విషయం విదితమే. రెండు వారాల్లోగా దోషుల్ని తిరిగి జైలుకు పంపించాలని ఆదేశించింది.

## 5.7%గా రిటైల్‌ద్రవ్యోల్బణం: ఆహార ఉత్పత్తుల ధరలపెరుగుదలే కీలకం



**న్యూఢిల్లీ, జనవరి 12:** రిటైల్ ద్రవ్యోల్బణం నాలుగునెలల గరిష్టానికి చేరింది. డిసెంబరునెలలో 5.69శాతంగా నమోదయింది. ప్రత్యేకించి ఆహార ఉత్పత్తులదరలు 9.5శాతంపెరగడమే ఇందుకు కారణం. పట్టణప్రాంతాల్లో 10శాతానికి కూడా పెరిగినట్లు తేలింది. నవంబరునెలలో 5.5శాతం మాత్రమే ఉన్న రిటైల్‌ద్రవ్యోల్బణం డిసెంబరులో 5.69శాతానికి పెరిగింది. గత ఏడాది డిసెంబరులో రిటైల్‌ద్రవ్యోల్బణం 5.72శాతంగా ఉంది. ప్రస్తుత గణాంకాలనుచూస్తే గత ఏడాదికంటే కొంతమేర తగ్గినట్లు కనిపిస్తోంది. డిసెంబరులో ఆహార ఉత్పత్తుల ధరలు 9.53 శాతంపెరిగాయి. గత ఏడాది కేవలం 4.19శాతం మాత్రమే ఉంది. ఇక గత ఏడాది 2023లో 8.7శాతంగా ఉన్నాయి. ఇక రిజర్వుబ్యాంకు ద్వైమాసిక మానిటరీ పాలసీ సమావేశంలో ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ మాట్లాడుతూ ద్రవ్యోల్బణం రానున్న మాసాల్లో మరింతగా తగ్గుతుందని అంచనా వేసారు. ప్రముఖ వార్తాసంస్థలు నిర్వహించే సర్వేతోపోలిస్తే తక్కువగానే ఉంది. డిసెంబరులో 5.87శాతంగా ఉంటుందని సర్వేలుచెపితే కేవలం 5.69శాతంగా నమోదయింది. అలాగే ఆర్బీబీ అంచనావేసిన ఆరుశాతం కంటే తక్కువగానే ఉంది. వరుసగా నాలుగోనెలలో కూడా ఆర్బీఐ అంచనాలను తల్లకిందులుచేసింది. అత్యధికంగా ఆహారం, శీతలపానీయాల కేటగిరీలోనే 8.70 శాతం ధరలు పెరిగి ద్రవ్యోల్బణ పెరుగుదలను నమోదుచేసింది. ఇక నవంబరునాటి పారిశ్రామిక ఉత్పత్తిసూచీ ఐఐపిని చూస్తే 2.4శాతానికి తగ్గింది. 2023 మార్చితర్వాత ఇదే కొంతమేర తగ్గడం. మార్చిలో 1.7శాతంగా మాత్రమే ఉంది. కీలక రంగాల్లో ప్రధానంగా ఉతనపత్తిరంగం మందగమనంతో వృద్ధిని నమోదుచేసింది. 12 శాతంగా ఉంది. ఆ తర్వాత రెడీమేడ్ దుస్తులు, ఫర్నిచర్, కంప్యూటర్, ఎలక్ట్రానిక్ ఉతనపత్తులు, పరిశ్రమలవంటి వాటిలో ప్రతికూల వృద్ధిని నమోదు చేసింది. విద్యుత్‌రంగంలో 5.8శాతం వృద్ధి ఉంటే మైనింగ్ అంటే గనుల రంగంలో 6.8 శాతం వృద్ధి ఉన్నట్లు కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రకటించింది.

## ఉత్తర కొరియాపై నిఘా కోసం ఉపగ్రహాన్ని ప్రయోగించిన జపాన్

**టోక్యో జనవరి 12:** కొన్ని నెలలుగా కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న ఉత్తర కొరియాపై నిఘా వేసేందుకు జపాన్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఒకనిఘా ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇది ఉత్తర కొరియా దళాల కదలికలను తెలుసుకోనుంది. వాతావరణంలో ముప్పులను ముందస్తుగా గ్రహించి అప్రమత్తం చేస్తుంది. దిహెచ్ 2ఎ రాకెట్ సాయంతో మిత్సుబిషి హెవీ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తనేగషిమా స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగించింది. ఈ ఉపగ్రహం స్పష్టమైన చిత్రాలను తీయగలదు.

1988లో ఉత్తరకొరియా క్షిపణి జపాన్ గగనతలంపై నుంచి ప్రయాణించింది. నాటి నుంచి సొంతంగా నిఘా ఉప గ్రహ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసుకొంది. 10 ఉపగ్రహాల నెట్‌వర్క్‌ను ఏర్పాటుచేయాలని లక్ష్యంగా పెట్టు కొంది. క్షిపణి ప్రయోగాలను ఈ నెట్‌వర్క్ సాయంతో వేగంగా గుర్తించే అవకాశం జపాన్‌కు లభిస్తుంది. మరోవైపు అంతరిక్ష ప్రయోగాలను మరింత వేగవంతం చేసేందుకు హెచ్3 రాకెట్‌ను కూడా అభివృద్ధి చేస్తోంది.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION**
'E' Procurement Notice No.46/VMC/CDB/2023-24, Dt.12-01-2024
GGMP, Roads, Drains, Steps, RCC, Approaches, Repairs, HDPE Pipe Line, Pipe Lines, Roofing, Sewerage line, UGD, Community Halls, Wall, Culverts, Slabs, Toilets, High Mast Lights (Total 89 works) - Est. Amount. 1973.13 Lakhs.
**All rights are reserved to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of.** Further details and any corrigendum can be seen@**www.tender.apeprocurement.gov.in.**
**Sd/- COMMISSIONER**


ఆలయంలో భక్తుల సందడి

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో మారని దళారుల తీరు!
### - ఇఒ ముందే దందా!

**శ్రీకాళహస్తి,జనవరి 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో దళారుల దందాకు కట్టడి చేయటానికి ఆలయ కార్యనిర్వహణాధికారి కె.యస్.రామారావు ఎన్నో సంస్కరణలు, కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.కానీ దళారుల దందా ముందు అధికారుల చర్యలు కేవలం కాగితాలకే పరిమితమౌతున్నాయి. ముఖ్యంగా దళారులు భక్తులను మూడవ గేటు నుంచి తీసుకొస్తున్నట్లు ఇఒ రామారావు గుర్తించారు. సిబ్బందికి తాఖీదులు చేసారు. బుధవారం ఇఒ గేట్ల వద్ద ఉండగా సెక్యూరిటీకి చెందిన ఓ వ్యక్తి యథాప్రకారం 9 మందిని అంతరాలయ దర్శనం చేయిస్తామంటూ మనిషికి రూ.500ల చొప్పున ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఉద్యోగి గతంలో కూడా పలుమార్లు పార్టీలను తిప్పుతూ పట్టుబడ్డారు. పట్టుబడినపుడల్లా శాసనసభ్యుని కాళ్ళ మీద అధికారులకు చెప్పించుకోవటం పరిపాటిగా మారింది. బుధవారం ఆలయ ఇఒ ఉండగానే తీసుకెళుతుండగా అడ్డుకున్నట్లు చర్చించుకుంటున్నారు. ఎవర్ని అయితే తీసుకెళుతున్నారో వారి ఇఒ రామారావు రాతమూలకంగా పిర్యాదు తీసుకున్నట్లు సమాచారం.ఈ సంఘటనను చూసిన ఇఒ రామారావు సిఎస్ఓ,ఎస్‌పిఎఫ్ సిబ్బందిపై ఆగ్రహించినట్లు తెలిసింది. ఒకరేంటి . . . శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఒకరేంటి. అవకాశం ఉన్న వారందరూ పార్టీలను తిప్పుకోవటమే. అందరూ పిఆర్ఓ కార్యాలయంలో ఎపిఆర్ఓలుగానే చెప్పుకుంటారు. ఏ గేటు వద్ద ఏ దళారిని, తీసుకెళుతున్న భక్తుల్ని వివరాలడిగినా సెల్‌ఫోన్లో మాట్లాడు అంటూ ఇద్దరు ధర్మకర్తల మండలి సభ్యుల పేర్లతో హడలెత్తిస్తున్నట్లు చర్చించుకుంటున్నారు.ఎ టిక్కు సంబంధించిన ఓ మహిళా ఉద్యోగి కూడా పార్టీలను తిప్పుకుంటున్నట్లు గుర్తించారు. ఓ వైపు కొందరు ఉచిత సేవకులు, సెక్యూటి సిబ్బంది,ఎస్‌పిఎఫ్ సిబ్బంది వీరు కాకుండా రాజకీయ పలుకుబడి కల్గి ఉన్నారనే వారు కూడా పార్టీలను తిప్పుతున్నారు. ఎవర్ని అడ్డగిస్తే పరిస్థితి ఏమిటో తెలియని ఆగమ్యగోచర పరిస్థితి చోటు చేసుకుంది.

మరి పవిత్రమైన ఆలయంలో ధార్మికత, భక్తి భావం అలవడాలంటే రాజకీయంగా చైతన్యం రావాలి. ఒక వేళ నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలంటే ఎన్నో పరిశ్రమలున్నాయి. కానీ ఆలయాన్నే ఉపాధి కేంద్రంగా మలచుకోవటం పట్ల చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికైనా ఆలయంలో పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.

## 'రాజకీయాల్లో వ్యక్తి పూజ సరికాదు'
### జై భారత్ పార్టీ అధ్యక్షుడు జెడి లక్ష్మీనారాయణ

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** రాజకీయాల్లో వ్యక్తి పూజ ఉంటే అది రాచరికానికి దారి తీస్తుందని ఇప్పుడు కేంద్రం రాష్ట్రంలో వ్యక్తి పూజే జరుగుతుందని జై భారత్ పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం నాడు జై భారత్ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాన్ని ఈ నెల 19వ తేదీన ప్రారంభించడం మంచిదన్నారు. నా విగ్రహాలు కన్నా నా పుస్తకాల ద్వారా నన్ను గుర్తించండి. అని అంబేద్కర్ చెప్పారన్నారు. రాజ్యాంగం మంచిదే అయినా. అధికారంలో ఉన్నా పార్టీ రాజ్యాంగాన్ని సక్రమంగా ఉపయోగించకపోతే అది వృథానే అవుతుం దన్నారు. ప్రజలు రాజ్యాంగాన్నిఅమ లు చేసే వారినే ఎన్నికల్లో ఎన్నుకోవాలన్నారు. ఏపీలో బీజేపీని ఎప్పుడో ఓడించారని. ప్రాంతీయ పార్టీలు మాత్రం ప్రజాభిప్రాయానికి భిన్నంగా బీజేపీతో అంట కాగుతున్నాయని మండిపడ్డారు.

## స్వామి వివేకానంద జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం - సిఎం జగన్

**విజయవాడ,జనవరి12, ప్రభాతవార్త ప్రతినిధి:** స్వామి వివేకానంద జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. తన కార్యాలయం ప్రాంగణంలో ఏపీ సీఎం జగన్ వివేకానందుని జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యువత శక్తివంతమైతే వ్యవస్థ అన్ని దిశలో దృడపడుతుందన్నారు.రాష్ట్రంలో విద్యార్ధి,యువతకు ప్రభుత్వం అత్యంతర స్ఫూర్తిదాయకమై సదు పాయాలు కల్పిస్తున్నామన్నారు.చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగ అవకాశాలను అందించే దిశలో విద్యావ్యవస్థను తీరి చ్చిదిద్దుతున్నట్లు తెలిపారు. నైపుణ్యాభి వృద్ధి కళాశాలను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.జిల్లాకు ఒక వైద్య కళాశాల ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉపాధి ఆధారిత విద్యను కళాశాల స్థాయిలో అందిస్తున్నామన్నారు.ఐటిఐ.పాలిటెక్నికల్ విద్యలో అత్యాధునీక కోర్సులు తీసుకుని వస్తున్నామన్నారు.వివేకానందుడు చెప్పినట్లు విద్యార్ధి,యువత బాధ్యతను గుర్తించాలన్నారు.

## తిరుమలలో డిజిటలైజేషన్,ఆటోమేషన్ ద్వారా లగేజీ తరలింపు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఏడుకొండలవాడ...వేంకటరమణా గోవిందా... గోవింద అంటూ దేశవిదేశాలనుండి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తులు తమ లగేజీలను సులభంగా తరలించేందుకు టిటిడి లగేజీల నిర్వహణ మరింత సంతృప్తికరంగా చర్యలు ప్రారంభించింది. వాహనాల్లోగాక కాలినడకన అలిపిరి, శ్రీవారిమెట్టు మార్గంలో వచ్చే భక్తుల లగేజీలతో బాటు వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ క్యూలైన్లద్వారా ఆలయంలోనికి చేరుకునే భక్తుల విలువైన లగేజీలను సులభంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు నూతన విధానం అమలులోకి వచ్చింది. భక్తులు తమ లగేజీలను, మొబైల్‌ఫోన్లను డిపాజిట్ చేసి తిరిగి తీసుకునే ప్రక్రియను వేగంగా,సులభంగా చేపట్టేందుకు డిజిటలైజేషన్, ఆటోమేషన్ విధానంలో బాలాజీ బ్యాగేజ్ మేనేజ్‌మెంట్ అమలుతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. లగేజీగానీ, మొబైల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను డిపాజిట్ చేస్తే ఎక్కువ సమయం వేచివుండకుండా సులభంగా తిరిగి పొందుతున్నారు.నూతన విధానంలో భక్తులు లగేజీ కౌంటర్ వద్దకు చేరుకోగానే వారి వద్ద ఉన్న దర్శన టిక్కెట్ స్కాన్‌చేసి వాటి వివరాలు ఎలక్ట్రానిక్ డివైస్‌లో ఆటోమేటిక్‌గా నిక్షిప్తమవుతుంది.దర్శన టిక్కెట్ లేని భక్తులకు వారి వివరాలు, పేరు నమోదు చేసుకుని బ్యాగ్‌కు ఆర్ఎఫ్ఐడి నిక్షిప్తమైన ట్యాగ్‌ను ట్రైప్‌క్లిప్ ద్వారా జతపరచి ఆటోమేటిక్ జనరేటెడ్ క్యూఆర్‌కోడ్ రశీదును ఇస్తున్నారు. భక్తులకు లగేజీలకు, మొబైల్‌ఫోన్లకు మరింత భద్రత, వేగంగా సేవలందించేందుకు వీలుగా బాలాజీ బ్యాగేజ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలుపై స్వయంగా ఇప్పటికే టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ధర్మారెడ్డి పర్యవేక్షణ చేశారు. మొబైల్ డిపాజిట్ సమయంలో దర్శన టిక్కెట్, ఆధార్, భక్తుల వివరాలు సేకరిస్తారు.మొబైల్‌ను పౌచ్‌లో జాగ్రత్తగా ఉంచి వాటిని క్యూఆర్ కోడ్‌కు అనుసంధానం చేసి భక్తులకు రశీదు అందజేయడం వల్ల మరింత పారదర్శకంగా సేవలందుకుంటున్నారు.

## ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయంలో వదంతుల్ని నమ్మొద్దు: ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలోని ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ ( ) విషయంలో దళారీలు ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు వస్తున్న వదంతుల్ని నమ్మొద్దని కమీషనర్ శ్రీ జె నివాస్ నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఒప్పంద ఉద్యోగుల నుండి దళారీలు డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఉన్నతాధికారుల దృష్టికొచ్చిందని ఆయన తెలిపారు. ఇలాంటి వదంతుల్ని ఒప్పంద ఉద్యోగులు నమ్మొద్దని ఎవరికైనా లంచం ఇచ్చినా, తీసుకున్నా ఇరువురూ శిక్షార్హులేనని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ పరిధిలో పనిచేస్తున్న ఒప్పంద సిబ్బందిని క్రమబద్ధీకరించేందుకు గాను ప్రభుత్వం 21.10.2023 తేదీన జీఓ నంబరు 114ను జారీ చేసిందని, అనంతరం సంబంధిత ఒప్పంద సిబ్బందికి చెందిన వివరాల్ని ఆర్థిక శాఖ వెబ్సైట్లో పొందుపర్చే ప్రక్రియ కొనసాగుతోందని ఆయన వివరించారు. ఈ ప్రక్రియ ఒకవైపు కొనసాగుతుండగా కొంతమంది దళారీలు రంగప్రవేశం చేసి ఒప్పంద ఉద్యోగుల్ని ప్రలోభపరుస్తున్నట్లు ఉన్నతాధికారులకు సమాచారం వచ్చిందని నివాస్ తెలిపారు. ఒప్పంద ఉద్యోగుల క్రమబద్ధీకరణ ప్రక్రియ ఎటువంటి అవకతవకలకు తావులేకుండా సజావుగా, సక్రమంగా కొనసాగుతోందని స్పష్టం చేశారు.

# తిరుమల సమాచారం

## తిరుమల ఘాట్‌లో డ్రోన్ చిత్రీకరణ కలకలం
### - టిటిడి విజిలెన్స్ అదుపులో ఆర్మీ అధికారి



**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠమ్ తిరుమల కొండపైగానీ, శేషాచలం అటవీప్రాంతం పరిసరాల్లో టిటిడి నిబంధనలకు వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టడంనిషేధం. అలాంటిది ఓ యాత్రికులు ఏకంగా తిరుమల నుండి తిరుపతికి దిగే మొదటి ఘాట్‌లో చిన్నపాటి డ్రోన్‌ను ఎగురవేయడం కలకలం రేపింది. టిటిడి విజిలెన్స్ తిరుమల విఎస్ఒ నందకిశోర్ కథనం మేరకు.... హర్యానాకు చెందిన దినేష్ ఆర్మీలో ఎస్ఐ స్థాయి హోదా అధికారి. తన కుటుంబంతో కలసి శ్రీవారి దర్శనం కోసంగురువారం తిరుమలకు వచ్చారు. వారి వాహనం అలిపిరి తనిఖీ కేంద్రంలో తనిఖీ చేసిన తరువాత తిరుమలకు చేరుకుంది. ఆ సమయంలో వీరి వద్ద ఉన్న చిన్నపాటి ప్లాస్టిక్ డ్రోన్‌ను తనిఖీ కేంద్రంలో భద్రత సిబ్బంది గమనించలేదు. శుక్రవారం ఉదయం గోవిందుని దర్శనం చేసుకుని వాహనంలో తిరుపతికి దిగే సమయంలో తిరుమల ఘాట్‌రోడ్డులో 53వ మలుపు వద్ద కారు ఆపి తమతో తెచ్చుకున్న డ్రోన్‌ను ఘాట్‌లో ఎగురవేసి శేషాచలం అందమైన ప్రాంతాలను చిత్రీకరించారు. ఈ విషయం గమనించిన తోటి యాత్రికులు వెంటనే టిటిడి విజిలెన్స్‌కు,తిరుమల పోలీసులకు సమాచారం అందించారు. విజిలెన్స్ అధికారులు సంఘటనాస్థలికి చేరుకున్నారు. డ్రోన్ ఎగురవేసిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. డ్రోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ డ్రోన్ తేలికపాటిదని, చిన్నప్లాస్టిక్ డ్రోన్ కావడంతో అలిపిరి వద్ద తనిఖీల్లో పట్టుబడలేదని తెలిసింది. దీనిపై దినేశ్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. టిటిడి నిబంధనలు తెలియకుండా డ్రోన్ ఎగురవేసినట్లు వివరణ ఇచ్చారు. కేవలం తిరుపతి అందాలను, అటవీప్రాంతం ఆహ్లాదకరవాతావరణం మాత్రమే చిత్రీకరించినట్లు వెల్లడించారు. తిరుమలలో ఈ డ్రోన్ వినియోగించలేదని తేల్చారు. దీంతో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది.

## తిరుమల ఘాట్‌లో ప్రమాదం - కనిగిరి భక్తురాలు మృతి

**తిరుమల,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి దిగే మొదటిఘాట్‌లో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డుప్రమాదంలో ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన యాత్రికురాలు దాసరిజ్యోతి(19)మృతి చెందింది. ఈ ప్రమాదంలో ఆమె భర్త సంతోష్ తీవ్రంగా గాయపడ్డాడు. ప్రకాశంజిల్లా కనిగిరికి చెందిన దంపతులు జ్యోతి,సంతోష్ శుక్రవారం ఉదయం వెంకన్న దర్శనానంతరం తిరుపతికి చేరుకోవడానికి మోకాళ్ళపర్వతం వద్ద వేచివున్నారు. అక్కడ వాహనాలు ఏవీ ఆగకపోవడంతో తిరుమల నుండి తిరుపతికి ద్విచక్రవాహనంలో దిగుతున్న రామ్‌చరణ్ అనే స్థానికుడి (హాకర్) సహాయం కోరారు. అతను ద్విచక్రవాహనంలో దంపతులను ఎక్కించుకుని తిరుపతికి దిగుతుండగా 16వ మలుపువద్ద ఆర్టీసి బస్సును అధిగమించే సమయంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి వెనుక కూర్చున్న జ్యోతి క్రిందపడటంతో తలకు బలమైన గాయాలయ్యాయి. ఈ ప్రమాదంతో ఘాట్‌లో కొంతసమయం వాహనాలు ఆగిపోయాయి. మధ్యలో కూర్చున్న సంతోష్ గాయాలకు గురయ్యాడు. కాగా ద్విచక్రవాహనంపై ముగ్గురు ప్రయాణించడంతోనే ఈ ప్రమాదం జరిగిందని తిరుమల ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని తిరుపతి ఎస్వీ వైద్యకళాశాలకు తరలించారు. కాగా ద్విచక్రవాహనదారుడు యశ్వంత్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. దైవదర్శనానికి వచ్చి ఈ విషాదం నెలకొనడంతో తీవ్ర దిగ్భ్రాంతికి గురవుతున్నారు.

## జాబ్‌క్యాలండర్ మోసంపై తిరుపతిలో తెలుగుయువత వినూత్ననిరసన



**తిరుపతి,జనవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వైఎస్ఆర్‌కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, ప్రతి ఏటా జాబ్‌క్యాలండర్‌తో ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు ఆరోపించారు. ముఖ్యమంత్రి జాబ్‌క్యాలండర్ అమలుచేయకపోగా యువతను మాంసం,చేపల దుకాణాల్లో పనిచేసే స్థాయికి తీసుకొచ్చారని, ఉద్యోగాలు అడిగితే గంజాయి.డ్రగ్స్,మద్యం కేసుల్లో ఇబ్బందిపెడుతూన్నాడని ఆరోపిస్తూ వినూత్నంగా తెలుగుయువత నాయకులు మాంసం,చేపల దుకాణాల్లో పనిచేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుయువతరాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవినాయుడు మాట్లాడుతూ వివేకానంద జయంతిన యువజన దినోత్సవంగా దేశం మొత్తం జరుపుకుంటుండగా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం జగన్ మోసాలతో యువత నిర్వీర్యమైందన్నారు. ఒకప్పుడు స్వామి వివేకానంద యువత అభివృద్ధితోనే దేశం అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారని, నేడు ముఖ్యమంత్రి జగన్ మోసాలతో యువత భవిష్యత్తు అంధకారంగా మారిందన్నారు. డిగ్రీలేగాక ఎంపిల్, పిహెచ్‌డిలు, బిటెక్,ఎంటెక్, డబుల్ పిజిలు చేసినా ఉద్యోగాలు ఇప్పించలేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మారిందాన్నరు. ఈ రాష్ట్రంలో యువజన ఉత్సవాలు చేసుకునే పరిస్థితి లేదని, యువత జీవితాలు నాశనం చేశారని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 27వేలమంది యువత ఆత్మహత్యలు చేసుకుంటే రాష్ట్ర పరిస్థితి ఏంటో అర్థమవుతుందని రవినాయుడు పేర్కొన్నారు. ఈ వినూత్న నిరసనలో తెలుగుయువత నాయకులు కృష్ణయాదవ్, ఆర్‌పి శ్రీనివాసులు, పెరుమాల్ మధుబాబు, దిలీప్‌రాయల్, నవీన్, నాగరాజు రెడ్డి,హేమంత్‌రాయల్ తదితులు పాల్గొన్నారు.

## పల్లెల్లో కళ తప్పుతున్న సంక్రాంతి

**శ్రీకాళహస్తి, జనవరి 12 ప్రభాతవార్త** తెలుగువారి పెద్దపండుగ సంక్రాంతి శోభ కనుమరుగవుతోంది. గత ఏడాది అతివృష్టితో వర్షం కురిసినా ఆనీటిని కాపాడుకునేందుకు తిప్పలు తప్పలేదు. ఈ ఏడాది సమృద్ధిగా డిసెంబర్‌లో వర్షాలు కురిసినా రైతులకు వెతలే మిగిల్చాయి. మొదటి సారి వేసిన పంటలు దెబ్బతిన్నాయి. వ్యవసాయానికి పెట్టుబడుల సమయంలో ఆదుకునే బ్యాంకులు పాత బకాయిలు చెల్లించలేదని కొత్త అప్పుకు నో అంటున్నారు. పట్టణాల్లో వడ్డీ వ్యాపారస్తుల వద్ద ఏదైనా తాకట్టు పెడదామన్నా ఏమి లేకపోవటంతో పెట్టుబడుల కోసం తల్లడిల్లుతున్నారు. దాంతో సంక్రాంతి సంబరాలు మొక్కుబడిగా మారాయి. జగనన్న కానుకలు ఇచ్చినా పండగ సంబరం కానరావటం లేదు.సిఎం కానుకలు ఎప్పటికప్పుడు ప్రజల అవసరాల్ని తీర్చటంలో సత్ఫలితాలనిస్తున్నాయి. సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలన్న తలంపుతో వైపాకా నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షులు, రాష్ట్రముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తరువాత ప్రతి పల్లెల్లోను, ప్రభుత్వ కారా ్యలయాల్లోను సంక్రాంతి సంబరాలు చేయాలని ఆదేశించారు. పల్లెల్లో సైతం ఈ సందడి కన్పించక పండగ మొక్కుబడిగా మారింది. పండుగ నాటికి ఇంటినిండా ధాన్యం, కొత్త అల్లుళ్ల సందళ్ళు, భోగిపళ్ల చిన్నారుల హడావిడ ఇది ఒక నాటి సందడి. కానీ నేడు పెట్టుబడుల కోసం వెంపర్లాట ,ఆర్థిక స ంక్షోభం, అప్పులు మది నిండా వెతలతో పండగ సందళ్లు కనుమరుగవుతున్నాయి. ఒకప్పుడు ధాన్యాన్ని ఇంటికి తీసుకువచ్చే ఆనవాయితీ ఉండగా, నేడు దిగుబడులు తగ్గి ఉన్న ధాన్యాన్ని రైతులు కల్లాలో అయినకాడికి అమ్ముకుంటున్నారు. ఒకనాడు రైతుల గాదెల నిండా ధాన్యం, కళ్లలో ఆనందం ఉండేది. కానీ నేడు ఇవేమీ లేవు. తాము వేసిన పంటలు చేతికి ఎప్పుడు వస్తాయో అని ఎదురుచూస్తున్నారు. ఇక సంప్రదాయాల సంగతంటారా..ఊరంతా సంక్రాంతి..కాబట్టి తాము కూడా చేస్తున్నామని మాత్రమే చెబుతున్నారు. పిండి వంటల తయారీకి సైతం అధికశాతం మహిళలు మొగ్గు చూపడం లేదు. డూడూ బసవన్నల గంగిరెద్దుల గజ్జెలసవ్వడులు, హరిదాసులు కానరావడం లేదు. గంగిరెద్దు మేళం నాటి యువతకు అపురూప దృశ్యంగా మారింది. సంక్రాంతి పట్టిన నేల నుంచి ఇళ్లముంగిట ఉండేముగ్గుల హడావిడి నేడు ముగ్గులపోటీలకు పరిమితమై పోయింది. దీనికి తోడు చాలామంది ఇళ్లముందు కనీసం కొద్దిపాటి ఖాళీస్థలాలు కూడా లేకుండా నిర్మాణాలు చేపట్టడంతో ముగ్గులు వేసే పరిస్థితి కూడా కనిపించడం లేదు. ఒకప్పుడు గ్రామాల్లో యువకుల సందడి అంతాఇంతా కాదు.


వరదరాజస్వామి ఆలయ నిర్మాణాలను పరిశీలిస్తున్న దృశ్యం

## వివాదాలు పక్కన పెట్టి సత్వరంగా పనులు చేయండి
### ధర్మకర్తల మండలి ఛైర్మన్ తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి,జనవరి 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్మాణంలో ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణ పనులను కాంట్రాక్టర్,రాతి సరఫరా యజమానుల మధ్య వివాదం పక్కన పెట్టి పనులన వేగవంతం చేయాలని ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ విభాగం, కాంట్రాక్టర్‌ను కోరారు. శుక్రవారం ఆయన ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో జరుగుతున్న పనులను ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఇక్కడ రూ.7కోట్లతో ప్రసన్న వరదరాజస్వామి ఆలయాన్ని పునర్నిర్మిస్తు న్నారు. ఈ పనులు సుమారు 40రోజుల పాటు ఆగింది.పనులు ఈ పాటికి పూర్తి కావాల్సి ఉంది, గత నెల వర్షాలతోనూ, తరువాత సుమారు 40రోజుల పాటు కాంట్రాక్టర్‌కు రాయి సరఫరా చేసే వారి మధ్య వివాదాలు చోటు చేసుకోవటంతో పనులు ఆగాయి. అయితే ఇరువురి మధ్య వివాదాలను పరిష్కరించారు. దాంతో పనుల్లో వేగం పెంచాలని కోరారు. స్థానిక శాసన సభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ ఆలయాన్ని చేపట్టారన్నారు. అతిపురాతనమైన ఆలయం శిధిలం కాగా దీనిని మరమ్మత్తులు చేయటం కన్నా పునర్నిర్మాణం చేయటం మంచిదని రాష్ట్ర స్తపతితో సంప్రదించి వారిని పలుమార్లు రప్పించి కొత్త ఆలయ నిర్మాణానికి నిర్ణయించారు.ఇక్కడ నిర్మాణం జరుగుతున్న గరుత్మంతుని పీఠం దానికి సంబంధించిన కాంక్రీట్ పనులు జరుగుతుండగా పరిశీలించారు. ప్రస్తుతం వివాదాల్లేదు, వర్షాల్లేవు కాబట్టి కంట్రాక్టర్లు, ఇంజనీరింగ్ విభాగం సమన్వయంతో చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఆలయాలు భక్తికి నిలయాలు. ఆధ్మాత్మిక చింతనకు పెట్టింది పేరు. ప్రసన్న వరదరాజస్వామి ఆలయ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేకతను బహిర్గతం చేయలేకపోతున్నారు
### సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** ఈ ప్రభుత్వాలపై వ్యతిరేకత ఉన్నా. చాలా మంది బయటకు అభిప్రాయాలు చెప్పలేకపోతున్నారని ప్రముఖ సినీ నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ అన్నారు. దేశంలో మహిళలు, దళితులు, మైనా రిటీలపై దౌర్జన్యాలు పెరిగాయని. రక్షణ కరు వైందని అన్నారు. మణిపూర్‌లో అంత దారుణం జరిగితే. 70 రోజుల తర్వాత కూడా మాట్లాడలేని పరిస్థితి నెలకొందన్నారు. ఆ ఘటనలపై ఎదురు దాడి చేయడం చూస్తే. ప్రజాస్వామ్యంలో ఉన్నామా? అనే అనుమానం కలుగుతోందన్నారు. వ ద్మా వ తి అనే సినిమా సీఎంకు వ్యతిరేకంగా ఉందని ఆరోజు అడ్డుకున్నారని తమ్మారెడ్డి అన్నారు. ఏ రాజకీయ పార్టీ కూడా ఈ విధానాన్ని ఖండించలేదన్నారు.

## గణతంత్ర వేడుకలకు విస్తృత ఏర్పాట్లు: డా కెఎస్ జవహార్ రెడ్డి

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** ఈ నెల 26వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరగనున్న 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు పటిష్టమైన విస్తృత ఏర్పాట్లు చేయాలని పభుత్వ ప్రధాన కార్యదర్శి డా కెఎస్ జవహార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ సన్నాహక ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ 26వ తేదీ ఉదయం 9 గం.లకు మున్సిపల్ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించనుండగా ఈ వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, ఇతర న్యాయమూర్తులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనున్న దృష్ట్యా పటిష్టమైన బందో బస్తు ఏర్పాట్లతోపాటు విస్తృతమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వివిధ శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి అవసరమైన సూచనలు జారీ చేశారు. ఈ వేడుకలకు హాజరయ్యే ప్రముఖులు సహా ప్రతి ఒక్కరికీ తగిన సిటింగ్ ఏర్పాట్లతో పాటు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. ఈ వేడుకల ప్రాంగణంలో తగిన తాగేనీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగు దోడ్లు, బారీ కేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో రాజ్ భవన్ హైకోర్టు, అసెంబ్లీ, రాష్ట్ర సచివాలయం, సీయం క్యాంపు కార్యాలయం సహా ఇతర ముఖ్య భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సీఎస్ డా జవహార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఆర్ ముత్యాల రాజు వివిధ శాఖల వారీగా చేపట్టిల్సిన ఏర్పాట్లపై వివరించారు. సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా కలక్టర్ ఎస్ డిల్లీరావు, విజయవాడ పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా, సంయుక్త కలక్టర్ జి సంపత్ కుమార్, మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్, ప్రోటోకాల్ డైరెక్టర్ బాల సుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్ అండ్బి సిఇ మాధవిలత, ఐఅండ్ పిఆర్ జెడి పి కిరణ్ కుమార్ అధికారులు పాల్గొన్నారు.

## విజయవాడ నుంచి పార్లమెంటుకు పోటీ చేస్తా : సుజన చౌదరి

**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** ఈ సారి బీజేపీ అదిష్టానం ఆదేశిసేనత విజయవాడ నుంచి పోటీ చేస్తానని ఆ పార్టీ సీనియర్ నేత సూజనా చౌదరి తెలిపారు. పొత్తులపై త్వరలో అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందన్నారు. విజయవాడ నుంచి బీజేపీ పోటీ చేస్తే తన గెలుపు ఖాయమన్నారు. అమరావతే ఏపీ రాజధానిగా ఉంటుందని సుజనా చౌదరి స్పష్టం చేశారు. తమ అధిష్టానం కూడా అమరావతికి అనుకూలమేనన్నారు ఏపీ రాజ్యసభ ఎన్నికలపై బీజేపీ ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని సుజనా చౌదరి అన్నారు. ఏపీలో ఈ సారి ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరుగుతాయన్నారు.

## కాపులకు బహిరంగ క్షమాపణ చెప్పిన రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ - సద్దుమణిగిన వివాదం



**అంబాజీపేట,జనవరి 12, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ ఇచ్చే ముష్టి 25 సీట్లకోసం ఎదురుచూస్తున్నాడని,ఆ సీట్లలో ఎంతమంది కాపులకు ఎమ్మెల్యే సీట్లు ఇస్తాడని,ఆ సీట్లతో రెండో మూడో సీట్లలో కాపులు గెలుస్తారని రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పోరేషన్ ఛైర్మన్ పేరి కామేశ్వరరావు ( పీకేరావు) విమర్శించారు.డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట మండల పరిషత్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా పీకేరావు మాట్లాడుతూ జనసేనపార్టీని కేవలం కాపుల పార్టీగా ముద్రవేసేందుకు తనదైన శైలిలో ప్రయత్నించారు.జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒంటరిగా పోటీ చేయలేక తెలుగుదేశం పార్టీకి జారపడ్డారని అక్షేపించారు. వైసీపీ ప్రభుత్వం అన్ని వర్గాలకు సమన్యాయం చేసిందని,దానిలో బాగంగా కాపు నేస్తం పథకం ద్వారా 45 ఏళ్ళు నిండిన మహిళలకు ఏడాదికి రూ.15 వేలు అందిస్తుందని,అందువలన భర్తలు చెప్పే మాటలను భార్యలు నమ్మరని,కాపు మహిళలు ఎక్కువశాతం వైసీపీకే మొగ్గుచపుతారన్నారు. కాపుల అనైక్యత కారణంగానే జనసేన పార్టీ గత ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిందని ఎద్దేవా చేసారు.పవన్ కళ్యాణ్‌ను, కాపులను విమర్శించడంతో సమావేశపు మైక్ సౌండ్ ద్వారా విన్న కాపులు హుటాహుటిన మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నారు. సమావేశానంతరం బయటకు వచ్చిన పీకేరావు కాపు యువత చుట్టిముట్టారు.కాపుల మనోబావాలు దెబ్బతినేలా ప్రవర్తిస్తే తగిన గుణపాఠం చబుతామని, వైసీపీలోనూ కాపులు న్నారని గుర్తించు కోవాలన్నారు. వైసీపీ నాయకులకు కులం పేరుతో దూషించడం అలవాటుగా మారిందని, ఎన్నికల్లో తడాకా చూపిస్తామని హెచ్చరించారు. ఇటు వంటి వాళ్ళను త్రిప్పుకుని కాపు కులంపై విమర్శలు చేయిస్తే మీకు ఇబ్బందులని వేణుగోపాలరావు చూసించారు.

## అరాచకపాలనకు చరమగీతం పాడుదాం
### మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ


బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందచేస్తున్న గోనుగుంట్ల

**ముదిగుబ్బ, జనవరి 12 ప్రభాతవార్త** ప్రస్తుత వైకాపా పాలనలో ఆ పార్టీ నాయకుల స్వలాభాపేక్ష కారణంగా భూకబ్జాలు, దౌర్జన్యాలు, దాడులు పెరిగి అరాచకపాలన కొనసాగుతోందని దీనికి చరమగీతం పాడి అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని శుక్రవారం స్థానిక కన్యకాపరమేశ్వరి కళ్యాణమండపంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ధర్మవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ పేర్కొన్నారు. రాష్ట్ర విభజన అనంతరం 2014 నుండి 2019 వరకు ధర్మవరం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఆ సమయంలో ముదిగుబ్బ మండల వ్యాప్తంగా వున్న మారుమూల గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేశామన్నారు. బత్తలపల్లి, ముదిగుబ్బ నాలుగు వరుసల రహదారి ముదిగుబ్బ, బుక్కపట్నం రహదారి నిర్మాణాలను నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశీస్సులతో కేంద్ర మంత్రి గడ్కరి నుండి అనుమతులు పొందడం జరిగిందని వాటి నిర్మాణాలే ఇప్పుడు కొనసాగుతున్నాయన్నారు. మిగిలిన రహదారుల నిర్మాణాలకు టెండర్ల ప్రక్రియ పూర్తి కాగా వాటిని వైకాపా ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు కొత్తగా ఎటువంటి రహదారి నిర్మాణాలు చేపట్టలేద న్నారు. రైతుల అభివృద్ధి కోసం సాగునీటి కల్పన కోసం దాదాపు 2500 కోట్ల రూపాయల వ్యయంతో చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి చిత్తూరు వరకు నీటిని సరఫరా చేయడానికి ప్రణాళికలు రూపొందించి అనుమతులు పొంది పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు.



ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టర్లు వైవి.మల్లారెడ్డి

# 20 నుంచి అనంత చిరుధాన్యాల పండుగ

## - చిరుధాన్యాల ప్రోత్సహించేందుకే కార్యక్రమాలు

## - ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టర్లు వైవి.మల్లారెడ్డి

**అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో** దేశంలో ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రంలో చిరుధాన్యాలు, ప్రోత్సహించేందుకు ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. అదే తరహాలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా తగిన చర్యలు తీసుకోవాలి. చిరుధాన్యాల ప్రోత్సహించి రైతులకు అండగా నిలబడేందుకు ఈ నెల 20వ తేది నుంచి 22వ తేది వరకు మూడు రోజులపాటు అనంత చిరుధాన్యాల పండుగ పేరుతో కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టర్లు వైవి.మల్లారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎఎఫ్ ఎకాలజీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయనతోపాటు పలు స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాదిగా జిల్లాలో ఆహార పంటల సాగు అధికంగా ఉండేదని తెలిపారు. హరిత విప్లవం నేపథ్యంలో పంటల సాగులో మార్పులు జరుగుతూ వాణిజ్య పంటల వైపు రైతులు మళ్లారని పేర్కొన్నారు. దీంతో అంతకు మునుపు సాగవుతున్న చిరుధాన్యాలు, పప్పుధాన్యాల సాగు బాగా తగ్గిపోయింది. ఫలితంగా ఇక్కడి ప్రజలు వాడకం కూడా తగ్గిందని చెప్పారు. అయితే ఇప్పుడు అంతర్జాతీయంగా చూసుకుంటే మారుతున్న పరిస్థితుల్లో ఆరోగ్యం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని చిరుధాన్యాల వాడకం పెరుగుతోందన్నారు. ఈ క్రమంలో జిల్లాలోనూ చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఏర్పడుతోందన్నారు. దేశంలో కర్ణాటక, ఒడిస్సా రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు చిరుధాన్యాలను ప్రజా పంపిణీ వ్యవస్థతోపాటు, ప్రభుత్వ హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ చిరుధాన్యాల ఆహారాన్ని ప్రవేశ పెట్టియున్నారు. మన రాష్ట్రంలోనూ ప్రభుత్వం మిల్లెట్ మిషన్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు.

# స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శం

## ఆయన పుస్తకాలు యువత చదవాలి - యువత దేశానికి వెన్నెముక - పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల మంత్రి ఆర్ కే రోజా



**విజయవాడ,జనవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి :** నేటి యువత దేశానికే ఆదర్శంగా నిలవాలని, యూత్ ఐకాన్‌లుగా తయారవ్వాలని, స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖామాత్యులు ఆర్ కే రోజా పిలుపునిచ్చారు. జాతీయ యువజన దినోత్సవంను పురస్కరించుకుని విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షత్రయ్య కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి జాతీయ యువజన దినోత్సవ వేడుకలను శుక్రవారం అత్యంత వేడుకగా నిర్వహించారు. యువజన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖామాత్యులు ఆర్ కే రోజా మాట్లాడుతూ యువత దేశానికి వెన్నెముక అని నేటి యువత అన్ని రంగాల్లో తమ ప్రాముఖ్యతను చాటుకోవాలని ఆకాంక్షించారు. స్వామి వివేకానంద ప్రసంగాలను ఆదర్శంగా తీసుకుని యువత ఆయా రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. కడివెడు కబుర్ల కన్నా గరిటెడు ఆచరణ మేలు అని అన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్లు యువత శక్తిపై అపార నమ్మకాన్ని ఉంచి వారి అభ్యున్నతి కోసం మన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారని మంత్రి ఆర్ కె రోజా తెలిపారు. స్వామి వివేకానంద యువతకు మార్గనిర్దేశం చేశారని, ఆయన ఆశయాలకు, ఆకాంక్షలకు, స్ఫూరినతకి అనుగుణంగా యువత నడిస్తే వారికి తిరుగుండదని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖామాత్యులు ఆర్ కె రోజా పేర్కొన్నారు. హిందూ యోగిగా స్వామి వివేకానంద మన దేశ సంస్కృతి, సాంప్రదాయాల ఔన్నత్యాన్ని విదేశాల్లో చాటి చెప్పిన తొలి వ్యక్తి అని కొనియాడారు. స్వామి వివేకానంద స్థాపించిన రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్‌లు నేడు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నాయని వివరించారు. అందుకనే 120 సంవత్సరాల తరువాత కూడా స్వామి వివేకానంద గొప్పతనాన్ని ఇప్పటికీ చెప్పుకుంటున్నామన్నారు. స్వామి వివేకానంద మన దేశంలో జన్మించటం మనం చేసుకున్న అదృష్టమని మంత్రి ఆర్ కె రోజా పేర్కొన్నారు. నేటి యువత మందలో ఒకరిగా కాదు వందలో ఒకరిగా నిలవటానికి వారి వారి రంగాల్లో విశేష కృషి చేయాలని కోరారు. స్వామి వివేకానంద సముద్ర కెరటం నాకు ఆదర్శమన్నారని, అంటే ప్రయత్నం చేసి ఓడిపోవచ్చు కాని ప్రయత్నం చేయటంలోనే ఓడిపోకూడదని, యువత తమ జీవితంలో ఒక గోల్ నిర్ణయించుకుని నిరంతరం శ్రమిస్తే విజయం తథ్యమని మంత్రి ఆర్ కె రోజా అన్నారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాది యువజనోత్సవాలు నిర్వహిస్తున్నామని, అలాగే ఈ ఏడాది థీమ్ యూత్ ఫర్ డిజిటల్ ఇండియా గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిదన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన యువజనోత్సవ పోటీల్లో ప్రథమంగా నిలిచిన విజేలందరినీ, ఈ ఏడాది నాసిక్ లో నిర్వహించే జాతీయ స్థాయి యువజనోత్సవాల్లో పాల్గొనటానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12 నుంచి 16 వరకు మహారాష్ట్రలోని నాసిక్‌లో నిర్వహిస్తున్న జాతీయ యువజనోత్సవాల్లో ప్రతిభ చూపి మన రాష్ట్రానికి మరిన్నీ బహుమతులు తీసుకురావలని మంత్రి ఆర్ కె రోజా కోరారు. రండి మెల్కోండి లక్ష్యాన్ని చేరుకోండి అన్న స్వామి వివేకానంద స్ఫూర్తిని యువత అందిపుచ్చుకోవాలని విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు పిలుపునిచ్చారు. యువతకు మార్గనిర్ధేశకులు స్వామి వివేకానంద అని అన్నారు.



### జెసిపై లాయర్ శ్రీనివాసులు ఘాటు వ్యాఖ్యలు

తాడిపత్రి,జనవరి12,ప్రభాతవార్తః మాజీ ఎమ్మెల్యే జేసీ పంచన చేరి జీవితాలు నాశనం చేసుకోవద్దని, ప్రభోదానంద కేసులో అమాయకులను ఇరికించింది మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అనుచరుడేనని తాడిపత్రికి చెందిన లాయర్ శ్రీనివాసులు సంచలన వ్యాఖ్యలు చేశారు. జేసీ సోదరుల వద్ద గత 20 ఏళ్లుగా న్యాయ సలహాదారునిగా పనిచేసి ఇటీవల వైసీపీలో చేరిన శ్రీనివాసులు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేసీ ప్రభాకర్‌రెడ్డిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి మంచితనం, మానవత్వం లేని వ్యక్తని, నా కూతురు పెళ్లి విషయంలో నన్ను తీవ్రంగా అవమానించేలా మాట్లాడాడని ఆయన వాపోయారు. నాకు ప్రాణప్రదమైన కూతురు విషయంలోనే మాట్లాడిన వ్యక్తి వద్ద పనిచేస్తే నా జన్మకు విలువ లేకుండా పోతుందని బయటకు వచ్చానని తెలిపారు.

## మడకశిర వైఎస్సార్సీ టికెట్ సిఐ శుభకుమార్‌కేనా?: సిఎంతో భేటీ

**అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో** గత ఎన్నికల్లో అనంతపురం జిల్లాలోని హిందూపురంపార్లమెంట్ టికెట్‌ను సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసే గోరంట్ల మాధవ్‌కు వైఎస్ఆర్ సిపి టికెట్ ఇచ్చి



గెలిపించుకున్న విషయం తెలిసిందే. రాబోయే ఎన్నికల్లో కూడా మడకశిర శాసనసభ స్థానం టికెట్‌ని మరోసర్కిల్ ఇన్స్‌పెక్టర్‌శుభకుమార్‌కి ఇచ్చేందుకు వైసీపీ అధిష్టాన వర్గం పావులు కదుపుతోంది. శుక్రవారం రజు సిఐ శుభకుమార్ తాడేపల్లిలోని సీఎం నివాసంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాబోయే వైసీపీ నాల్గవ అభ్యర్థుల జాబితాలో శుభకుమార్ పేరు ఉండే అవకాశం కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా మడకశిర స్థానానికి శుభ కుమార్‌పేరు ప్రముఖంగా వినిపిస్తున్న నేపథ్యంలో ఆయన సీఎం కలవడంతో సీటు దాదాపు ఖరారు అయిందని చెప్పవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మడకశిర సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి వివిధ సర్వే రిపోర్టులు ఆధారంగా రాబోయే ఎన్నికల్లో టికెట్ ఇవ్వలేమని వైసీపీ అధిష్టాన వర్గం ఇప్పటికే చెప్పింది. ఇందులో భాగంగా ముందస్తుగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా డాక్టర్ తిప్పేస్వామికి అవకాశం కల్పించింది.

## 28న తిరుపతిలో ఉచిత బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

**అనంతపురం, జనవరి 12 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం పట్టణంలో శుక్రవారం అనంతపురం బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య అధ్యక్షులు ఎఎల్ఎన్ శాస్త్రి ఆధ్వర్యంలో జనవరి 28వ తేది తిరుపతి నగరంలోని కంచిపీఠంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలకు సంబంధించి నిర్వాహకులు బ్రౌచర్లు విడుదల చేశారు. తిరుపతిలో ఉచిత వివాహ పరిచయ వేదిక, బ్రాహ్మణ కుటుం బంలో 60 సంవత్సరాలకు షష్టిపూర్తి ఉగ్రారతి, 70 సంవత్సరములకు భీమరతి శాంతి, సహస్ర చంద్ర దర్శనం ఇత్యాధి కార్యక్రమంలు ఉచితముగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమా నికి ప్రత్యేకంగా ఆహ్వానించడానికి ఎఫ్ఓబి ఎంఐఎస్ చైర్మన్ సిఎస్‌కె శేషగిరిరావు అనంతపురం నగరంలో శుక్రవారం ప్రకటించారు. ఇందులో భాగంగా ఎవరైనా బ్రాహ్మణులు ఉచిత వివాహ పరిచయ వేదికకు, షష్టి పూర్తి ఉగ్రరథ శాంతి భీమరథ శాంతి చేయించుకోదలచిన వారు ఆలూరు లక్ష్మినరసింహాశాస్త్రి, సంకేపల్లి సత్యనారాయణ శర్మను కలుసుకొని తమ వివరాలను అందించాలని నిర్వహకులు కోరారు. బ్రౌచర్స్ విడుదల కోసం ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధికార ప్రతినిధి నార్పల మారుతి నరసింహం, నాగభూషణ్‌రావు, మదనపల్లి సివి మురళీధర్, ఉపాధ్యక్షులు పట్నం విశ్వేశ్వరరావు, కోశాధికారి నీరజ, పార్నంది జ్యోతి, ఎన్.లక్ష్మినరసమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందుని ప్రసంగాలు సదా ఆచరణీయం: లోకేష్

**అమరావతి, జనవరి 12, ప్రభాతవార్త ప్రతినిధి:** యువశక్తికి దేశభక్తిని నూరిపోసిన చైతన్యమూర్తి వివేకానందుని ప్రసంగాలు సదా ఆచరణీయమని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ అన్నారు. వివేకానందుని ఆశయసాధన బాటలో యువత పయనించాలని పేర్కొన్నారు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. యువతకు స్ఫూర్తి, ఆధ్యాత్మిక జ్యోతి వివేకానంద అని లోకేష్ పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు

## - కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్

**సూళ్లూరుపేట, జనవరి 12 ప్రభాతవార్త** రాష్ట్రంలో 20 రోజుల్లో ఎవరూ ఊహించని అద్భుతం జరగబోతోందని కేంద్ర మాజీమంత్రి చింతా మోహన్ జోస్యం చెప్పారు. శుక్రవారం ఆయన సూళ్లూరుపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీలోకి త్వరలోనే బడా బడా నేతలు సుమారు వందమంది వరకు వైసీపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు రానున్నారని ఆయన తెలిపారు. సోనియాగాంధీ నేతృత్వంలో రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలపడుతుందన్నారు. ఇందుకు నిదర్శనంగా మొన్న జరిగిన కర్ణాటక, ఇటీవల జరిగిన తెలంగాణ ఎన్నికలు నిదర్శనమని చెప్పారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో పేదల్లో భయం పట్టుకుందని, అసలేమి జరుగుతుందా అని గుబులుతో ఆవేదన చెందుతున్నారని తెలిపారు. నవరత్నాల పథకాలు రాష్ట్రాన్ని చీకటిమయం చేశాయని ఆయన విమర్శించారు. కాంగ్రెస్,తెలుగుదేశం పార్టీకి మధ్యనే శాసనసభ ఎన్నికల్లో పోటీ ఉంటుందన్నారు.

# నేటి నుంచి మరికొన్ని సంక్రాంతి పండుగ ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జనవరి 12 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల ప్రజలు కొత్త ఏడాదిలో ఆనందోత్సాహాలతో ఆడంబరంగా జరుపుకునే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం రైల్వేశాఖ మరికొన్ని ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

తిరుపతి నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 07042 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 13న శనివారం రాత్రి 07:50 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి ఆదివారం ఉదయం 8:50 గంటలకు కాచిగూడ చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైలు రేణిగుంట, రాజంపేట, కడప, ఎర్రగుంట్ల, తాడిపత్రి, గుంతకల్లు, మంత్రాలయంరోడ్, రాయచూరు, గద్వాల, వనపర్తి రోడ్, మహబూబ్‌నగర్,జడ్చర్ల, షాద్‌నగర్, ఉందానగర్ స్టేషన్లలోనిలుస్తాయి.

Ref B/15/2024 Dated. 11-01-2024

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారం–సి

ప్రకటన ద్వారా పబ్లిక్ నోటీసు

(10 ఎ మినహాయింపు ఇచ్చినపుడు చట్టంలోని 11 వ విభాగం క్రింద)

(6/12 నియమం చూడండి)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అల్లూరి సీతారామరాజు జిల్లా

క్రింది చూపిన విధముగా ప్రజా ప్రయోజనం అనగా పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు క్రింద ముంపునకు గురగుచు భూమిని కోల్పోయి నిర్వాసితులు అవుతున్న వి.ఆర్.పురం, కూనవరం మరియు చింతూరు మండలంలో గల గ్రామ గిరిజన రైతులకు భూమికి బదులు భూమి ఇచ్చు నిమిత్తం జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి గ్రామము నందు ఎ.55.07 సెంట్లు భూమి అవసరమని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు భావిస్తున్నారు.

షెడ్యూలు

మండలం: జంగారెడ్డిగూడెం | గ్రామం: తాడువాయి

| క్ర. సం. | సర్వే సబ్ డివిజన్ నెం. | పూర్తి విస్తీర్ణం ఎకరాలు | భూ సేకరణకు సేకరించిన విస్తీర్ణం ఎకరాలు | భూ స్వభావం | యజమాని/ పట్టాదారుని పేరు లేదా అనుభవదారుని పేరు | దిక్కులు వివరములు: ఉ | ద | తూ | ప | భూమిపై ఉన్న భవనములు లేదా చెట్లు లేదా ఇతరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 23/1 | 3.51 | 3.51 | మెరక | సోయం గంగులు ఆశక్తిగలవారు మడకం గంగులు (అడంగలు) మడకం వీరాస్వామి తండ్రి గంగులు (1.76) మడకం వెంకటేశ్వరరావు తండ్రి చిన రాముడు (1.75) | గంగన్నగూడెం | సర్వే నెం.24 | సర్వే నెం.23/2, 23/3ఎ | సర్వే నెం.22 | -- |
| 2 | 23/3ఎ | 1.32 | 1.31 | మెరక | బుడ్డుల కొల్లప్ప ఆశక్తిగలవారు బుడ్డుల కన్నప్ప తండ్రి దూలప్ప | సర్వే నెం. 23/1 | సర్వే నెం.24 | సర్వే నెం. 23/2 | సర్వే నెం. 23/2 | -- |
| 3 | 24/1 | 3.19 | 3.19 | మెరక | మడకం ముత్యాలు (వెబ్ అడంగలు) తాటి ఆదెమ్మ భర్త ముత్యాలు (0.80) తాటి సూర్య చంద్రరావు | గంగన్నగూడెం | సర్వే నెం. 24/3 | సర్వే నెం. 24/2ఎ | సర్వే నెం.23 | -- |
| | | | | | తండ్రి జేటు వెంకటప్ప (0.80) తాటి చిన వెంకటేశ్వరరావు తండ్రి జేటు చిన ముత్యాలు (1.59) | | | | | |
| 4 | 24/2ఎ | 4.32 | 4.32 | మెరక | సోయం ముత్యాలు ఆశక్తిగలవారు సోయం లక్ష్మి భర్త ముత్యాలరావు (జేటు) (4.32) | 24/1 | 24/3 25 | 24/2బి | 23 | -- |
| 5 | 24/2బి | 3.01 | 3.01 | మెరక | సోయం ముత్యాలు ఆశక్తిగలవారు కొర్సా అన్నపూర్ణ భర్త బాలకృష్ణ | 24/2ఎ | 25 | 21 | 23 | -- |
| | 24/3 | 4.49 | 4.49 | మెరక | హబీబున్నీసా (వెబ్ అడంగలు) ఆశక్తిగలవారు సోయం లక్ష్మి భర్త ముత్యాలు (2.245) కొర్సా వెంకటనరసమ్మ భర్త వెంకటేశ్వరరావు (2.245) | గంగన్నగూడెం | 26 | 25 | 24/1, 2ఎ | -- |
| 6 | 25/1 | 3.33 | 3.33 | మెరక | సాకిటోయిన బొజ్జి ఆశక్తిగలవారు కొర్సా బాలకృష్ణ తండ్రి వెంకటేశ్వరరావు (2.34) కొర్సా తులసిరావు తండ్రి వెంకటేశ్వరరావు (0.99) | 24 | 25/3 | 25/2 | 21, 24 | -- |
| 7 | 25/2 | 1.35 | 1.35 | మెరక | కంబు మల్లప్ప ఆశక్తిగలవారు కొర్సా తులసిరావు తండ్రి వెంకటేశ్వరరావు | 25/1 | 25/3 | 20 | 21 | -- |
| 8 | 25/3 | 7.24 | 7.24 | మెరక | కల్లా గంగులు ఆశక్తిగలవారు కొర్సా చిన్నబ్బాయి | 24 | 26 | 20 | 25/1 25/2 | -- |
| | | | | | (వెబ్ అడంగలు) సోయం గంగాభవాని భర్త సీతారాములు మిడియం గౌరమ్మ భర్త నాగేశ్వరరావు (5.00) సోయం పద్మ భర్త రవి (2.24) | | | | | |
| 9 | 26/1 | 1.52 | 1.52 | మెరక | తాటి గంగులు ఆశక్తిగలవారు తాటి సోమరాజు తండ్రి వెంకటేశ్వరరావు తాటి వెంకటేశ్వరరావు (వెబ్ అడంగలు) | గంగన్నగూడెం | 27 | 26/2 | 24 | -- |
| 10 | 26/2 | 3.88 | 3.88 | మెరక | తాటి ముత్యాలు ఆశక్తిగలవారు తాటి వెంకట నరసమ్మ భర్త రాముడు (1.94) కొర్సా మహాలక్ష్మి భర్త బుచ్చన్న (1.94) | 26/1 | 27, 28 | 26/3 | 25 | -- |
| 11 | 26/3 | 3.64 | 3.64 | మెరక | కుంబు ముత్యాలు ఆశక్తిగలవారు కుంజా రాముడు (0.64) కుంజా కుమారి భర్త మడకం లక్ష్మణరావు (0.60) మడకం అన్నపూర్ణ భర్త ముత్యాలరావు (0.60) కుంజా నీలమ్మ భర్త శ్రీనివాసరావు (0.60) బట్టా పోలమ్మ భర్త ముత్యాలరావు (0.60) తెల్లం భవాని భర్త ముత్యాలరావు (0.60) | 26/2 | 28 | 20 | 25 | -- |
| 12 | 27/1ఎ | 1.57 | 1.57 | మెరక | తాటి వెంకప్ప ఆశక్తిగలవారు సత్రం కృష్ణారావు తండ్రి వీరన్న (వెబ్ అడంగలు) తాటి భాస్కరరావు తండ్రి నాగులు | గంగన్నగూడెం | 27/1బి | 28 | 26 | -- |
| 13 | 27/1బి | 1.57 | 1.57 | మెరక | తాటి వెంకప్ప సత్రం కృష్ణారావు తండ్రి వీరన్న (వెబ్ అడంగలు) ఆశక్తిగలవారు తాటి నాగులు తండ్రి రాముడు | గంగన్నగూడెం | 27/1సి | 28 | 27/1ఎ | -- |
| 14 | 27/1సి | 3.30 | 3.30 | మెరక | తాటి వెంకప్ప ఆశక్తిగలవారు తాటి ఆదెమ్మ మరియు ఇతరులు (ఓ. యస్ పెండింగ్) | గంగన్నగూడెం | 27/2ఎ | 28 | 27/2బి | -- |
| 15 | 27/2ఎ | 5.22 | 5.22 | మెరక | కొర్సా మల్లప్ప ఆశక్తిగలవారు కుంజా రాముడు (వెబ్ అడంగలు) కొర్సా గంగరాజు మరియు వెంకటేశ్వరరావు తండ్రి రాజులు | గంగన్నగూడెం | గంగన్నగూడెం | 27/2బి | 27/2సి | -- |
| 16 | 27/2బి | 0.30 | 0.30 | మెరక | కొర్సా మల్లప్ప ఆశక్తిగలవారు కుంజా రాముడు (వెబ్ అడంగలు) తాటి భాస్కరరావు తండ్రి నాగులు | 27/2ఎ | గంగన్నగూడెం | 28 | 28 | -- |
| 17 | 28/1ఎ | 2.32 | 2.32 | మెరక | కొర్సా బుచ్చన్న ఆశక్తిగలవారు కుంజా వెంకటేశ్వరరావు తండ్రి గుట్టప్ప పసమల రాజేష్ కుమార్ తండ్రి గంటారావు (వెబ్ అడంగలు) బిక్కిన సత్యనారాయణ తండ్రి గంగరాజు | 27 | 28/1బి, 28/2 | 20 | 26 | -- |
| | మొత్తం | 55.08 | 55.07 | | | | | | | |

పని గంటల సమయంలో ఏదేని పని రోజున పని గంటలలో (సమయంలో ) స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి కార్యాలయంలో భూమి యొక్క ప్లాన్ ను పరిశీలించవచ్చు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కూనవరం యూనిట్–2, చింతూరు వారు మరియు వారి సిబ్బంది భూమిలోకి ప్రవేశించి సర్వే చేయడానికి, ఏదైనా భూమి మట్టాలను తీసుకోవడానికి, భూమి క్రింద పొరను త్రవ్వడానికి లేదా తొలవడానికి మరియు వారి పనిని సరిగా అమలు చేయడానికి అవసరమైన అన్ని ఇతర చర్యలను చేయడానికి స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు అధికారాన్ని ఇవ్వడమైనది.

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారి యొక్క ముందస్తు అనుమతి లేకుండా ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి ఏ వ్యక్తి లావా దేవీలు చేయకూడదు లేదా అటువంటి భూమిపై ఏ విధమైన ఋణ భారములను సృష్టించరాదు.

భూసేకరణకు ఏదైనా అభ్యంతరాలు వుంటే, మరియు నష్టపరిహారం సంప్రదింపుల ద్వారా పరిష్కారం కోసం ఆసక్తి ఉన్న/ప్రభావిత వ్యక్తులందరి క్లెయిమునకు ఈ ప్రకటన ప్రచురించిన తేది నుండి 15 రోజులు లోపు భూమిపై ప్రయోజనం వున్న వ్యక్తి దాఖలు చేయవచ్చును.

సం/- ఎస్.సరళా వందనం
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (LA)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

# గూస్‌బంప్స్ వస్తున్నాయి:

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మసినిమాటిక్ యూనివర్స్ నుంచివచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్‌హీరో మూవీ హను-మాన్. తేజ సజ్జ హీరోగా నటించారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్స్‌పై కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. సంక్రాంతి కానుకగా శుక్రవారం విడుదలైన ఈచిత్రం ఘన విజయంసాధించింది.. ఈనేపథ్యంలో హీరోయిన్ అమృత అయ్యర్ మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. దర్శకుడు ప్రశాంత్ వర్మ గారు చెప్పినట్టే ఈసినిమా ప్రేక్షకులకు నచ్చాలనేదే లక్ష్యంగా పెట్టుకున్నాం.. మేం అనుకున్నట్టుగానే ప్రేక్షకులు గొప్పగా ఆస్వాదిస్తున్నారు.. ఆడియెన్స్‌తో కలిసి చూస్తున్నపుడు వాళ్ల రెస్పాన్స్ చూస్తుంటే గూస్ బంప్స్ వచ్చాయి.. ప్రశాంత్ వర్మగారు క్రియేటివ్ డైరెక్టర్. ఆయన అద్భుతంగా తీశారనే నమ్మకంఉంది. ఇపుడు ప్రేక్షకులంతా చాలా గొప్పగా అభినందిస్తున్నారు. చాలా ప్రాధాన్యతునన పాత్రను చక్కగా చేశానని చెబుతుం టే చాలా ఆనందంగా ఉంది. తేజ్‌తోవర్క్‌చేయటం గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. తనుచాలా మంచినటుడు. తను నుంచి చాలా విషయాలు నేర్చుకు న్నాను.. అలాగే వరలక్ష్మి శరత్‌కుమార్‌గారితో కలిసి పనిచేయటం కూడ మంచి అనుభూతి.. ఆమె నుంచి కూడా కొన్ని మెలకువలు నేర్చుకున్నాను. హను-మాన్ వెరీ మెమరబుల్ జర్నీ.. ఈజర్నీలో సహనంగా ఉం డటం నేర్చుకున్నాను. ఒక ఆర్టిస్టుకి సహనం చాలా ముఖ్యం. నటనకు ఆస్కారం ఉండే పాత్రలు చేయలని ఉంది.. నాకు డ్యాన్స్ అంటే చాలా ఇష్టం..అలాంటి పాత్రలు వచ్చినా చేయ టానికి రెడీ... నా కెరీర్ పట్ల చాలా ఆనందంగా ఉంది. నాలైఫ్‌లో సూపర్ హీరోలు అమ్మ,నాన్న... కొత్తగా నరేష్‌గారి సినిమా స్టార్ట్ అయ్యింది, చాలా ప్రాధాన్యత ఉంటుంది.



# 'దేశముదురుకు' 17 ఏళ్లు

టాలీవుడ్ స్టార్ హీరోల్లో ఒకరైన అల్లు అర్జున్...స్టైలిష్‌స్టార్ స్థాయి నుంచి ఐకాన్‌స్టార్ వరకు ఆయన విజయయాత్ర తెలిసిందే.. అంతేకాదు, జాతీయస్థాయి అవార్డు అందుకున్న తొలి తెలుగు హీరోగా గుర్తింపు పొందారు.. ఆయన నటించిన చిత్రాల్లో అందరికీ నచ్చిన హిట్ మూవీ దేశముందురు ఒకటి... ఈచిత్రం విడుదలై తాజాగా 17 ఏళ్లుపూర్తి చేసుకుంది.. ఈ సందర్భంగా హీరో అల్లు అర్జున్ సోషల్‌మీడియాలో ఆసక్తికర పోస్టునుషేర్‌చేశారు.. 'దేశ ముదురుకు 17 ఏళ్లు ..చాలా బ్యూటిఫుల్‌మూమెంట్ ఇది. డైరెక్టర్ పూరి జగన్నాధ్‌గారికి, నిర్మాత డివివి దానయ్యగారికి మరియు చిత్రంలో నటించిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు థాంక్స్ అంటూ పేర్కొన్నారు. తనకి ఈసినిమాతో బ్లెస్ చేసినఫ్యాన్స్‌కు, ఆడియెన్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బన్నీచేసిన ఈ పోస్ట్ ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.









# సంక్రాంతి పండక్కి పర్ఫెక్ట్ మూవీ

కింగ్‌నాగార్జున అక్కినేని హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'నా సామిరంగ...' ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బెన్ని దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈచిత్రం సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది.. ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించిన ఈచిత్రాన్నిశ్రీనివాస సిల్వర్ స్క్రీన్‌పైశ్రీనివాస్ చిట్టూరి హైబడ్జెట్‌తో నిర్మించారు.. ఈనేపథ్యలోహీరో కింగ్ నాగార్జున అక్కినేనితో జరిపిన ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం...

**'నా సామిరంగ' మీ కెరీర్‌లో వేగంగా పూర్తి చేసుకున్న సినిమా అనుకోవచ్చా?**

షూటింగ్ డేట్ నుంచి మొదలు పెడితే.. రిలీజ్ డేట్‌కి చిత్రీకరణ వేగంగా జరుపుకున్న సినిమా అనొచ్చు.. వర్కింగ్ డేస్‌లోమాత్రం కాదు. చాలా సినిమాలు 35 రోజుల్లో చేశాం... నా సామి రంగ... 72 రోజులు చిత్రీకరణ చేశాం..నేను 60 రోజులు పనిచేశాను... ప్రీప్రొడక్షన్ వర్క్ పక్కాగా చేసుకుంటే.. ఇంత ఫాస్ట్ వర్క్ చేయటం సాధ్యపడుతుంది... ఈచిత్రానికి చాలా మంచి ప్రీప్రొడక్షన్ వర్క్‌చేశాం... కీరవాణిగారులాంటి సంగీత దర్శకుడు ఉండటంమా అదృష్టం... మూడు పాటలు షూటింగ్‌కి ముందే ఇచ్చేశారు.. అలాగే ఫైట్ సీక్వెన్స్ కు కూడా నేపథ్య సంగీతం అందించారు.. నేపథ్య సంగీతం పెట్టుకుని ఫైట్ షూట్ చేశాం.. ఇంత ఫాస్ట్‌గా ఇంత పెద్ద స్కేల్‌తో చేశామంటే దానికి కీరవాణిగారు ఒక కారణం... ప్రతి పాట అద్భుతంగా ఉంటుంది.. మాసినిమాకు కీరవాణి గారే స్టార్.

**కథలో మిమ్మల్ని ఎట్రాక్ట్ చేసిన అంశాలేంటి?**

అన్ని ఎలిమెంట్స్ నచ్చాయి.. మంచి స్నేహం, ప్రేమ, త్యాగం, విశ్వాసం, ఇలా హ్యూమన్ ఎమోషన్స్ కూడిన చాలా అద్భుతమైన కథ ఇది.

**తెలుగు తెరపై తొలిసారి సంక్రాంతి ప్రభల తీర్థం నేపథ్యాన్ని తీసుకున్నారు కదా?**

భోగి, సంక్రాంతి, కనుమ ఈ మూడు రోజుల్లో జరిగేకథ ఇది.. మనకి సంక్రాంతి పెద్ద పండగ. ఇది 80 నేపథ్యంలో జరిగే కథ.. ఇది పండక్కి అందరూ చూడాల్సిన సినిమా.

**ఇది మలయాళీ మూలకథ,, వారి కథలు పాత్రలుస్లోగా మొదలవుతాయి.. తెలుగులో వచ్చేసరికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారు?**

కథ సోల్ మిస్ కాకుండా చేశాం.. ఈ విషయంలో దర్శకుడు బిన్నీకి క్రెడిట్ ఇస్తాను. చాలా చక్కగా డిజైన్ చేశాడు.. ప్రసన్న తెలుగు నేటివిటీకి తగట్టుగా చాలా చక్కగామార్చాడు.



నాన్నగారి పాట నుంచి వచ్చిన టైటిల్ ఇది.. మన కథకు బాగా నప్పుతుం దన్పించింది.. సినిమాలో చాలా చోట్ల ఈటైటిల్ విన్పిస్తూనే ఉంటుంది.

**ఆషికా రంగనాథ్ గురించి?**

ఇందులో చాలా టిపికల్ లవ్‌స్టోరీఉంది... నేను కిష్టయ్య పాత్రలో కన్పిస్తాను. మా ఇద్దరి మధ్య 12 ఏళ్ల నుంచి ఒక ప్రేమకథ నడుస్తుంది.. ముప్పై ఏళ్లు వచ్చిన తర్వాత మళ్లీ పరిచయమై మాట్లా డకుండానే వాళ్ల ప్రేమకథ నడుస్తుంది.. చాలా డిఫరెంట్ లవ్‌స్టోరీ ఇది.. ఆషికా చాలా చక్కగా నటించింది.

**దర్శకుడు విజయ్ బిన్నీ గురించి?**

విజయ్‌కి చాలా మంచి విజువల్ సెన్స్ ఉంది.. తను కొరియోగ్రఫీ చేసిన పాటలు చూశాను.. డ్యాన్స్‌లా కాకుండా పాటలోనే మంచి కథను చెప్పే నేర్పు తనలో ఉంది. అది నాకు చాలా నచ్చింది.. ఇది కథ తనకి ఇచ్చి ఎలా చేస్తానని చెప్పమన్నపుడు, తను అనుకున్న పద్ధతిలో చెప్పా డు.. అది మా అందరికీ నచ్చింది.. బిన్నీ చాలా క్లారిటీ ఉన్న దర్శకుడు..

**అల్లరి నరేష్ , రాజ్‌తరుణ్ పాత్రల గురించి?**

విజయ్ బిన్నీ ప్రాజెక్టులోకి రాకుముందే నరేష్ పాత్రని అనుకున్నాం.. సోదరభావం ఉన్న ఆ పాత్రకు నరేష్ కరెక్ట్‌గా షూట్ అవుతారని అన్పించింది.. అలాగే రాజ్‌తరుణ్‌ది కథలో కీలకమైన పాత్రే.

**అనుకున్న సమయానికి రెడీ చేయటం సవాల్‌గా అన్పించిందా?**

నాకంటే ఎక్కువగా డైరెక్టర్, కెమెరా డిపార్ట్‌మెంట్ రౌండ్ ది క్లాక్ పనిచేశారు..అలాగే పోస్ట్‌ప్రొడక్షన్ , మ్యూజిక్, ఎడిటింగ్, ఇలా అన్నీ విభాగాల నుంచి సమన్వయంతో పనిచేశాయి..

**యాక్షన్ సీక్వెన్స్‌లో ఎలా ఉండబోతున్నాయి?**

చాలా మ్యాసీగా ఉంటాయి.. నా సినిమాల వరకూ నా సామిరంగ.. వెరీ మ్యాసీ అనేచెప్పాలి

**నిర్మాతల గురించి చెప్పండి?**

శ్రీనివాస చిట్టూరి వండర్‌ఫుల్ ప్రొడ్యూసర్..మా మధ్య మంచి బాండింగ్ ఉంది.. ఎక్కడా వెనక డుగు వేయరు.. సినివకొూకు కావాల్ని ప్రతిదీ రాజీపడకుండా సమకూర్చారు.

**కొత్త సినిమా గురించి చెప్పండి?**

శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ఓచిత్రం చేస్తున్నాను.

## ఫ్యామిలీ, స్నేహితులతో.. థియేటర్‌లో 'గుంటూరు కారం' వీక్షించిన మహేష్‌బాబు



సూపర్‌స్టార్ మహేష్‌బాబు, దర్శకుడు త్రివిక్రమ్‌శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కినయాక్షన్ ఎంటర్‌టైనర్ గుంటూరు కారం... శుక్రవారం ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ అయి ప్రేక్షకలను, అభిమా నులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇదిలా ఉండగా, హైదరాబాద్‌లోని సుదర్శన్ 35ఎంఎం థియేటర్‌లో సూపర్‌స్టార్‌మహేష్‌బాబు తన ఫ్యామిలీ, ఫ్యాన్స్‌తో కలిసి సినిమాను వీక్షించారు. ఆడియెన్స్ నుంచి సినిమాకు అద్భుతమైన స్పందన వచ్చింది.. యంగ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటించింది. మీనాక్షిచౌదరి, రమ్యకృష్ణ, ప్రకాశ్‌రాజ్, రావురమేష్, ఈశ్వరిరావు, జగపతిబాబు ఇతర


## పాయల్ రాజ్‌పుత్‌చే 'తంత్ర' తొలిసాంగ్ రిలీజ్

అనన్య నాగళ్ల, ధనుష్ రఘుముద్రి, సలోని, టెంపర్ వంశీ, మీసాల లక్ష్మణ్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం 'తంత్ర'.. తొలి కాపీ మూవీస్, బి దవే ఫిల్మ్స్ బ్యానర్లపై నరేష్‌బాబు.పి, రవిచైతన్య నిర్మాతలుగా, శ్రీనివాస్ గోపిశెట్టి దర్శకత్వం వహించిన ఈచిత్రం నుంచి ఫస్ట్‌సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈసందర్భం గా దర్శకుడు మాట్లాడుతూ, గతంలో మేం రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్‌కు మంచి స్పందన వచ్చింద



న్నారు. తర్వాత టీజర్‌కు కూడ ప్రేక్షకులను ఆకట్టుకుందన్నారు. టీజర్ చూసిన ప్రతిఒక్కరూ పాజిటివ్ కామెంట్స్ ఇస్తూ డిఫరెంట్ కాన్సెప్ట్ అని ప్రశంసలు అందించారని తెలిపారు.. అది మాకు మంచి ధైర్యాన్ని ఇచ్చిందన్నారు. త్వరలో ట్రైలర్‌ను విడుదల చేస్తామన్నారు. నిర్మాతకు ఎక్కడా రాజీపడకుండా నిర్మించారని తెలిపారు.. అనురాగ్ కులకర్ణి ఈ పాటను ఆలపించటం చాలా ప్లస్ అయ్యిం దన్నారు. నిర్మాతలు మాట్లాడుతూ, మా చిత్రానికి ప్రేక్షకుల ఆదరణ తప్పకుండా లభిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.. సక్సెస్ చేయాలని కోరుతున్నామన్నారు.

## 'హ్యాపీ ఎండింగ్'



టాలెంటెడ్ హీరోగాపేరు తెచ్చుకున్న యష్ పూరి, హీరోగా నటించిన చిత్రం హ్యాపీ ఎండింగ్.. ఈ చిత్రంలో అపూర్వరావ్ హీరోయిన్‌గా నటించింది. హమ్స్ టెక్ ఫిలింస్, సిల్లీ మాంక్స్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మించాయి.. యోగేష్‌కుమార్, సంజయ్‌రెడ్డి, అనిల్ పట్టాల నిర్మాతలు.. కౌశిక్ భీమిడి దర్శకత్వం వహించారు. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫిబ్రవరి 2న విడుదల కానుం ది.. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా రివీల్ చేసిన పోస్టర్ ఆసక్తికరంగా ఉంది.. హ్యాపీ ఎండింగ్ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌కు మంచి స్పందన వస్తోంది.. థియేటర్లలో రావటానికి సిద్ధమైంది.. అజయ్ ఘోష్, విష్ణు, ఝూన్సీ, అనిత చౌదరి, హర్ష్ రోషన్, జియ శర్మ, వంశీ నెక్కంటి, కేఎంఎం మణి, కమల్ తుము,శ్వేత తదితరులు నటించారు.

# 'కల్కి 2898 ఏడీ' విశేషాలు

విజనరీ దర్శకుడు నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందుతున్న 'కల్కి 2898 ఏడీ' విడుదల తేదీని చాలా గ్రాండ్‌గా అనౌన్స్‌చేశారు.. అమితాబ్ బచ్చన్, కమలహాసన్, ప్రభాస్, దీపికా పడుకొనే, దిశాపటానీ వంటి ప్రముఖ నటీనటులు నటించిన ఈచిత్రం అద్భుతమైన సినిమా అనుభవాన్ని అందిస్తుంది.. 'కల్కి 2898 ఏడీ' నిర్మాతలు వారణాసి, ముంబై, ఢిల్లీ, చండీఘర్, చెన్నై, మధురై, హైదరాబాద్, విశాఖపట్నం,గుంటూరు, భీమవరం, విజయవాడ, కశ్మీర్‌తో సహా పాన్ ఇండియాలోని పలునగరాల్లో రైడర్‌ల ద్వారా గ్రాండ్ రిలీజ్ డేట్‌ను అనౌన్స్ చేశారు. ఈవెంట్ సందర్భంగా రైడర్లు కలిసి కవాతు చేశారు. ఎక్స‌యిట్‌మెంట్ ను పెంచేశారు.. అద్భుత రీతిలో చిత్రం విడుదల తేదీని మే 9, 2024గా అనౌన్స్‌చేశారు.. వైజయంతీమూవీస్ వ్యవస్థాపకులు, నిర్మాత సి.అశ్వినీదత్ విడుదల తేదీ గురించి మాట్లాడుతూ, వైజయంతీమూవీస్ 50 ఏళ్లు పూర్తిచేసు కున్న సందర్భంగా మా సినిమా ప్రయా ణంలో మే 9కి ఉన్న ప్రాముఖ్యత స్పష్టంగా కన్పిస్తోందన్నారు. జగదేక వీరుడు అతిలోకసుందరి నుంచి అవార్డు లు గెలుచుకున్న మహానటి, మహర్షి వరకు ఈ తేదీ చరిత్రలో తనస్థానాన్ని సుస్థిరం చేసిందన్నారు. ఇపుడు 'కల్కి 2898 ఏడీ' విడుదల ఒక ప్రత్యేక ముద్ర వేసుకుందన్నారు. బ్యానర్ మైలురాయి 50వ సంవత్సరానికి అనుగుణంగా వైజయంతీ మూవీస్ ప్రయాణాన్నిమరింత అర్థవంతంగా చేస్తుం దన్నారు.. 'కల్కి 2898 ఏడీ' గత ఏడాది శాన్ డియాగో కామిక్-కాన కామిక్-కాన్‌లో సంచలనం సృష్టించింది.. టీజర్ గ్లింప్స్ ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలను పొందింది.. ఈచిత్రం కోసం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ నిర్మించిన 'కల్కి 2898 ఏడీ' మైథాలజీ ఇన్‌స్పైర్డ్ సైన్ ఫిక్షన్ మూవీగా ప్రేక్షకులకు దృశ్యకావ్యాన్ని అందించబోతోంది.



# 'తిరగబడరా సామీ' రిలీజ్ డేట్

యంగ్ హీరో రాజ్‌తరుణ్ హీరోగా, డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'తిరగబడరా సామీ'.. మాల్వి మల్హోత్రా హీరోయిన్‌గా నటించింది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలుతెలియజేస్తూ ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు.. ఫిబ్రవరి 23న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుందని తెలిపారు.. యువతను ఆకట్టుకునే రొమాన్స్‌తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్ ను అలరించే హై ఓల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈచిత్రాన్ని రూపొందించారు.. హిందీ బిగ్‌బాస్‌తో యావత్ భారతాన్ని అలరి స్తున్న మన్నారా చోప్రా ఈచిత్రంలో ఓ విభిన్న పాత్రతో పాటు ప్రత్యేక గీతంతో అలరించబో తోంది.. మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘుబాబు, అంకిత ఠాగూర్, పృధ్వీ, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి కీలకపాత్రలో నటించారు. జేబీ సంగీతం అందిస్తున్నారు.





# 19 యేళ్లు ప్రధానిగా ఉన్న మహిళానేత..

**76 ఏళ్ల షేక్ హసీనా బంగ్లాదేశ్ జాతి పిత షేక్ ముజిబుర్ రెహ్మాన్ పెద్ద కూతురు. ఆయన రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్నారు. కరడుగట్టిన నియంతగా విమర్శల పాలవుతున్న ఆమె ఒకప్పుడు బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య మనుగడ కోసం ప్రముఖంగా గళమెత్తడం విశేషం !**

1980ల్లో సైనిక పాలకుడు జనరల్ హుసేన్ మహమ్మద్ ఎర్షాద్ నియంతృత్వంపై ఖలీదా జియాతో పాటు అన్ని పార్టీల నేతలతోనూ కలిసి పోరాడారామె. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం వారితో పాటు వీధి పోరాటాలూ చేశారు. 1996 ఎన్నికల్లో నెగ్గి తొలిసారిగా ప్రధాని పదవి చేపట్టారు. 2001లో ఖలీదా చేతిలో ఓటమి చవిచూశారు. 2006లో అవినీతి ఆరోపణలపై నిర్బంధం పాలయ్యారు. 2008లో జైలు నుంచి విడదలయ్యాక ఎన్నికల్లో ఘనవిజయం సాధించారు. నాటినుంచీ ప్రధానిగా కొనసాగుతున్నారు. ఆమె ఇప్పటికే మొత్తమ్మీద 19 ఏళ్ల ప్రధానిగా ఉన్నారు. ప్రపంచంలో అత్యధిక కాలం అధికారంలో ఉన్న మహిళా దేశాధినేతగా ఇప్పటికే రికార్డులకెక్కారు.

నేషనల్ పార్టీ (బిఎన్‌పి), దాని భాగస్వాములతో పాటు ప్రధాన ప్రతిపక్ష పార్టీలన్నీ ఎన్నికలను బాయ్‌కాట్ చేశాయి. ఈ నేపథ్యంలో బ్యాలెట్ పత్రాలపై కేవలం అధికార అవామీ లీగ్, దాని భాగస్వామ్యపక్షాల అభ్యర్థులు, స్వతంత్రులు మాత్రమే ఉన్నాయి.

**ఇంటా బయటా విమర్శలే ...** హసీనా పూర్తి ఏకపక్ష పోకడలు పోతున్నారన్న ఆరోపణలు ఇప్పటివికావు. బంగ్లాదేశ్‌లో 2009 నుంచీ ఆమె ప్రధానిగా అధికారం చేలాయిస్తున్నారు. ఆ క్రమంలో గత పదేళ్లుగా హసీనా కరడుగట్టిన నియంతగా మారారని విపక్షాలు ఆరోపిస్తున్నాయ ఇది అధికారాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తున్నారని, విపక్ష నేతలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని, కంట్లో నలుసుగా మారిన వారిని ఏకంగా చంపిస్తున్నారని మండిపడుతున్నాయి. అంతర్జాతీయ సమాజం జోక్యం చేసుకోనమని కోరుతున్నాయి. వాటి వాదనలోనూ వాస్తవం లేకపోలేదు. విపక్ష నేతలు,

ఈ ఎన్నికల్లో కూడా విజయం సాధించారు. విపక్ష పార్టీల బాయ్‌కాట్ నేపథ్యంలో పాలక అవామీ లీగ్ విజయం సులభం అయింది. హసీనా వంటి నియంత చేతిలో అధికారం ఉన్నంత వరకూ ఎన్నికలు పారదర్శకంగా జరిగే అవకాశం లేదని విపక్షాలన్నీ ఆరోపిస్తున్నాయి. ఆమె పదివినుంచి తప్పుకుని తటస్థ మధ్యంతర ప్రభుత్వ ఏర్పాటుకు అవకాశం కల్పించాలని, దాని పర్యవేక్షణలో స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరపాలని అవి పలుమార్లు డిమాండ్ చేశాయి. వాటిని హసీనా నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారు. దాంతో ఎన్నికల బహిష్కరణ తప్ప తమకు మరో మార్గం లేదని విపక్షాలన్నీ ప్రకటించాయి. బేగం ఖలాదా జియా సారథ్యంలోని బంగాదేశ్

ముఖ్యంగా బిఎస్‌పికి చెందిన వారు భారీగా జైలుపాలయ్యారు. కనీసం 20 మందికి పైగా తమ నేతలు,కార్యకర్తలు జైలుపాలైనట్టు బిఎన్‌పి నాయకుడు అబ్దుల్ మొయిూన్ ఖాన్ ఆరోపించారు. బిఎన్‌పి చీఫ్ బేగం ఖలీదా జియా కూడా అవినీతి ఆరోపణలపై గృహ నిర్బంధంలో మగ్గుతున్నారు.78 ఏళ్ల జియా ఆరోగ్యమూ బాగా క్షీణించింది. తన నియంతృత్వం, అణచివేత బయటి ప్రపంచానికి తెలియకుండా అడ్డుకునేందుకు మీడియాపైనా హసీనా ఉక్కుపాదం మోపారని విపక్షాలు దుయ్యబడుతున్నాయి. నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనిస్‌ను కేసులతో వేధించడం ఆపాలంటూ అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామాతో పాటు ఏకంగా 170 మంది అంతర్జాతీయ ప్రముఖులు హసీనాకు గత ఆగస్టులో బహిరంగ లేఖ రాయాల్సి వచ్చింది. అయినా ఆర్థిక అవకతవకల కేసులో ఆయనకు తాజాగా ఆర్నెల్ల జైలు శిక్ష పడటం గమనార్హం! ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ అణచివేత తీవ్రతరం కావడంతో నిర్బంధం నుంచి తప్పించుకునేందుకు బిఎన్‌పితో పాటు పలు విపక్షాల నేతలు భారీగా అజ్ఞాతంలోకి వెళ్లారు. జర్నలిస్టులతో పాటు ఎవరికీ బంగ్లాదేశ్‌లో సురక్షిత పరిస్థితులు లేవని ఐరాస స్వయంగా పేర్కొంది.

**భిన్న పార్శ్వం ....** హసీనా ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ ప్రస్థానంలో భిన్న పార్శ్వంన్నాయి. ఒకటి పుష్కర కాలంగా దేశం సాధించిన స్థిరమైన ఆర్థిక ప్రగతి, మరొకటి ప్రధానిగా ఆమె ఒంటెత్తు పోకడలు, విచ్చలవిడి అణచివేత విధానాలు. ప్రపంచంలో అతి పేద దేశాల్లో ఒకటిగా చెప్పే బంగాదేశ్ హసీనా హయాంలో చెప్పుకోదగ్గ ఆర్థిక ప్రగతి సాధించింది. ఆర్థిక వృద్ధిలో భారత్‌ను కూడా మించిపోయింది. దేశంలో గత పదేళ్లలో తలసరి ఆదాయం మూడింతలు పెరిగింది. గత 20 ఏళ్ల కాలంలో కనీసం 2.5 కోట్ల మంది పేదరికం నుంచి బయట పడ్డట్టు ప్రపంచ బ్యాంకు గణాంకాలే చెబుతున్నాయి. భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు హసీనా తెర తీశారు. దుస్తులు ఎగుమతిలో చైనా తర్వాత రెండో స్థానం బంగాదేశ్‌దే. ❑

# 28వ పాశురం

**కఱవైగళ్‌పిన్ శెన్రు కానమ్ వేర్న్దుణ్బోమ్,**
**అఱివొన్ఱుమిల్లాత అయ్‌క్కులత్తు, ఉన్తన్నై,**
**ప్పిఱవి పెఱున్దనై పుణ్ణియమ్ యాముడైయోమ్.**
**కుఱైవొన్ఱు మిల్లాద గోవిన్దా! ఉనద్దన్నోడు**
**ఉఱైవోచ్చు నమక్కు ఇంగు ఒళిక్కఒళియాదు,**
**అఱియాద పిళ్ళైగళోం అన్బినాల్, ఉన్నదన్నై**
**శిఱుపేరళైత్తనవుమ్ శీఱి యరుళాదే.**
**ఇఱైవా నీ తారాయ్ పఱై యేలో రెమ్బావాయ్**

**భావం:** పశువులను అడవిలోనికి తీసెకెళ్లి వాటిని మేపి మా పోషణ చేసుకొను గోపకుల ములో పుట్టినవారము. కృష్ణుడు మాతో పెరగటమే మేము చేసుకొన్న పుణ్యము నీతో సంబంధము



## తిరుప్పావై

పోగొట్టుకో జాలము. ఓ గోవిం దా అని స్వామియని ప్రేమతో నిన్ను చిన్న చిన్న పేర్లతో పిలుస్తున్నందుకు మాపై కోప గించుకోకు, లోక మర్యాద తెలియన పిల్లల ము. 'పర'యను వాయిద్యమును మాకు ఇమ్ము అనుచు గోపికలు కృష్ణుణ్ని అడుగుతున్నారు.

**ఫలం :** అరిషడ్వర్గాలు నశించడం'



# జుట్టు బలానికి ..

జుట్టుకి బలం చేకూరుస్తూ, మెరిపించే సుగుణాలు గుడ్డులో పుష్కలంగా ఉన్నాయి. మరి దీన్ని ఎలా ఉపయోగించాలో తెలుసా !

- మూడు గుడ్లను పచ్చసొనతో సహా తీసుకుని నిమ్మరసం వేసి గిలకొట్టండి. దీన్ని తలకు రాసుకుని ఇరవై నిమిషాలయ్యాక కడిగేస్తే సరి. ఇది జుట్టుని బలంగా మారుస్తుంది. చుండ్రునూ తగ్గిస్తుంది.
- ఓ గుడ్డు కొట్టి దాంట్లో టేబుల్ స్పూన్ ఆవనూనె, రెండు చెంచాల కలబంద గుజ్జు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని తలకి రాసి, గంటయ్యాక తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే జుట్టు రాలడం తగ్గుతుంది. మృదువుగా, నిగారింపు తో కనిపిస్తుంది.
- పచ్చసొనలో కొంచెం కొబ్బరినూనె, తేనె కలపాలి. ఈ మిశ్రమాన్ని మాడుకు పట్టించి మర్దనా చేయండి. తరువాత చల్లని నీటితో కడిగేయండి. ఇలా చేస్తే జుట్టు బలంగా, మృదువుగా మారుతుంది. అలాగే జుట్టు చిట్లిపోయే సమస్య దూరమవుతుంది. ❑

# సంక్రాంతి రుచులు

సంక్రాంతి పండుగ అంటే ఇంటి ముందు గొబ్బెమ్మలు, ముగ్గులే కాదు, నోరూరించే వంటకాలు కూడా ఉంటాయి. మన దగ్గరే కాదు దేశమంతటా సంప్రదాయ వంటలతో వేడుకలు ఉత్సాహంగా జరుపుకొంటారు. ఈ పండుగ వేళ కొన్ని రెసిపీలను మీరూ రుచి చూడండి. ఇరుగమ్మా పొరుగమ్మా రండి. పిన్నిగారూ బామ్మగారూ రండి. చిన్నారి పొన్నారి రారండి. సంక్రాంతి వచ్చింది. సంబరాలు తెస్తోంది. బంధువులు వస్తారు. సందడి చేస్తారు.

## అరిశెలు



**కావలసిన పదార్థాలు** - 600 గ్రాములు బియ్యం, - 300 గ్రాములు బెల్లం, - 40 నుండి 50 గ్రా నీళ్లు, సుమారుగా - 1/2 స్పూన్ ఏలకుల పొడి, - 1 లేదా 2 స్పూన్ నువ్వులు, 1/2 కప్పు నెయ్యి, - నూనె డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారు చేయువిధానం :** 1. బియ్యాన్ని రాత్రంతా నానబెట్టాలి.

- ఉదయాన్నే శుభ్రంగా రెండు మూడు సార్లు కడిగి జల్లెడలో వేసి నీళ్లు మొత్తం పూర్తిగా కారిపోయే వరకు ఉంచాలి.
- బియ్యాన్ని కొద్ది కొద్దిగా చిన్న మిక్సీ జార్‌లో వేసి బాగా మెత్తగా పొడి అయ్యేవరకు పట్టి పక్కన పెట్టుకోవాలి.

**బెల్లం పాకం తయారీ :** • ఒక గిన్నెలో బెల్లం తురుము వేసి పొయ్యి మీద ఉంచాలి. • 40 నుండి 50 ఎంఎల్ నీళ్లు పోసి బెల్లాన్ని కరిగించాలి. • ఇప్పుడు కరిగిన బెల్లం నీళ్లను హై ఫ్లేమ్ మీద ఉంచి బుడగలు వచ్చే వరకు లేదా మరగడం మొదలయ్యే వరకు కాయాలి. • ఒక సారి మరగడం మొదలవగానే పాకాన్ని అడుగంటకుండా తిప్పుతూ ఉండాలి. • ఒక చిన్న గిన్నెలో నీళ్లు తీసుకొని అందులో పాకం వేస్తే అది కరిగి పోకుండా అలానే ఉన్నా లేదా వేళ్లతో దగ్గరగా అన్నప్పుడు ఉండలా తయారయినా పాకం సరిగ్గా తయారయినట్లు లెక్క.
• ఇప్పుడు స్టవ్ సిమ్‌లో పెట్టి నెయ్యి మరియు ఏలకులపొడి వేసి బాగా కలిపి స్టవ్ కట్టేసి పాకాన్ని పక్కన పెట్టుకోవాలి.

**అరిసెల పిండి తయారి :** పాకం తయారు చేసిన గిన్నె మీద జల్లెడ ఉంచి అందులో నుంచి బియ్యం పిండిని కొద్ది కొద్దిగా వేస్తూ జల్లించి • పిండిని కలుపుతుండాలి.• అది చపాతీ పిండిలా గట్టిగా తయారయే వరకు బియ్యం పిండి వేసి కలుపుతూ ఉండాలి.

**అరిశెలు చేయుట ..** • మీడియం సెగ మీద నూనెని వేడిచేయాలి. • ఈలోపు అరిసెంత వెడల్పు ఉన్న డబ్బా మూత ఒకటి తీసుకొని దాని మీద ప్లాస్టిక్ షీట్ పెట్టి చేతి వేళ్లకి ఇంకా ఆ ప్లాస్టిక్ షీట్‌కి నెయ్యి రాయాలి. • చేతి నిండా అరిసెల పిండిని తీసుకొని గుండ్రంగా చేయాలి. • ఇప్పుడు అరిసెల కోసం పిండినితట్టే ముందు ఉండలకు నువ్వులను అద్ది అప్పుడు తట్టాలి. • అలా తట్టిన అరిసెలను మెల్లగా నూనెలోకి జారవిడవాలి. నూనెలో వేయగానే అది మునిగి పోతుంది. కాబట్టి అది పైకి తేలే వరకు కదపకుండా ఆగాలి.
• పైకి తేలాక ఒక నిమిషం ఆగి అప్పుడు మెల్లగా రెండో వైపుకి తిప్పాలి. రెండు వైపులా తిప్పుతూ సమంగా బంగారు రంగులోకి మారే వరకు వేయించాలి. - నూనెలో నుండి బయటకి తీశాక రెండు గరిటెల మధ్యన ఉంచి నూనంతా కారిపోయే వరకు గట్టిగా నొక్కాలి.

## సకినాలు..

**కావలసిన పదార్థాలు :** కొత్త బియ్యం : రెండు కప్పులు నువ్వులు : పావు కప్పు వోమ : రెండు టీ స్పూన్లు మంచినూనె,

ఉప్పు : తగినంత

**తయారీ విధానం :** ముందుగా బియ్యాన్ని కడిగి నాలుగు గంటల పాటు నాన బెట్టుకోవాలి. తర్వాత వడగట్టి తడిసిన బియ్యాన్ని వేరుచేసి.. మెత్తగా రుబ్బుకోవాలి. రుబ్బేటప్పుడు కొద్దిపాటి నీటిని చిలకరించుకోవాలి. అయితే పిండి అతి గట్టిగాను అతి పలుచగా కాకుండా చూసుకోవాలి. తర్వాత చేతుల్ని శుభ్రం చేసుకుని. నువ్వులను పొడిచేసి వోమను తగినంత ఉప్పును బియ్యం పిండిలో కలపాలి. తర్వాత ఒక





శుభ్రమైన వస్త్రంపై పిండితో గుండ్రంగా మెలితిప్పుతూ చక్రాల మూడుకాని నాలుగు చుట్లుకాని చుట్టాలి. ఒక గంట సేపు ఆ చక్రాల్లోని తడిని ఆ చక్రం పీల్చుకుంటుంది. ఆ తర్వాత ఆ సకినాలను నూనెలో దొరగా వేయించి తీయాలి. అంతే రుచికర మైన కరకరమనిపించే చకినాలు రెడీ.

## నువ్వుల పులగం

**కావలసినవి :** బియ్యం-ఒక కప్పు, బెల్లం తురుము
• ఒక కప్పు వేయించిన నువ్వుల పొడి• అరకప్పు, ఎండు కొబ్బరి తురుము • అరకప్పు, ఏలకుల పొడి • ఒక టీస్పూను, శొంఠి పొడి- అరటీ స్పూను, నెయ్యి • ఈ టేబుల్ స్పూన్లు.

**తయారీ :** స్టౌ మీద బాణలిలో తగినన్ని నీళ్లు పోసి మరిగించాలి. బియ్యాన్ని శుభ్రంగా కడిగి, మరుగుతున్న నీళ్లలో వేసి బాగా కలియబెట్టి, నువ్వులపొడి కూడా జతచేసి మరోమారు కలిపి, మూత ఉంచాలి.
- బాగా ఉడికిన తరువాత బెల్లం తురుము జతచేయాలి
- శొంఠి పొడి, ఏలకుల పొడి, నెయ్యి జత చేసి కలియబెట్టాలి
- పైన నెయ్యి, ఎండు కొబ్బరి తురుము వేసి వేడివేడిగా అందించాలి.

## పాకం గారెలు

ముందురోజు రాత్రి మినప్పప్పును నానబెట్టాలి • మరుసటి రోజు ఉదయం, నీళ్లు ఒంపేసి, మినప్పప్పును గ్రైండర్‌లో వేసి గట్టిగా రుబ్బుకోవాలి
• స్టౌ మీద నూనె కాగాక పిండిని గారెల మాదిరిగా వేసుకుని, రెండు వైపులా ఎర్రగా కాలిన తరువాత కిచెన్ టవల్ మీదకు తీసుకోవాలి.
• ఒక పెద్ద గిన్నెలో బెల్లం తురుము/ పంచదారకు తగినన్ని నీళ్లు జత చేసి స్టౌ మీద ఉంచి తీగ పాకం వచ్చేవరకు కలుపుతుండాలి.
• ఏలకుల పొడి, నెయ్యి జత చేసి మరోమారుకలిపి దింపేయాలి
• వేయించి ఉంచుకున్న గారెలను ఈ పాకంలో వేసి సుమారు అరగంట సేపు తరవాత తింటే రుచిగా ఉంటాయి. ❑




## ఆరోగ్య భాగ్యం

# సెరిబ్రల్‌పాల్సీ లక్షణాలు-2



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి



లక్షణాలు : సరిగా కూర్చోక పోవడం, శిశువు పెరుగుదలలోని మైల్ స్టోన్స్ వయస్సు ప్రకారం రాక పోవడం, కాళ్ళు చేతులు కొట్టుకోవడం, మాట, నడక సరిగా రాకపోవడం, తెలివి తేటలు లేకపోవడం, మల, మూత్ర విసర్జన కంట్రోల్‌లో లేకపోవడం, నిద్రలేమి, నోటి నుంచి లాలాజలం కారడం, కాళ్ళు చేతుల్ని కదిలించలేకపోవడం, పిచ్చిగా ప్రవర్తించడం, వెర్రి చూపులు, బుద్ధిమాంద్యం వంటి లక్షణాలుంటాయి.

**రిస్క్ : ...** నెలలు నిండకుండా పుట్టినవారు, తక్కువ బరువున్న పిల్లలు, కవలలు, డెలివరీ కాంప్లికేషన్స్, అబ్‌నార్మల్ బ్రెయిన్ డెవలప్‌మెంట్ ఉన్నవారిలో, మగ పిల్లల్లో, నల్ల జాతీయుల్లో రిస్క్ ఎక్కువ.

**కాంప్లికేషన్స్ :** కంట్రాక్చర్స్, పోషకాహారలోపం, హార్ట్ లంగ్ డిసీజ్, ఆస్టియో ఆర్థ్రయిటిస్, డిప్రెషన్, బిహేవియర్ ప్రాబ్లమ్స్ అస్టియోఫోరోసిస్, నిద్రలేమి చెవుడు, జీర్ణకోశ ప్రాబ్లమ్స్, ఫిట్స్, తెలివితేటలు లేకపోవడం, మాట్లాడడంలో ఇబ్బంది. రెస్పిరేటరీ ఫెయిల్యూర్ వంటి కాంప్లికేషన్స్ ఏర్పడతాయి.

**నిర్ధారణ :** ఇఇజి, ఎమ్ఆర్ఐ, సిటి స్కాన్, ఎక్స్ రే, స్కానింగ్, రక్త పరీక్షల ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చు.

**జాగ్రత్తలు-చికిత్స :** ఇది పిల్లల్లో కన్పించే నివారణ లేనివ్యాధి కాబట్టి గర్భిణీలు ముందు జాగ్రత్తలు తీసుకోవడం అన్ని విధాలా మంచిది. మేనరికాలు మంచిది కాదు. వివాహం మరియు గర్భధారణ 20-30 సంవత్సరాల మధ్య ఉండాలి. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్న స్త్రీలు గర్భం ధరించడం మంచిది. ముందు క్రోమ్‌జోముల పరీక్ష చేసుకోవాలి. ఆస్మా, బిపి, డయాబెటిస్ కంట్రోల్‌లో ఉంచుకోవాలి. మత్తు పదార్థాల వాడకం మానివేయాలి. ఇలాంటి పిల్లల్ని మందులతోనే కాకుండా చాలా ఓర్పు, సహనంతో జాగ్రత్తగా పెంచాల్సి ఉంటుంది. వారి పనులు వారు చేసుకునేలా చేయాలి. వీరిని చిన్న చూపు చూడకుండా మిగతా పిల్లలతో పాటు తేడా లేకుండా వీరిపై శ్రద్ధ తీసుకోవాలి. మందులతో పాటు ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ, సైకోథెరపీ కండక్టివ్ ఎడ్యుకేషన్, అక్యూపేషనల్ థెరపీ, వస్తువుల్ని గుర్తించడం, నడిపించడం, చిన్న చిన్న పనులు నేర్పించడం, అవసరమైతే సర్జరీ చేయించాల్సి ఉంటుంది.

**హోమియో చికిత్స :** హెల్లిబోరస్ : నిస్త్రాణతో చిక్కిపోయి మానసిక పెరుగుదల ఉండదు. దృష్టిలోపం, వినడం, తినడం సరిగా ఉండదు. కండరాలు వదులుగా, చచ్చుగా ఉంటాయి. ముఖం ముడతలు పడి వెర్రి చూపులు చూడడం, నోటి నుంచి లాలాజలం కారడం, పొట్ట ఉబ్బరించి ఉండడం, నిద్రపోయేటప్పుడు కళ్ళు సగం తెరుచుకొని ఉండడం, కాళ్ళు చేతులు కొట్టుకోవడం, ఫిట్స్ ఉన్నవారికిది వాడాల్సి ఉంటుంది.

**ఎగారికస్: ..** ఈ రోగుల కండరాలు స్వాధీనం తప్పటంతో అదిరి నట్లుండడం, శారీరక, మానసికంగా లోపం, నడవడం, మాట్లాడడం చాలా నిదానంగా ఉంటుంది. బుద్ధిమాంద్యం, ముఖం బిగపెట్టినట్లుండడం, అమిత ఆకలి. కీళ్ళు వంగకపోవడం, వీరిలో ఎడమ కాలు కుడి చేయి లేదా ఎడమ చేయి కుడి కాలు పక్షవాతం రావడం లేదా కండరాలు ముడుచ ఁకొని పోవడం ఉం టుంది.

**సిక్యూటా విరోసా :** పిచ్చివాని వలె వెర్రిగా నవ్వడం, ఉన్నట్టుండి ఏడ్వడం, పెద్దపెద్ద కేకలు వేయడం, పరధ్యానం అవయవాలు కంపించటం, నోటి నుంచి నురుగు, మాట సరిగా రాకపోవడం, తల వణకడం, బొగ్గు, మట్టి, సున్నం వంటి పదార్థాల్ని తినడం, మల మూత్ర విసర్జన అప్రయత్నంగా వెడలడం, నడుం వంగి నడక సరిగా లేకపోవడం, ఫిట్స్, ఈడ్పులు వంటి లోణాలున్నవారికి ఇవ్వదగ్గ మందు.

**బూరాటకార్బ్ :** పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల లేకపోవడం, చెవుడు, జ్ఞాపకశక్తి లేకపోవడం, పొట్టిగా ఉండడం, దుర్బలత్వం, మాట సరిగా వినపడక పోవడం, నడవలేక పోవడం, పిచ్చిగా ఒక మూల కూర్చొని స్తబ్దతగా ఉండే పిల్లలకు ఇది ఉపయోగకారి.

**క్రూపంమెంట్ :** కండరాలు, నరాలు అదిమినట్లుండి అపస్మారం, ఫిట్స్, అందర్ని కొరకడం, కొట్టడం, కోపంతో వస్తువుల్ని పగులకొట్టడం, బట్టలు చించివేయడం, కనుగ్రుడ్లు నిలకడలేక అటు ఇటు తిప్పడం, మాట నత్తిగా రావడం, ముఖం, కాళ్ళు చేతుల్లో ఈడ్పులు, కొయ్యబారడం, నడక తూలినట్లుండడం వంటి లక్షణాలున్న వారికి ఇవ్వదగ్గ మందు.

ఇవేగాక జింకమ్‌మెట్, హయస్యామస్, ఎబ్రోటినం ఆసిడ్ హైడ్రోనికం, జెల్సిమియం, ఆంగస్చురా,కాస్టికం ఆసిడ్ ఫ్లోర్ వంటి మందుల్ని లక్షణాలను, వ్యాధి మూలకారణాన్ని బట్టి రోగి స్థితిని బట్టి వైద్యుల పర్యవేక్షణలో చాలా కాలం వాడాల్సి ఉంటుంది. ❑

# ముత్యాల ముగ్గు



22 చుక్కలు 2 వచ్చే వరకు సరి చుక్క



బి. రామలక్ష్మి, ఎస్.ఆర్.నగర్, హైద్రాబాద్



సరిచుక్క 20 నుండి 20 వరకు


టి.యమ్. దమయంతి, సనత్‌నగర్



15 చుక్కలు మధ్యచుక్క 8 వచ్చే వరకు



కాసర సింధు, జంగారెడ్డి గూడెం, ప.గో. జిల్లా





సి.హెచ్. మాధవి, అల్వాల్, హైద్రాబాద్

15 చుక్కలు 5 వరుసలు ఇటు అటు వదిలి 5 వరకు

# రెండో టి20కి సిద్ధమవుతున్న టీమిండియా



**ఇండోర్:** భారత్ ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య జరిగిన మొదటి టి20లో ఏడు వికెట్ల తేడాతో గెలిచి మంచి దూకుడు మీదున్న భారత్ రెండో టి20ని కూడా గెలిచి సిరీస్ లాగేయాలనిచూస్తోంది. సిరీస్ కైవసం కంటే జట్టుకూర్పుపైనే ఎక్కువగా ఫోకస్ పెడుతున్నారు. ఇండోర్ వేదికగా ఆదివారంజరిగే రెండో టి20 మానయచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలతకొంది. రెండో టి20లో భారత్ తుదిజట్టులో మార్పులుచేసే అవకాశం ఉంది. 14 నెలల తర్వాత రీ ఎంట్రీ ఇస్తున్న విరాట్‌కోహ్లికోసం ఒకబ్యాటర్ తన స్థానం

## రోహిత్, కోహ్లిలతో టీమ్‌మొత్తం జోష్

త్యాగంచేస్తున్నాడు. అనారోగ్యంతో టి20కి దూరం అయిన యశస్విజైస్వాల్ కోలుకుంటున్నాడు. మ్యాచ్‌సమయానికి పూర్తిఫిట్‌నెస్ సాధిస్తాడు. దీనితో శుభ్‌మన్‌గిల్ బెంచ్‌కే పరిమితం అవుతాడు. దూకుడుగా ఆడుతూ గిల్ 12 బంతుల్లో 23 పరుగులుచేసి తొలి టి20లో పర్వాలేదనిపించినా టీమిండియా మేనేజ్‌మెంట్ లెఫ్ట్ రైట్ హ్యాండర్స్ బానయటర్లతో ఓపెనింగ్ చేయించాలనుకుంటున్నది. వ్యక్తిగత కారణాలతోజట్టుకు దూరమైన కోహ్లి రెండోమ్యాచ్‌కు అందుబాటులోకి వస్తే తిలక్‌వర్మ పోతాడు. తొలి టి20లో యాంకర్ ఇన్నింగ్స్ ఆడిన తిలక్ అంచనాలను అందుకోలేకపోయాడు. అవకాశం సద్వినియోగంచేసుకున్న శివమ్ దూబే జితేశ్ శర్మ రింకూసింగ్ 4,5,6స్థానాల్లో కొనసాగే అవకాశం ఉంది. దీనితోసంజుశాంసన్‌కు మరోసారి ఎదురుచూపులు తప్పేలాలేవు. ఏడోస్థానంలో అక్షర్ పటేల్ కొనసాగుతాడు. ఇక అర్ష్‌దీప్, ముకేష్‌కుమార్ ఇద్దరు పేసర్లతోనే టీమిండియా తొలిమ్యాచ్ ఆడింది. మరోపేసర్ కావాలనుకుంటే సుందర్‌పై వేటుపడుతుంది.

సుందర్‌స్థానంలో ఆవేశ్‌ఖాన్ జట్టులోకి వస్తాడు. శివమ్‌దూబే మీడియం పేస్ వేస్తుండటంతో సుందర్ జట్టులో కొనసాగే అవకాశాలు ఎకునకవ. మరోవైపు రవిబిష్ణోయ్‌స్థానంలో కుల్ దీప్ జట్టులోకి వస్తాడు. కాగా ఇండోర్‌స్టేడియం రోహిత్ శర్మకు ఎంతోఫేవరేట్. 2017లోశ్రీలంకతో జరిగిన టి20లో రోహిత్ 43 బంతులత్లో 118 పరుగులు చేసాడు. బ్యాటింగ్‌అనుకూలించే ఈ మైదానంలో ఇప్పటివరకూ మూడు ఇంటర్నేషనల్ టి20 మ్యాచ్‌లుజరిగాయి.

తొలుత బ్యాటింగ్‌చేసిన జట్టు ఒక్కసారి మాత్రమే నెగ్గింది. రెండో టి20లో రోహిత్‌శర్మ, యశస్వి జైస్వాల్, శుభ్‌మన్‌గిల్, విరాట్ కోహ్లి, శివమ్ దూబె, జితేశ్‌శర్మ, రింకూసింగ్, అక్షర్‌పటేల్, వాషింగ్టన్‌సుందర్, అర్ష్‌దీప్‌సింగ్, కుల్దీప్‌యాదవ్, రవి బిష్ణోయ్, ముకేష్‌కుమార్‌ఖలు ఉంటారు.



## సీనియర్లను పక్కన పెట్టాల్సిన పనిలేదు!

### మాజీ ఆటగాడు దీప్‌దాస్‌గుప్తా

**న్యూఢిల్లీ:** ఫ్యాన్స్‌లో మంచి క్రేజీ ఇమేజ్ ఉన్న ఆటగాళ్లు రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లిలను వచ్చే టి20 ప్రపంచకప్‌లో ఆడించాలన్న డిమాండ్ పెరుగుతోంది. బిసిసిఐకూడా అందుకు తగినట్లే టి20 సిరీస్‌కు వీరిని ఎంపికచేసింది. తొలిమ్యాచ్‌లో రోహిత్‌కు పెద్ద ఛాన్స్‌రాలేదు. విరాట్ ఈమ్యాచ్‌కే దూరం అయింది. సిరీస్ తర్వాత ఇంగ్లండ్‌తోటెస్టుసిరీస్, ఐపిఎల్‌లో భారత ఆటగాళ్లు ఆడతారు. మెగా టోర్నీలో పెద్దగా రాణించకపోయినా సీనియర్లను పక్కనపెట్టాల్సిన అవసరం లేదని భారత మాజీ ఆటగాడు మాజీ సెలక్టర్ దీప్‌దాస్‌గుప్తా వ్యాఖ్యానించారు. విరాట్‌రోహిత్ భవిష్యత్తుకు ఐపిఎల్ దిక్సూచీ కెఆదన్నారు. రోహిత్‌శర్మ ఈసారి జట్టును నడిపిస్తాడో లేదో కూడా తెలియదు. పొట్టికప్‌ముందు ఇదేచివరి భారీలీగ్ ఇప్పటికే ప్రపంచకప్ జట్టు ఎంపిక 95శాతం పూర్తి అయి ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పాడు. అలాగే ఫైనల్ ఎలెవెన్ ఏంటనేదీ తేలిపోయి ఉంటుంది. కెప్టెన్సీలోనూ రోహిత్‌ను కాదని మరొకరివైపుచూసే ఛాన్స్ తక్కువేనన్నాడు. వెస్టిండీస్ అమెరికా పిచ్‌లు బ్యాటింగ్‌కు సహకరించవని ఒక్కోసారి 160-170 పరుగులు చేయడమే కష్టం అవుతుందన్నాడు. అందుకే జట్టులోయువకులతోపాటు అనుభవజ్ఞులు అవసరమని గత వన్డేప్రపంచకప్ తర్వాత టీమిండియా తనపంథానే మార్చేసిందన్నాడు. యశస్వి, రింకూసింగ్, తిలక్‌వర్మ వంటి యువతకు ఎక్కువ ఛాన్స్‌లిచినచందన్నాడు. ఇపుడు రోహిత్,విరాట్‌ను జట్టులోకి తీసుకుందని, విండీస్ పిచ్‌లపై వీరిద్దరూ చాలా మ్యాచ్‌లు ఆడారన్నాడు. ఆ అనుభవం తప్పకుండాపనికొస్తుందని దీపాదాస్ అన్నాడు. ఇప్పటికే టి20ల్లోకి రోహిత్,కోహ్లిలను తీసుకోవడం పెద్ద ఆశ్చర్యం ఏమీలేదని దక్షిణాఫ్రికా మాజీ దిగ్గజం ఎబిడివిలియర్స్ అన్నాడు. సీనియర్ల ఎంపిక మంచి నిర్ణయమని, వారి అనుభవంతో జట్టులోసమతూకం తెస్తారని ఏబీడీ అన్నాడు.



## స్టేడియంలోకి హెలికాప్టర్‌లో వార్నర్

**పెర్త్(ఆస్ట్రేలియా):** టెస్టులకు, వన్డేలకు గుడ్‌బై చెప్పిన ఆసీస్ స్టార్‌ఓపెనర్ డేవిడ్ వార్నర్ ఫ్రాంచైజీ క్రికెట్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. బిగ్‌బాష్ లీగ్‌లో సిడ్నీ థండర్స్ తరపున ఈ సీజన్‌లో తొలిమ్యాచ్ ఆడుతున్నాడు. ఈ మ్యాచ్‌కోసం వార్నర్ హెలికాప్టర్‌లో సిడ్నీ స్టేడియానికి వచ్చాడు. హెలికాప్టర్‌లో ఎంట్రీ ఇచ్చే సమయానికి స్టేడియంలో భారీ సౌండ్‌తో మ్యూజిక్ వినిపించారు. కూల్‌గా హెలికాప్టర్ దిగిన తర్వాత వార్నర్ తన అభిమానులను విష్‌చేసాడు. బాలివుడ్ హీరో తరహా స్టేడియంలోకిఎంట్రీ ఇవ్వడాన్ని ఫ్యాన్స్‌కు ఎంతో నచ్చింది. ఐపిఎల్‌లో ఢిల్లీకేపిటల్స్‌కు ఆడుతున్న వార్నర్ గతంలో సన్‌రైజర్స్ తరపున ఆడాడు. 2016లో సన్‌రైజర్స్‌కు టైటిల్ అందించిన వార్నర్ తర్వాత మేనేజ్‌మెంట్‌తో విభేదాలకారణంగా జట్టుకు దూరం అయ్యాడు. టాలివుడ్‌సాంగ్స్‌కు డ్యాన్సులుచేస్తూ వార్నర్ తెలుగు అభిమానులకు దగ్గరయ్యాడు. సిడ్నీ స్టేడియంలో సిడ్నీథండర్‌తరపున వార్నర్ రీఎంట్రీ ఇస్తుంటే మరోవైపు సిడ్నీ సిక్సర్స్ తరపున ఆసీస్ స్టార్ ప్లేయర్ స్టీవ్‌స్మిత్‌పునరాగమనంచేసాడు. తొలుత బ్యాటింగ్‌చేసిన సిడ్నీ సిక్సర్స్ ఏడు వికెట్లుకోల్పోయి 151 పరుగులుచేసింది. స్టీవ్‌స్మిత్ తొలిబంతికే డకౌట్ అయ్యాడు. సిడ్నీ సిక్సర్స్ జట్టులో ఫిలిప్ 47, సిల్క్ 35, విన్స్ 27 పరుగులుచేసారు. ఇతర బ్యాటర్లు విఫలం అయ్యారు. సిడ్నీథండర్స్ బౌలర్లలో ఆండ్రూ, సంఘా చెరో రెండు వికెట్లు, డేనియల్ శామ్స్, టోబీ తలో వికెట్‌తీసారు.

### రంజీ ఆడినతర్వాతే

## టీమిండియాలోకి..

### చిక్కుల్లో పడిన ఇషాన్ కిషన్



**ముంబయి:** మానసిక ఒత్తిళ్లతో జట్టుకు దూరం అయిన యువ వికెట్‌కీపర్ ఇషాన్‌కిషన్ చిక్కుల్లో పడ్డాడు. వన్డేప్రపంచకప్ అనంతరం విశ్రాంతి కావాలని బిసిసిఐని కోరిన ఇషాన్‌కు దక్షిణాఫ్రికా పర్యటనలో అనుమతి లభించింది. ఆ తర్వాత ఇషాన్ దుబాయ్ పార్టీలోకనిపించడం చర్చకు వచ్చింది. బిసిసిఐ అనుమతిలేకుండా కౌన్‌బనేగా కరోడ్‌పతి టివిషోలో పాల్గొనడంతో బోర్డు సీరియస్ అయింది. ఈకారణాలతోనే ఆఫ్ఘన్‌తో టి20 సిరీస్‌కు ఇషాన్‌కిషన్‌ను ఎంపికచేయలేదు. అయితే సిరీస్ ప్రారంభానికి ముందు నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఇషాన్‌పై వచ్చిన వార్తలను ప్రధానకోచ్ రాహుల్‌ద్రవిడ్ కొట్టిపారేసాడు. ఇషాన్ దేశవాళీ క్రికెట్‌లో సత్తాచాటి టీమిండియాలోకి రావాల్సి ఉంటుందని ద్రవిడ్ స్పష్టంచేసాడు. అందుకే ఆఫ్ఘనిస్థాన్ సిరీస్‌కు ఎంపికచేయలేదన్నాడు. దీనితో ప్రస్తుతం రంజీట్రోఫీలో ఇషాన్ తనజట్టు జార్ఖండ్ తరపునఆడి తిరిగి టీమిండియాలోకి వస్తాడని భావించారు. కానీ ఇషాన్ ఇప్పటివరకూ తమ బోర్డునే సంప్రదించలేదని జార్ఖండ్ రాష్ట్రక్రికెట్ తెలిపింది. ఇషాన్ అందుబాటులో ఉంటాడని మాకేంచెప్పలేదు. కానీ ఆతడు అందుబాటులో ఉంటానని తెలియచేస్తే తుది జట్టులో చోటుకల్పిస్తాం అని రాష్ట్ర క్రికెట్‌బోర్డు కార్యదర్శి చక్రవర్తి చెప్పాడు. అయితే ఇంగ్లండ్‌తో టెస్టుసిరీస్‌కోసం ఆతడిపేరును కూడా బిసిసిఐ పరిశీలించింది. దీనితో వికెట్‌కీపర్‌గా ఇషాన్‌కిషన్, కెఎస్‌భరత్‌లపేర్లుచూస్తోంది. కానీ ఇషాన్ భిన్నంగా ఆలోచిస్తూ కెరీర్‌కు చిక్కులు తెచ్చుకుంటున్నాడు. ఇషాన్ ముంబయి ఇండి యన్స్ కొత్తకెప్టెన్ హార్దిక్ పాండ్యతోకలతిసి వదోదరలో బ్యాటింగ్‌ప్రాక్టీస్ చేసాడని వార్తలువస్తున్నాయి.

## ఆస్ట్రేలియా ఓపెన్‌కు సుమిత్ నగాల్



**సిడ్నీ:** భారత్ టెన్నిస్ స్టార్‌సుమిత్ నగాల్ కొత్త ఏడాదిలో చెలరేగాడు. ప్రతిష్టాత్మక ఆస్ట్రేలియా ఓపెన్ టోర్నీ మెయిన్‌డ్రాకు అర్హత సాధించాడు. శుక్రవారం జరిగిన క్వాలిఫియింగ్ మూడోరౌండ్‌లో స్లోవేకియాకు చెందిన అలెక్స్ మొల్మాన్‌పై నగాల్ అలవోకగా గెలుపొందాడు. వరుస సెట్లలోజోరు కొనసాగించిననగాల్ 6-4,6-4తో అలెక్స్‌ను మట్టికరిపించాడు. దాంతో ఆసీస్ ఓపెన్ బెర్త్ దక్కించుకున్నాడు. తొలిరౌండ్‌లో నగాల్ ప్రపంచ నంబర్31 ర్యాంకర్ అలెగ్జాండర్ బబ్లిక్‌ను ఢీకొడుతున్నాడు. 2021 తర్వాత సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్‌లో భారత ఆటగాడికి ఛాన్స్ రావడం ఇది రెండో మెయిన్‌డ్రా అనే చెప్పాలి. మెగా టోర్నీల్లో నగాల్‌కు మంచి రికారునడ ఉంది. 2021 యుఎస్ ఓపెన్ ఓపెనింగ్ రౌండ్‌లో ఆతడు లిథువేనియాకు చెందిన రికార్డుస్ బెరంకిస్‌ను చిత్తుచేసాడు. అంతేకాదు ఆ తర్వాత పోరులో మాజీవరల్డ్ నంబర్‌వన్ రోజర్ ఫెదరర్‌కు నగల్ చుక్కలు చూపించాడు. సులువుగా ముగుస్తుందనుకున్న మానయచ్‌ను ఏకంగా నాలుగుసెట్లవరకూ తీసుకెళ్లి భేష్ అనిపించాడు. అయితే ఫెదరర్ ధాటికి నిలవలేక ఓటమిపాలయ్యాడు.

# వాణిజ్యం


## 11% తగ్గిన విప్రో నికరలాభాలు!

**బెంగళూరు, జనవరి 12:** ఐటి మేజర్ కంపెనీ విప్రో తన త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. మూడో త్రైమాసికంలో కంపెనీ నికరలాభాలు 11శాతం తగ్గాయి. గత ఏడాది ఇదే త్రైమాసికంలో 3052.9 కోట్లు వచ్చిన లాభాలు ఈ ఏడాది 2694.2 కోట్లకు పడిపోయాయి. నికరలాభం కూడా ముందు త్రైమాసికంలో 2646.3 కోట్ల వరకూ ఉన్నాయి. సీజనల్‌గా చూస్తే కొంత సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది. కంపెనీకి వచ్చిన భారీ డీల్స్ వార్షిక పద్ధతిలో 20శాతం వృద్ధిని నమోదు చేసాయి. కంపెనీ సిఇఒ థియరీ డెలాపోర్టే మాట్లాడుతూ కంపెనీ రాబడులు కూడా 22,205.1 కోట్లుగా ఉన్నాయని, అంతకుముందు ఏడాది 23,290 కోట్లతో పోలిస్తే కొంత తగ్గినా భారీ డీల్స్ కంపెనీకి మేలుచేసినట్లు తెలిపారు. అంతకుముందు త్రైమాసికంలో 22,515.9 కోట్ల వరకూ ఉన్నాయి. కంపెనీ ఐటి రాబడులు 1.1శాతం క్షీణించాయి. 22,151 కోట్ల వరకూ ఉన్నట్లు తేలింది. లాభాలకు ముందున్న మార్జిన్ ఐటి బిజినెస్‌లో అంతకుముందు త్రైమాసికంలో 16.1 శాతం ఉంటే ఇపుడు 16శాతంగా నమోదయింది. క్రమానుగతంగా చూస్తే స్థిరమైన కరెన్సీ పరంగా చూస్తే మైనస్ 1.5శాతం నుంచి 0.5శాతంగా ఉంది. కంపెనీ ఐటి సేవల రాబడులు 2615 మిలియన్ డాలర్ల నుంచి 2669 మిలియన్ డాలర్ల వరకూ ఉంటుందని అంచనా వేసారు. నాలుగో త్రైమాసికంలో మరింతగా రాబడులుపెరిగే అవకాశం ఉందని సిఇఒ తెలిపారు. ఇక విప్రోలో ఉద్యోగుల మార్పిడి పది త్రైమాసికాల కనిష్టస్థాయిలో ఉంది. 12.3శాతంమాత్రమేనని సిఇఒ వెల్లడించారు. కంపెనీ ప్రతీవాటాకు ఒక రూపాయి డివిడెండ్ ప్రకటించింది. వచ్చేనెల పదవ తేదీనుంచి డివిడెండ్ పంపిణీ చేస్తామని స్టాక్ ఎక్ఛేంజీలకు నివేదిక ఇచ్చింది. కంపెనీ షేర్లు నాలుగుశాతం పెరిగాయి. బిఎస్ఇలో విప్రో షేర్లు 466.10 వద్ద ముగిసాయి.




## పన్ను రాబడులతో ఖజానా కళకళ

**న్యూఢిల్లీ, జనవరి 12:** కేంద్ర ప్రభుత్వం ఆదాయ వనరులు పెంచుకొనేందుకు ప్రత్యక్ష, పరోక్ష పన్నులపై ఆధారపడుతోంది. దేశంలో వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు రికార్డు స్థాయిలో జరుగుతున్నాయి. రాబడిలో వృద్ధి ఆశాజనకంగా ఉంది. సగటున నెలకు సుమారు రూ.1.5 లక్షల కోట్లకుపైనే ఖజానాకు జమ అవుతోంది. ప్రపంచమంతా అధిక ద్రవ్యోల్బణం, అనిశ్చితి భయాలు కొనసాగుతున్న తరుణంలో భారత్ వంటి పెద్ద దేశాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరుగుతున్నాయి. ఫిబ్రవరి 1వ తేదీన మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రకటించే అవకాశం ఉన్న నేపథ్యంలో పన్ను వసూళ్లు ఆసక్తిగా మారాయి. పరోక్ష పన్నులతో పాటు నేరుగా ప్రజల సంపాదనపై వేసే ప్రత్యక్ష పన్ను వసూళ్లు గణనీయంగా పెరుగుతున్నాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రత్యక్ష పన్నుల వసూళ్లలో 19.41 శాతం వృద్ధి నమోదైందని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సిబిడిటి) వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.14.70 లక్షల కోట్ల పన్ను వసూళ్లు జరిగాయని తెలిపింది. జనవరి 10 నాటికి ప్రత్యక్ష పన్ను వసూళ్లు స్థిరమైన వృద్ధిరేటు కొనసాగిస్తున్నాయని సిబిడిటి ఒక ప్రకటనలో తెలిపింది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు 2023-24 బడ్జెట్ అంచనాల్లో 80.61 శాతం వృద్ధి చెందినట్లు కేంద్రం పేర్కొంది. ప్రత్యక్ష పన్ను వసూళ్లు రూపేణా రూ.18.23 లక్షలు వసూలు చేయాలని బడ్జెట్ అంచనాల్లో గతేడాది ఫిబ్రవరి ఒకటో తేదీన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఇది 2022-23 సంవత్సరం రూ.16.61 లక్షల కోట్లతో పోలిస్తే 9.75 శాతం ఎక్కువ. ఇక గతేడాది ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2024 జనవరి 10 వరకు ఐటి రీఫండ్స్ 2.48 లక్షల కోట్ల రూపాయలుగా ఉండనున్నాయి. స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 17.18 లక్షల కోట్ల రూపాయలు కాగా, గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 16.77 శాతం ఎక్కువ. స్థూల కార్పొరేట్ టాక్స్ వసూళ్లు 8.32శాతం, వ్యక్తిగత పన్ను ఆదాయం వసూళ్లు 26.11 శాతం పెరిగాయి. రీఫండ్స్ సర్దుబాటు తర్వాత స్థూల కార్పొరేట్ టాక్స్ వసూళ్లలో నికర వృద్ధిరేటు 12.37 శాతం, వ్యక్తిగతపన్ను ఆదాయం వసూళ్లలో 27.26శాతంగా నమోదైనట్లు తెలిసింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 847 పాయింట్లు పెరిగి 72,568 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 247 పాయింట్లు పెరిగి 21,894 పాయింట్ల వద్ద నిలిచింది. బిఎస్ఇ 30 ఇండెక్స్‌లో ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, విప్రో, టిసిఎస్, ఎస్‌బిఐఎన్, ఎల్‌అండ్‌టి, భారతీ ఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఐటిసి, ఇండస్‌ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, టైటాన్, రిలయన్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, జెఎస్ డబ్ల్యూ స్టీల్, టాటా స్టీల్, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూని లీవర్, ఎన్‌టిపిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఏసియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, ఎంఅండ్ఎం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మారుతి సుజుకి, బజాజ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



**డాలరు వర్సెస్ రూపాయి 83.05**

డాలరుతో రూపాయి మారకం విలువలు నాలుగు పైసలు క్షీణించాయి. దీనితో డాలరుకు రూపాయి 83.05గా చెలామణి అయింది. శుక్రవారం విదేశీ ఇన్వెస్టర్లు ముడి చమురు ధరలు పెరగడంతో తమ ఫండ్స్ పెట్టుబడులు విత్‌డ్రాకే ఎక్కువ ఆసక్తి చూపించారు. డాలరు క్షీణించడంతో ఈక్విటీ మార్కెట్లు ఇటీవల పెరిగాయి. అయితే అమెరికా ద్రవ్యోల్బణం గణాంకాలతో మళ్లీ పుంజుకుంది. ఫెడ్‌రిజర్వు వడ్డీరేట్లను పెంచే అవకాశం ఉందనడంతో మళ్లీ పెట్టుబడులన్నీ వెనక్కుపోయాయి. దీనితో డాలరుతో రూపాయి మారకం విలువలు 83.5గా చెలామణి అయ్యాయి. మార్కెట్ ఆరంభంలో 83.08గా నడిచింది. చివరకు 83.10గా ముగిసింది. ఆ తర్వాత 83.05గా కూడా డాలరు మారకం నడిచింది. అంతకుముందు ముగింపు నాటి కరెన్సీ కంటే నాలుగు పైసలు క్షీణించింది. దేశీయ కరెన్సీ మార్కెట్లలో చివరకు రెండు పైసలు క్షీణించి 83.01గా గురువారం ముగిసింది. వరుసగా ఏడోరోజు ఇలా జరిగింది. జనవరి 2వ తేదీ డాలరుకు రూపాయి మారకం విలువలు 83.82గా నడిచాయి. మొత్తంగాచూస్తే 31 పైసలు పతనం అయిందని తెలుస్తోంది.

## లాభాల జోరుతో టిసిఎస్ ప్రత్యేక డివిడెండ్!

**ముంబయి, జనవరి 12:** ఐటి సేవల దిగ్గజం టిసిఎస్ స్టాక్ మార్కెట్లలో అంచనాలకు మించి పరుగులు తీసింది. టిసిఎస్ షేర్లు 4.25శాతం చొప్పున బిఎస్ఇలో పెరిగాయి. ఇంట్రాడేలో 3897 రూపాయలుగా నడిచింది. 52 వారాల గరిష్టస్థాయి నుంచి స్వల్పంగా తగ్గినా మరింతగా దూకుడుతో ఉన్నట్లు మోతీలాల్ ఓస్వాల్, ఎలారా కేపిటల్ సంస్థలు విశ్లేషించాయి. అంతేకాకుండా 14 నుంచి 19శాతం వరకూ కూడా పెరిగే ఛాన్స్ ఉందని, టార్గెట్ ఒకదశలో 4250 నుంచి 4430 వరకూ వెళుతుందని చెపుతున్నారు. టిసిఎస్ మార్కెట్లలో 3890.5 చొప్పున నడిచింది. ఒకదశలో 153.85 రూపాయలు పెరిగింది. టిసిఎస్ దేశంలోని ఐటి రంగంలో అతిపెద్ద ఐటి కంపెనీగా నిలిచింది. మార్కెట్ విలువలు కూడా 14,23,206.33 కోట్లుగా ఉంది. ప్రస్తుతం స్టాక్ 3928.95గా మార్కెట్లలో నడిచింది. టిసిఎస్ మూడో త్రైమాసికంలో 11,058 కోట్ల నికరాలాభం ఆర్జించింది. వార్షిక పద్ధతిలో చూస్తే 1.95శాతంగా ఉంది. త్రైమాసికం వారీగా చూస్తే మాత్రం 2.5 శాతం క్షీణించింది. ఇక సమిష్టి రాబడులు 60,583 కోట్లుగా ఉన్నాయి. 4.04శాతం వార్షిక పద్ధతిన వృద్ధి నమోదు చేసింది. త్రైమాసికం వారీగా అయితే 1.49శాతం వృద్ధితో ఉంది. నిర్వహణ మార్జిన్ 50 బేసిస్ పాయింట్లు పెరిగి 25శాతంగా ఈ త్రైమాసికంలో నమోదు చేసింది. టిసిఎస్ ఆర్డర్ బుక్ 8.1 బిలియన్ డాలర్లవరకూ ఉన్నాయి. అలాగే టాటా స్టాక్ పెరగడంతో వాటాదారులకు డివిడెండ్ ప్రకటించింది. కంపెనీ ప్రతి వాటాకు 27 రూపాయలు డివిడెండ్ ప్రకటించింది. ఫిబ్రవరి మొదటివారంలో చెల్లిస్తామని ఎక్ఛేంజీలకు తెలిపింది. టాటా డివిడెండ్ చెల్లింపులు వాటాకు 9 రూపాయలు, తాత్కాలిక డివిడెండ్ 18 రూపాయలు ప్రత్యేక డివిడెండ్‌గా ఇస్తున్నట్లు తెలిపింది. గత జనవరి 19వ తేదీ టిసిఎస్ డివిడెండ్ ప్రకటించింది. వరుసగా మూడోసారి డివిడెండ్ చెల్లిస్తున్నట్లు తెలిపింది. ఇపుడు వాటాదారులు డివిడెండ్ రూపంలో 27 రూపాయలుగా అందుకుంటారు. ప్రత్యేక డివిడెండ్ ఫిబ్రవరి ఐదు నుంచి ప్రారంభం అవుతుంది.




## ఎల్ఐసికి ఆదాయపు పన్ను షాక్..

**ముంబై, జనవరి 12:** ముంబైలోని ఆదాయపు పన్ను అసిస్టెంట్ కమిషనర్ రూ.3,529 కోట్ల మొత్తంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాపై రెండు పన్ను నోటీసులు జారీ చేశారు. నిర్ణీత గడువులోగా ముంబైలోని కమిషనర్‌కి పన్ను నోటీసులకు వ్యతిరేకంగా అప్పీల్ దాఖలు చేస్తామని బీమా సంస్థ తెలిపింది. ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో ఈ ఆర్డర్‌ల కారణంగా కార్పొరేషన్ ఆర్థిక, కార్యకలాపాలు లేదా ఇతర కార్యకలాపాలపై ఎటువంటి భౌతిక ప్రభావం ఉండదని బీమా సంస్థ స్పష్టం చేసింది. అసెస్‌మెంట్ సంవత్సరాల 2012-13, 2013-14, 2014-15, 2016-17, 2017-18, 2018-19, 2019-20 అసెస్‌మెంట్ సంవత్సరాలకు సంబంధించి ఆదాయపు పన్ను శాఖ రూ.25,464.46 కోట్ల వాపసు కోసం నోటిఫికేషన్ జారీ చేసిందని బీమా సంస్థ తెలిపింది. అసెస్‌మెంట్‌లో చేసిన మధ్యంతర బోనస్ కారణంగా మిగులు వినియోగాన్ని పరిశీలించాలని చట్ట ప్రకారం నిర్ణయం తీసుకోవాలని మదింపు అధికారిని ఆదేశించిందని ఎల్ఐసి పేర్కొంది. పునఃపరిశీలనపై, మదింపు అధికారి దానిని అనుమతించలేదు. రూ.1,395.08 కోట్లకు డిమాండ్ నోటీసును జారీచేశారు. శుక్రవారం ప్రీ-ఓపెనింగ్ ట్రేడింగ్‌లో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా షేర్లు 0.42 శాతం కోతలతో ట్రేడవుతున్నాయి.

## బైజూస్ విలువ ఒక బిలియన్ డాలర్లే..

**బెంగళూరు, జనవరి 12:** దేశీయ ఎడ్‌టెక్ కంపెనీ బైజూస్ విలువను ఆస్తుల నిర్వహణలో అంతర్జాతీయ అగ్రగామి సంస్థ బ్లాక్‌రాక్ గణనీయంగా తగ్గించి ఒక బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. బైజూస్‌లో తమకున్న వాటాలను లెక్కగడుతూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు 'టెక్‌క్రంచ్' అనే వెబ్ సైట్ పేర్కొంది. బైజూస్ అంచనా విలువను బ్లాక్‌రాక్ కుదించడం ఇది తొలిసారేమీ కాదు. గత యేడాది మార్చి త్రైమాసికంలో సంస్థ విలువను 8.4 బిలియన్ డాలర్లకు కుదిస్తున్నట్లు అమెరికా ఎస్ఇసికి ఇచ్చిన ఫైలింగ్‌లో పేర్కొంది. అంతకుముందు 2022 డిసెంబర్‌లో 11.5 బిలియన్ డాలర్లకు తగ్గించింది. బైజూస్ ఒక్కో షేరు విలువను బ్లాక్‌రాక్ 2022 ఏప్రిల్‌లో 4,660 డాలర్లుగా అంచనా వేసింది. అదే యేడాది డిసెంబర్ నాటికి దాన్ని 2,400 డాలర్లకు తాజాగా 210 డాలర్లకు కుదించింది. ఈ విషయంపై ఇప్పటి వరకు బ్లాక్‌రాక్‌గానీ, బైజూస్‌గానీ స్పందించలేదు. బైజూస్ అంచనా విలువను బ్లాక్‌రాక్‌తో పాటు ఇతర ప్రముఖ సంస్థలు కూడా తగ్గిస్తూ వస్తున్నాయి. 2023 నవంబర్‌లో నెదర్లాండ్స్‌కు చెందిన 'ప్రోసస్ ఎన్‌వి' ఈ ఎడ్‌టెక్ సంస్థ విలువను మూడు బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. బైజూస్‌లో ఈ కంపెనీకి 9.7 శాతం వాటాలున్నాయి. అంతకు ముందు అమెరికాకు చెందిన బారన్ కేపిటల్ కూడా కంపెనీ విలువను 2023 జూన్ నాటికి 11.7బిలియన్‌డాలర్లుగా పేర్కొంది. బైజూస్ 2022మార్చిలో 800 మిలియన్ డాలర్లు సమీకరించింది. ఆ సమయంలో కంపెనీ విలువను 22 బిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. దీంతో ఇది దేశంలోనే అత్యంత విలువైన స్టార్టప్‌గా నిలిచింది.

## ప్యాసింజర్ కార్ల జోరు

**ముంబై, జనవరి 12:** దేశీయ ప్యాసింజర్ వెహికల్ అమ్మకాలు డిసెంబరు 2023లో 4శాతం పెరిగి 2,86,390 యూనిట్లకు చేరుకున్నాయని సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యుఫాక్చరర్స్ (సియామ్) నివేదిక పేర్కొంది. ఇంతకుముందు డిసెంబరు 2022లో అమ్మకాలు 2,75,352 యూనిట్లుగా నమోదయ్యాయి. నివేదిక ప్రకారం, టూవీలర్ అమ్మకాలు డిసెంబరు 2023లో 12,11,966గా ఉండగా, గత యేడాది ఇదే నెలలో 10,45,052 యూనిట్లుగా ఉన్నాయి. మొత్తం టూవీలర్ అమ్మకాలు 16శాతం పెరగడం విశేషం. అదే త్రీవీలర్ అమ్మకాలు 2022 డిసెంబర్‌లో 38,693 యూనిట్లతో పోలిస్తే 2023 చివరి నెలలో 50,537 యూనిట్లుగా ఉన్నాయి. ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్(ఫాడా) డేటా ప్రకారం, ఆటోమొబైల్ రిటైల్ అమ్మకాలు డిసెంబర్ నెలలో సంవత్సరానికి 21 శాతం వృద్ధిని నమోదు చేశాయి. ముఖ్యంగా టూ వీలర్ అమ్మకాలు 28 శాతం, త్రీ వీలర్ అమ్మకాలు 36 శాతం, ప్యాసింజర్ వాహనాల అమ్మకాలు 3శాతం వృద్ధి చెందాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.